వనిత
గత వారం రోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-3-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 31, పేజీలు : 10+4 వెల : 6.50

చైనాపై ఒత్తిడికోసం రంగం సిద్ధం చేస్తున్న అమెరికా 5లో

అడెనో వైరస్‌తో బెంగాల్‌లో 24 మంది మృతి 5లో

## అదానీ- హిండెన్‌బర్గ్ వివాదంపై నిపుణుల కమిటీ

### జస్టిస్ సప్రే నేతృత్వంలో ఆరుగురు సభ్యుల బృందం

**న్యూఢిల్లీ, మార్చి 2:** అదానీ- హిండెన్‌బర్గ్ వివాదం విషయంలో గురువారం సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. దీనిపై విచారణ జరిపించేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. కేంద్రం సమర్పించిన నిపుణుల కమిటీ ప్రతిపాదనను తిరస్కరించిన సుప్రీం, ఆ కమిటీని తామే నియమిస్తామని గత విచారణలో వెల్లడించింది. ప్రస్తుత ≫2



## ఎలక్షన్ కమిషన్ నియామకంలో సిజెకి చోటు: సుప్రీం

### ఇసిల ఎంపికలో పారదర్శకత అవసరం కేంద్రానికి 'సుప్రీం' ఆదేశం

**న్యూఢిల్లీ, మార్చి 2:** దేశంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తున్న కేంద్ర ఎన్నికల సంఘంలో కమిషనర్లను ఏకపక్షంగా నియమిస్తున్న కేంద్రానికి సుప్రీం కోర్టు గురువారం భారీ షాక్ ఇచ్చింది. కేంద్రం ఇలా ఎన్నికల కమిషనర్లను నియమించడం సరికాదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ప్రధాని, విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేయాలని ఆదేశించింది. ≫2



గురువారం త్రిపురలో బిజెపి శ్రేణుల సంబురాలు

## మేఘాలయలో హాంగ్
# త్రిపుర, నాగాలాండ్‌లో బిజెపి హవా

### ఈశాన్య రాష్ట్రాల్లో పట్టు నిలుపుకొన్న 'కమలం'

### మేఘాలయలో బిజెపి మద్దతుకు ఎన్‌పిపి యత్నం

**న్యూఢిల్లీ, మార్చి 2:** మూడు ఈశాన్య రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో రెండింటిని బిజెపి కూటమి తిరిగి గెలుచుకుంది. త్రిపుర, నాగాలాండ్ రాష్ట్రాల్లో అదికారానికి కావాల్సిన మెజార్టీ మార్కు సీట్లు దక్కించుకుంది. మేఘాలయలో మాత్రం ఎవరికీ స్పష్టమైన మెజార్టీ లేనప్పటికీ..అక్కడ బిజెపి ప్రభావం చాలా తక్కువేనన్నది గమనార్హం. త్రిపురలో మొత్తం 60 స్థానాల ఫలితాలు వెల్లడయ్యాయి. బిజెపికి 32 సీట్లు రాగా, దాని మిత్రపక్షమైన ఐపిఎఫ్‌టి కేవలం ఒక్క స్థానంలోనే గెలుపొందింది. సిపిఐ(ఎం) 11 స్థానాల్లో గెలవగా, దాని మిత్రపక్షమైన కాంగ్రెస్ 3 స్థానాల్ని దక్కించుకుంది. కొత్తగా ఏర్పాటైన తిప్రా మోథా పార్టీ 13 సీట్లలో గెలిచి తన సత్తా చాటుకుంది. ఈసారి త్రిపురలో బిజెపికి అటు వామపక్ష కూలమితోపాటు తిప్రా మోథా నుంచి గట్టి పోటీ ఎదురైంది. ఆదివాసీ ప్రాంతాల్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో తిప్రామోథాను స్థానిక ≫2

# లక్ష జాబ్‌ల ఫాక్స్‌కాన్

## తెలంగాణ రాష్ట్రంలో మరో భారీ పెట్టుబడి

### సర్కార్‌తో సంస్థ ఒప్పందం

### సిఎం కెసిఆర్‌తో ఫాక్స్‌కాన్ చైర్మన్ యంగ్ ల్యూ భేటీ

### ఎలక్ట్రానిక్ ఉత్పత్తి రంగంలో సరికొత్త విప్లవం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి2:** రాష్ట్రానికి మరోభారీ పెట్టుబడి వచ్చింది.ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగంలో ప్రసిద్ధి గాంచిన 'హోన్ హై ఫాక్స్ కాన్' సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. తమ సంస్థ ద్వారా స్థానిక యువతకు లక్ష ఉద్యోగాఇలు కల్పించనున్నట్లు వివరించింది. ఈ మేరకు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగంలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన' హోన్ హై ఫాక్స్ కాన్' సంస్థ చైర్మన్ యంగ్ ల్యూ నేతృత్వంలోని ప్రతినిధి బృందం.. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో గురువారం ప్రగతి భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఫాక్స్ కాన్ కంపెనీకి.. రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా హోన్‌హా ఫాక్స్‌కాన్ సంస్థ రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల పరిశ్రమను నెలకొల్పేందుకు మార్గం సుగమమైంది. తద్వారా ఒక లక్ష ఉద్యోగాల కల్పనకు దారులు వేసింది. ఈ ఒప్పందంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభ్యం కానున్నాయి. ≫2



గురువారం ప్రగతిభవన్‌లో ఒప్పంద పత్రం మార్చుకుంటున్న సిఎం కెసిఆర్, ఫాక్స్‌కాన్ చైర్మన్ యంగ్ ల్యూ. చిత్రంలో మంత్రి కెటిఆర్

## గవర్నర్ తమిళిసైపై 'సుప్రీం'కు సర్కార్







### పెండింగ్ బిల్లుల కోసం కోర్టు మెట్లెక్కిన ప్రభుత్వం

### కోర్టులో సిఎస్ పిటిషన్ దాఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 2:** రాజ్‌భవన్,ప్రగతి భవన్ మధ్య వివాదం సుప్రీం కోర్టుకు చేరింది. పెండింగ్ బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గవర్నర్ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టారని, జాప్యం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకో ర్టులో పిటీషన్ దాఖలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పిటీషన్ దాఖలు చేయగా.. గవర్నర్ కార్యదర్శి, కేంద్ర న్యాయశాఖ కార్యదర్శులను ప్రతివాదులుగా చేర్చా రు. గవర్నర్ మొత్తం పది బిల్లులు ఆమోదిం చకుండా పెండింగ్‌లో పెట్టారని పిటీషన్‌లో పేర్కొన్నారు. సెప్టెంబర్ నెల నుంచి 7 బిల్లులు, గత నెల నుంచి 3 బిల్లులు పెండింగ్‌లో ఉన్నా యని న్యాయస్థానానికి వివరించింది. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం ఉభయ సభల్లో ఆమోదించుకున్న బిల్లులను పెండింగ్‌లో పెట్టడం సబబు కాదని వెంటనే గవర్నర్‌కు ఆదేశాలు ఇవ్వాలని పిటీషన్‌లో కోరింది. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న పది బిల్లుల వివరాలు ఇవే. 1.తెలంగాణ విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బోర్డు బిల్లు,2. ములుగులోని అటవీ కళాశాల, పరిశోధనా సంస్థను అటవీ విశ్వవిద్యాలయంగా మార్చే బిల్లు,3. అజామాబాద్ పారిశ్రామిక ప్రాంత చట్ట సవరణ బిల్లు, 4.మున్సిపల్ నిబంధనల చట్ట సవరణ బిల్లు,5.పబ్లిక్ ఎంప్లాయిమెంట్ చట్ట సవరణ బిల్లు, 6.ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, 7.మోటార్ వాహనాల పన్ను చట్ట సవరణ బిల్లు, 8.మున్సిపల్ చట్ట సవరణ బిల్లు, 9.పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు, 10.వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్ట సవరణ బిల్లు. గతేడాది సెప్టెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం 8 బిల్లులను తీసుకొచ్చింది. అందులో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో నియామకాలు చేపట్టేందుకు ఉమ్మడి బోర్డును ఏర్పాటు చేయడం,సిద్దిపేట జిల్లా ములుగులోని అటవీ కళాశాల, పరిశోధనా సంస్థను అటవీ విశ్వవిద్యాలయంగా మార్చడం, రాష్ట్రంలోని మరికొన్ని ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇచ్చేలా ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్ట సవరణ, జిహెచ్ఎంసీ చట్టం, పురపాలక ≫2

## నార్సింగి శ్రీచైతన్య కాలేజీకి నోటీసులు

### విద్యార్థి ఆత్మహత్య ఘటనపై పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశం

### యాజమాన్యం వివరణ ఆధారంగా చర్యలు



కాలేజీలో ధర్నా చేస్తున్న ఎంపి కోమటిరెడ్డి

**హైదరాబాద్, మార్చి 02, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా నార్సింగిలోని శ్రీచైతన్య కాలేజీపై ఇంటర్ బోర్డు సీరియస్‌గా స్పందించింది. కాలేజీ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసింది. కాలేజీ ఇచ్చే వివరణ ఆధారంగా కాలేజీ గుర్తింపు రద్దు చేయడమో.. లేకపోతే ఇతర శాఖపరమైన చర్యలు తీసుకోవడానికి ఇంటర్ బోర్డు సిద్ధం కానుంది. నార్సింగిలోని శ్రీచైతన్య జూనియర్ కాలేజీలో సాత్విక్ అనే విద్యార్థి కాలేజీ ప్రిన్సిపాల్‌తో పాటు కొందరు అధ్యాపకుల వేదింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఘటన నేపథ్యంలో శ్రీచైతన్య కాలేజీ యాజమాన్యానికి రంగారెడ్డి జిల్లా ఇంటర్ విద్యాధికారి(డీఐఈవో) గురువారం నోటీసులు జారీ చేశారు. కాలేజీలో జరిగిన ఘటనపై పూర్తి వివరాలను ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. కాలేజీకి ఎందుకు అనుబంధ గుర్తింపురద్దు చేయకూడదో చెప్పాలన్నారు.కాలేజీ యాజమాన్యం ఇచ్చే వివరణ ఆధారంగా ఇంటర్ బోర్డు చర్యలు ≫2



గురువారం గ్యాస్ ధర పెంపుపై కట్టెలమోపు ఎత్తి నిరసన తెలుపుతున్న మంత్రి సబిత

## గ్యాస్ ధరపై నిరసన వెల్లువ

### రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ ఆందోళనలు

### రోడ్డెక్కిన మంత్రులు హరీష్‌రావు, సబిత, తలసాని ప్రభృతులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి2:** పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు నిరసనకు దిగాయి. గ్యాస్ ధరల పెంపునకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు గురువారం నాడు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. నిరసన కార్యక్రమంలో మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. సికింద్రాబాద్ గాంధీ విగ్రహ వద్ద మంత్రి తలసాని ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వాంటా వార్పు కార్యక్రమం చేపట్టారు. మరోవైపు ట్యాంక్‌బండ్ దగ్గర ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. పార్టీ నాయకులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. సిలిండర్‌తో పాటు కట్టెల మోపులతో వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోయజకవర్గంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మరోవైపు కుత్బుల్లాపూర్‌లో ఎమ్మెల్యే వివేకానంద ఆధ్వర్యంలో కార్యకర్తలు ధర్నాకు దిగారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను నిరసిస్తూ కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో బిఆర్ఎస్ వంటా వార్పు కార్యక్రమం చేపట్టింది. పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు తరచూ సిలిండర్ ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డి విరిస్తున్నారంటూ కేంద్ర సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ చేపట్టిన ఈ ఆందోళనల్లో పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లాలోని ఘట్‌కేసర్‌లో గ్యాస్ ధర పెంపును నిరసిస్తూ బిఆర్ఎస్ ధర్నాకు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావుతో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచి సామాన్యులు నడ్డి విరుస్తున్నారని కేంద్రంపై హరీశ్‌రావు మండిపడ్డారు. యుపిఏ హయాంలో గ్యాస్‌పై సబ్సిడీ ఇచ్చేదని, గ్యాస్‌పై ≫7



గ్యాస్ ధర పెంపుపై గురువారం ఆందోళన చేస్తున్న మంత్రులు హరీష్‌రావు, మల్లారెడ్డి తదితరులు

## ధాన్యం సేకరణకు గ్రీన్‌సిగ్నల్

### తెలంగాణ నుండి 80 లక్షల టన్నుల సేకరణ

### బాయిల్డ్ రైస్ తీసుకోవాలని రాష్ట్రసర్కార్ ఒత్తిడి

### అందుకు సుముఖత కనపరచని కేంద్రం

### ఉడకబెట్టిన బియ్యంపై మళ్లీ కేంద్ర, రాష్ట్రాల మధ్య రగడ!



**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** తెలంగాణ నుండి ధాన్యం సేకరించేందుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రసర్కార్ ప్రతిపాదించిన అంచనాల మేరకు 80 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చింది. ఇందుకు ముడి బియ్యాన్ని సరఫరా చేయాల్సి ఉంటుంది. సర్కార్ ప్రతిపాదించిన లెక్కల ప్రకారం తెలంగాణలో యాసంగి సీజనులో రికార్డు స్థాయిలో 54 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుండగా, తద్వారా1.28కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందనేది అధికారిక అంచనా. కాగా ప్రస్తుతం జరుగుతున్న యాసంగి సీజనులో వరి సేకరణ విషయమై కేంద్ర, తెలంగాణ ప్రభుత్వాల మధ్య మళ్లీ రగడ సృష్టించే అవకాశం కన్పిస్తోంది. ఈ మేరకు యాసంగిలో ముడి బియ్యానికి బదులు బాయిల్డ్ బియ్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ అధికారులు బుధవారం ఢిల్లీలో కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ, భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) అధికారులను తెలంగాణ అధికారులు కలిశారు. బాయిల్డ్ బియ్యాన్ని తీసుకోవాలని చేసిన విజ్ఞప్తిపై కేంద్ర అధికారులు స్పందించ లేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో దీనిపై మళ్లీ వివాదం తలెత్తే పరిస్థితి తప్పేటట్లు కనిపించడం లేదు. 2021-22 యాసంగి సీజనులో తెలంగాణ నుండి ≫2



గురువారం ప్రగతిభవన్‌లో ఫాక్స్ కాన్ చైర్మన్ యంగ్ ల్యూకి జ్ఞాపికను అందజేస్తున్న సిఎం కెసిఆర్, చిత్రంలో మంత్రి కెటిఆర్

# లక్ష జాబ్‌ల ఫాక్స్‌కాన్

ఎలక్ట్రానిక్స్ రంగంలో దేశంలోకి వచ్చిన అతి పెద్ద పెట్టుబడుల్లో ఇదే ముఖ్యమైనదని ప్రభుత్వం తెలిపింది. ఒకే సంస్థ ద్వారా లక్ష మందికి నేరుగా ఉద్యోగాలు లభించడం అత్యంత అరుదైన విషయమని వ్యాఖ్యానించింది. ఈ ఘనతను తెలంగాణ ప్రభుత్వం సాధించిందని హర్షం వ్యక్త చేసింది. యంగ్ ల్యూ పుట్టిన రోజు కూడా ఇదేరోజు కావడంతో స్వదసూర్తితో ప్రత్యేకంగా తయారు చేయించిన గ్రీటింగ్ కార్డును సిఎం కెసిఆర్ స్వయంగా యంగ్ ల్యూకి అందజేశారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సమావేశం అనంతరం... ప్రగతి భవన్‌లో యంగ్ ల్యూ ప్రతినిధి బృందానికి మధ్యాహ్న భోజనంతో కెసిఆర్ ఆతిథ్యమిచ్చారు. అంతర్జాతీయంగా అనేక దేశాల ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగ ముఖ చిత్రాన్ని గుణాత్మకంగా మార్చిన గొప్ప సంస్థ 'హోన్ హై ఫాక్స్ కాన్' తమ ఉత్పత్తి కార్యకలాపాలకు తెలంగాణ రాష్ట్రాన్ని గమ్యస్థానంగా ఎంచుకోవడం పట్ల ఆ వ్యవస్థకు సిఎం కెసిఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఫాక్స్‌కాన్ సంస్థ భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలపైన కూలంకషంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రంలో ఫాక్స్ కాన్ సంస్థ కార్యకలాపాలకు అన్ని రకాల సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదని సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా చైర్మన్ యంగ్ ల్యూ కి హామీ ఇచ్చారు. తెలంగాణ స్వరాష్ట్రంలో నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించి భారీగా పెట్టుబడులను రప్పించడంలో తమ ప్రభుత్వం విజయవంతమైందని సిఎం అన్నారు. రాష్ట్రంలో ఫాక్స్ కాన్ భారీ పెట్టుబడి పెట్టడంతో పాటు గతంలో లేని విధంగా లక్షకు పైగా ఉద్యోగాల కల్పనకు అవకాశం రావడం గొప్ప విషయమన్నారు. ఈ లక్ష ఉద్యోగాలను సాధ్యమైనంత వరకు స్థానిక తెలంగాణ యువతకు దక్కేలా చర్యలు చేపడతామని ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ తెలిపారు. 'తెలంగాణ రాష్ట్రాన్ని గొప్పగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తున్నది. బంగారు తెలంగాణ సాధన కోసం ప్రభుత్వం అనేక గొప్ప గొప్ప ప్రాజెక్టులను చేపట్టింది. ఫాక్స్‌కాన్ సంస్థ తమ యూనిట్‌ను రాష్ట్రంలో నెలకొల్పడం పారిశ్రామికాభివృద్ధికి దోహదపడుతుంది. తైవాన్‌ను తెలంగాణ సహజ భాగస్వామిగా భావిస్తున్నాం. ఫాక్స్ కాన్ పురోగమనంలో తెలంగాణ రాష్ట్రం భాగమైనందుకు సంతోషంగా ఉంది' అని సిఎం కెసిఆర్ అన్నారు. ప్రతిపాదిత యూనిట్‌తో రాబోయే 10 సంవత్సరాల కాలంలో 1,00,000 మందికి పైగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలను పొందే అవకాశం ఉండటం పట్ల ఐటీ,మున్సిపల్,పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ యంగ్ ల్యూ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం గురించి తమ సంస్థ విస్తృతంగా అధ్యయనం చేసిందన్నారు. ఇక్కడి పారిశ్రామిక అనుకూల వాతావరణంపైన ఫాక్స్ కాన్ చైర్మన్ ప్రశంసలు కురిపించారు. ఎనిమిది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక రంగంలో ముఖ్యంగా ఐటీ, అనుబంధ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో సాధించిన అభివృద్ధిపైన ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తమ సంస్థ పెట్టుబడుల విషయంలో ఆశావాహ దృక్పథంతో ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, వైద్యా ఆరోగ్య,ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు,విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,డిజిపి అంజనీకుమార్, సిఎం ప్రిన్సిపాల్ సెక్రటరీ నర్సింగ్‌రావు, సిఎం కార్యదర్శి స్మితా సబర్వాల్, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, అరవింద్‌కుమార్, పరిశ్రమల శాఖ అదనపు కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి,డైరెక్టర్ ఎలక్ట్రానిక్స్ సుజయ్ కారంపురి తదితరులు పాల్గొన్నారు.

**ఇది ప్రభుత్వ విజయం: కెటిఆర్**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 3.5లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయని మంత్రి కెటిఆర్ ఇటీవల ప్రకటించారు. రాష్ట్రానికి ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం తమ ప్రభుత్వం సాధించిన గొప్ప విజయంగా అభివర్ణించారు. వివిధ సంస్థల పెట్టుబడులతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు.

# గ్రీన్‌సిగ్నల్

బాయిల్డ్ బియ్యం సేకరణను కేంద్రం నిలిపివేసింది. 2021 నవంబరులో ఇందిరా పార్క్ వద్ద, 2022 ఏప్రిల్ నెలలో ఢిల్లీలో కూడా తెలంగాణనుండి ఉడకబెట్టిన బియ్యాన్ని సేకరించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖ ర్‌రావు, ఆయన మంత్రివర్గం మొత్తం ధర్నా చేయడంతో ఇది కేంద్ర, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య ఘర్షణకు దారితీసింది. అయితే కేంద్రం తన నిర్ణయానికి కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం బాయిల్డ్ బియ్యం కాకుండా ముడి బియ్యం సరఫరా చేయాలని ఒత్తిడి చేసింది. సాధారణంగా వేసవికాలంలో వేడి పరిస్థితుల కారణంగా యాసంగి సీజనులో సాగు చేసిన వరి నుండి పారాబాయిల్డ్ బియ్యం ఉత్పత్తి అవుతుంది. యాసంగి వరి నుండి ముడి బియ్యాన్ని ఉత్పత్తి చేస్తే, వేసవి తాపానికి రైస్ మిల్లుల్లో మిల్లింగ్ సమయంలో క్వింటాల్ ధాన్యం నుండి దాదాపు 40కేజీల వరకూ బియ్యం రావడంతో తెలంగాణ సర్కార్‌కు భారీ నష్టం వాటిల్లుతోంది. అయితే ఉడకబెట్టిన బియ్యం ఉత్పత్తి చేస్తే విరిగిన బియ్యం రూపంలో ప్రతీ క్వింటాలుకు కేవలం దాదాపు 10 కిలోల లోపు వరకూ మాత్రమే వృధా అవుతుందని అధికారవర్గాలు అంటున్నాయి. ఈ నేపధ్యంలోనే బియ్యం సేకరణ విషయంపై తెలంగాణ సర్కార్ మరోసారి కేంద్రంపై వత్తిడి పెంచుతోంది. మరోపక్క యాసంగి సీజనులో ముడి బియ్యంపై కేంద్రంపట్టుదలతో ఉంటేనాసిరకం బియ్యంతో తీవ్ర నష్టం వాటిల్లుతోందని తెలంగాణ ప్రభుత్వం ఆందళన చెందుతోంది. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి వాటిని రైస్ మిల్లులకు మిల్లింగ్ నిమిత్తం పంపుతుంది. మిల్లింగ్ తర్వాత బియ్యం స్టాక్‌ను భారత ఆహార సంస్థకు అప్పగిస్తుంది. ఇందుకుగాను భారత ఆహార సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి కనీస మద్దతు ధరల ప్రకారంఅందుకయ్యే మొత్తాన్నిరీయింబర్స్ చేస్తుంది. దీంతో ముడి బియ్యం ఉత్పత్తి అయినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ క్వింటాల్ వరిపై 60 కిలోల వరకూ మాత్రమే రీయింబర్స్‌మెంట్ పొందుతుంది. ఈ నేపధ్యంలోనే తెలంగాణ నుండి బాయిల్డ్ బియ్యాన్ని తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సీజనులోనూ కేంద్రంపై వత్తిడి తెస్తుండగా, అందుకు ససేమిరా అంగీకరించడం లేదు.

# అదానీ- హిండెన్ బర్గ్ వివాదంపై నిపుణుల కమిటీ

కమిటీకి సప్రే నాయకత్వం వహిస్తుండగా, బ్యాంకింగ్ దిగ్గజాలు కెవి కామత్, ఓపి భట్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జెపి దేవ్‌ధర్ ఇందులో సభ్యులుగా ఉన్నారు. మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి ప్రస్తుతం కొనసాగుతోన్న విచారణను రెండు నెలల్లో పూర్తి చేసి నివేదికను సీల్డ్ కవర్లో సమర్పించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ తన ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ విషయంలో గతంలో కేంద్రం సీల్డ్ కవర్‌లో పంపిన ప్రతిపాదనలను సుప్రీంకోర్టు తిరస్కరించింది. సీల్డ్ కవర్‌లో కేంద్రం ఇచ్చిన ప్రతిపాదనలు అంగీకరించలేమని ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. కేసు విచారణ పూర్తి పారదర్శకత ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పింది. ఈ వ్యవహారంలో తామే ఒక మిటీని నియమిస్తామని చెబుతూ తీర్పును వాయిదా వేసిన విషయం విదితమే. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందంటూ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక తీవ్ర దుమారానికి దారితీసిన విషయం విదితమే. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది. కాగా ఈ నివేదిక నేపథ్యంలో ఇటీవల అదానీ సంస్థకు చెందిన కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి. ఈ నేపథ్యంలో స్టాక్ మార్కెట్ల నియంత్రణ చర్యల్ని బలోపేతం చేసేలా ఆదేశించాలని కోరుతూ దాఖలైన నాలుగు వేర్వేరు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై తాజా ఉత్తర్వులు వెలువడ్డాయి.

# ఎలక్షన్ కమిషన్ నియామకంలో సిజెకి చోటు

ప్రధాని, విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సలహాతో ఎన్నికల కమిషన్లను రాష్ట్రపతి నియమిస్తారని ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పులో వెల్లడించింది. పార్లమెంటు ఎన్నికలకమిషనర్ల నియామకంపై ఓ చట్టం చేసే వరకూ ఈ విధానం అమల్లో ఉంటుందని సుప్రీం కోర్టు తన తీర్పులోపేర్కొంది. ఎన్నికల ప్రక్రియను మరింత మెరుగుపరిచేందుకు సుప్రీంకోర్టుకు ముందుకు వచ్చే ఏ సలహా అయినా స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రాజ్యాంగ ధర్మాసనం తీర్పును చదివిన జస్టిస్ కెఎం జోసెఫ్ ప్రకటించారు. దేశంలోఎన్నికల కమిషనర్ల నియామకాన్ని కేంద్రంఏకపక్షంగాచేపట్టడాన్ని సవాల్ చేస్తూదాఖలైన పిటిషన్లపై జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ అజయ్‌రస్తోగి, జస్టిస్ అనిరుద్ధ్‌బోస్, జస్టిస్ హృషికేశ్‌రాయ్, జస్టిస్ సీటీ రవికుమార్‌తో కూడిన ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సమగ్రంగా విచారణ జరిపింది. తాము నిష్పక్షపాతంగానే కమిషనర్లను ఎంపిక చేస్తున్నట్లు చేసిన వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అంతేకాకుండా దేశంలో ఎన్నికల ప్రక్రియపై నమ్మకం కలిగించాలంటే ఎన్నికల కమిషనర్ల నియామకంలో ప్రధాని,విపక్షనేత, సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తితో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ సలహా అవసరమని స్పష్టం చేసింది. మరోవైపు సిఇసి నియామకం విషయంలోనూ సుప్రీంకోర్టు ధర్మాసనంకీలక వ్యాఖ్యలు చేసింది. సిఇసిలనియామకంలోనూ మరింతపారదర్శకత అవసరమని సుప్రీం కోర్టు తెలిపింది. సిబిఐ చీఫ్ తరహాలనే సిఇసి, ఈసీల నియామకాలు చేపట్టాలని కేంద్రానికి సూచించింది. సిఇసి నియామక కమిటీలోనూ ప్రధాని, విపక్ష నేత, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఉండాలని తెలిపింది.

# గవర్నర్‌పై 'సుప్రీం'కు సర్కార్

చట్టం,ఆజామాబాద్ పారిశ్రామిక ప్రాంత చట్ట సవరణ,పబ్లిక్ ఎంప్లాయిమెంట్ చట్ట సవరణ, జిఎస్టీ చట్ట సవరణ బిల్లులు సెప్టెంబర్ 13న ఉభయ సభల ఆమోదం పొందగా, గవర్నర్ ఆమోద ముద్ర కోసం రాజ్‌భవన్‌కు చేరాయి. వీటిలో జిఎస్టీ చట్ట సవరణ బిల్లుకు గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆమోదం తెలపగా... మిగిలిన 7 బిల్లులు గత దాదాపు గత 6 నెలలుగా రాజ్‌భవన్‌లోనే పెండింగ్‌లో ఉన్నాయి. వీటికి తోడు గత నెలలో జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మరో ఐదు కొత్త బిల్లులు ఉభయ సభల ఆమోదం పొందగా, అందులో వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి రాష్ట్ర బడ్జెట్ ఖర్చుల ఆమోదానికి సంబంధించిన ద్రవ్యవినిమయ,ఫైనాన్స్ (2) బిల్లులను గవర్నర్ ఆమోదించారు. మిగిలిన మూడు బిల్లులు ప్రస్తుతం రాజ్‌భవనోనే గవర్నర్ ఆమోద ముద్ర కోసం వేచి చూస్తున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# ఎపిలో కొత్తగా ఆరు మండలాలు ఏర్పాటు

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా మరో ఆరు మండలాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది,అనంతపురం,విజయనగరం, చిత్తూరు,నంద్యాల,అనంతపురం,ఒంగోలు మండలాలను అర్బన్ రూరల్ మండలాలుగా పునర్విభజన చేసింది.కృష్ణా జిల్లా మచిలీపట్టణం మండలాన్ని మచిలీపట్టణం ఉత్తర,దక్షిణ మండలాలుగా విభజించింది.ఇందుకు సంబంధించి రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ జిల్లాల వారిగా ప్రాథమిక నోటిఫికేషన్‌ను జారీ చేసారు.వీటిపై నెలరోజుల్లోగా అభ్యంతరాలు,సూచనలు ఏమైనా ఉంటే జిల్లా కలెక్టర్లుకు తెలియజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



గురువారం న్యూఢిల్లీలో కృషివిజ్ఞాన్‌మేళాను సందర్శించిన కేంద్రమంత్రి తోమర్ తదితరులు

# త్రిపుర,నాగాలాండ్‌లో బిజెపి హవా

మాణిక్య రాజవంశానికి చెందిన ప్రద్యోత్ బిక్రమ్‌వర్మ ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని 42 సీట్లలో ఈ పార్టీ పోటీ చేసింది. 13 సీట్లను గెలుచుకుంది.

**నాగాలాండ్‌లో మరోసారి బిజెపి..ఎన్‌డిపిపి కూటమి**

నాగాలాండ్‌లోని మొత్తం 60 స్థానాల ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ రాష్ట్రంలో బిజెపి 20 స్థానాల్లో పోటీ చేయగా, దాని మిత్రపక్షం ఎన్‌డిపిపి 40 స్థానాల్లో పోటీ పడింది. ఇక్కడ బిజెపి 12 స్థానాల్లో, ఎన్‌డిపిపి 25 స్థానాల్లో గెలుపొందాయి. ఎన్‌సిపి 7, ఎన్‌పిపి 5, స్వతంత్రులు 4, ఇతరులు 7 స్థానాల్లో గెలుపొందారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ఒక్క స్థానంలో కూడా గెలవలేకపోయింది.

**మేఘాలయలో హంగ్.. బిజెపి మద్దతు కోరిన ఎన్‌పిపి నేత సంగ్మా**

మేఘాలయలో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. ఈరాష్ట్రంలో మొత్తం 60 స్థానాలుండగా, 59 స్థానాల ఫలితాలు వెల్లడయ్యాయి. ప్రస్తుతం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కాన్రాడ్ సంగ్మా నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పార్టీ 25 స్థానాల్లో గెలుపొంది అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇక్కడ యుడిపి 11, కాంగ్రెస్ 5,టిఎంసి 5,విపిపి 4, బిజెపి 2, పిడిఎఫ్ 2, హెచ్‌పిడిపి 2, స్వతంత్రులు 2 స్థానాల్లో గెలుపొందారు. ఈ రాష్ట్రంలో మరోసారి సంగ్మా ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. తనకు మద్దతు తెలపాలని ఆయన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఫోన్‌లో మాట్లాడినట్లు అసోం సిఎం హిమంతబిశ్వశర్మ ట్వీట్ చేశారు.

# శ్రీచైతన్య కాలేజీకి నోటీసులు

తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే డీఐఈవో ఆఫీసు నుంచి కొందరు అధికారులు కాలేజీలో జరిగిన ఘటనపై ప్రాథమికంగా సమాచారాన్ని సేకరించినట్టు తెలిసింది. సాత్విక్ ఆత్మహత్యకు కారకులైన వారితో పాటు.. విద్యార్థితోపాటు చదువుతున్న కొందరు తోటివిద్యార్థులతోనూ అధికారులు మాట్లాడి జరిగిన ఘటనపై వివరాలను సేకరించినట్టు తెలిసింది. అయితే అధికారులు సేకరించిన విషయాలకు.. కాలేజీ యాజమాన్యం ఇచ్చే వివరణనుచూసిన అనంతరం కాలేజీపైచర్యలు తీసుకోనున్నారు. అవసరం అయితే కాలేజీకి గుర్తింపు రద్దు చేయడమే కాకుండా కాలేజీని మూసేసి చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని కార్పొరేట్ కాలేజీల్లో జరుగుతున్న ఘటనల నేపథ్యంలో ఇంటర్‌బోర్డు సీరియస్ యాక్షన్ తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్టుతెలుస్తోంది. గతంలోజరిగిన ఘటనలనుదృష్టిలో పెట్టుకొని భవిష్యత్‌లో ఇటువంటివి జరగకుండా ఉండేలా తగిన చర్యలు తీసుకునే పనిలో ఇంటర్ బోర్డు అధికారులు ఉన్నట్టు సమాచారం.

**విద్యా శాఖ మంత్రి కార్యాలయ ముట్టడికి విద్యార్థిసంఘాల యత్నం**

నార్సింగిలోని శ్రీచైతన్య జూనియర్ కాలేజీకి గుర్తింపు రద్దు చేయాలని.. విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా.. కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు గురువారం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆఫీసు ముట్టడికి ప్రయత్నించాయి. కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థుల ఆత్మహత్యలకు కేంద్రాలుగా మారుతున్నాయని విద్యార్థి సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్ సంఘాల అధ్వర్యంలో మంత్రి కార్యాలయ ముట్టడికి యత్నించారు. విద్యార్థి సంఘాల నేతలను అడ్డుకున్న పోలీసులు.. వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్పొరేట్ కాలేజీల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకొని మరణిస్తుంటే కనీసం వారిపై చర్యలు తీసుకోకుండా.. చర్యలు తీసుకోవాలని కోరుతున్న తమను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం ఏమిటని విద్యార్థి సంఘాల నేతలు అశోక్ తదితరులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

## వారం - వర్జ్యం

**3-3-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కారి శతభిషం
ఏకాదశి ఉ.09-42; పునర్వసు 04-17
వర్జ్యం రా.01-08 ల 02-54
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** అధికారుల వత్తిడి ఉంటుంది. రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**వృషభం:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. సామాన్య ధన లాభం.

**మిథునం:** ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో మనస్పర్థలు.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి వ్యాపారులకు లాభం.

**సింహం:** మానసిక ఆందోళనకు లోనవుతారు. కుటుంబంలో మనస్పర్థలు.

**కన్య:** క్రయ-విక్రయాలు సామాన్యం. రుణాలు తీరుస్తారు.

**తుల:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారులు అధిక రుణాలు చేస్తారు.

**వృశ్చికం:** సామాన్య ధన లాభం. ముఖ్యమైన పనుల్లో వ్యతిరేకతలుంటాయి.

**ధనుస్సు:** విదేశీ వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభ వార్తలు వింటారు.

**మకరం:** భాగస్వామ్య వ్యవహారాలు సానుకూలం. ముఖ్యమైన పనులు పూర్తి.

**కుంభం:** రుణాలు తీరుస్తారు. శత్రుబాధలు తీరుతాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** ప్రత్యర్థుల వల్ల సమస్యలుంటాయి. ప్రతికూలతలున్నా పనులు పూర్తవుతాయి.

**- పాలకుర్తి సంతోష్ శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# పోలీసుల కస్టడీకి నిందితుడు హరిహరకృష్ణ

## మరిన్ని వివరాలు రాబట్టనున్న పోలీసులు

**అబ్దుల్లాపూర్‌మెట్, మార్చి 2 ప్రభాతవార్త:** బిటెక్ విద్యార్థి నవీన్ హత్యకేసులో నిందితుడు హరిహరకృష్ణకు జిల్లా కోర్టు ఏడు రోజుల కస్టడీ అనుమతినిచ్చింది. గత నెల 17వ తేదీన జరిగిన నవీన్ హత్యకేసు గురించి మరిన్ని వివరాలు రాబట్టడానికి రాచకొండ పోలీసులు నిందితుడు హరిహరకృష్ణకు 8 రోజుల కస్టడీ పిటిషన్ వేయగా విచారించిన కోర్టు ఏడు రోజుల కస్టడీ అనుమతినిచ్చింది. దీంతో శుక్రవారం నుండి 7 రోజులపాటు నిందితుడు హరిహరకృష్ణను చర్లపల్లి జైలునుండి తీసుకువచ్చి పూర్తి స్థాయిలో విచారించే అవకాశాలు ఉన్నాయి.
హత్య కేసులో ఇతరుల ప్రమేయం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేపట్టనున్నారు. నిందితుడి ప్రియురాలు, స్నేహితులను కూడా విచారించే అవకాశాలు ఉన్నట్టు తెలిసాయి. ఏడు రోజుల కస్టడీలో చేపట్టే విచారణలో మరిన్ని కీలకమైన వివరాలు సేకరించే పనిలో పోలీసులు ప్రయత్నాలు చేపట్టనున్నారు. ఎసిపి స్థాయిలో నిందితుడిని విచారణ జరిపి వివరాలు రాబట్టనున్నారు.

# 14న ఎపి కేబినెట్ సమావేశం

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర మంత్రి మండలి సమావేశం ఈ నెల 14వ తేది ఉదయం జరుగుతుంది.అదే రోజు నుంచి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం అధ్యక్షతన సచివాలయంలో జరిగే మంత్రి మండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.
సీఎం జగన్ తాత్కాలికంగా విశాఖ పట్టణం ఏర్పాటు చేసే మజిలీ కార్యాలయం నుంచి తన కార్యకలపాల నిర్వహణకు సంబంధించి మంత్రి మండలిలో తీర్మానం ఆమోదించే అవకాశం ఉంది.మార్చి 17న అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టబోయే బడ్జెకు సంబంధించిన వివిధ కీలకంశాలపైన మంత్రి మండలిలో చర్చ జరుగుతుంది.
పరిపాలనా వికేంద్రీకరణకు సంబంధించి చర్చ జరుగుతుందనే కథనాలు వెలుగులోకి వచ్చినా అలా జరిగే అవకాశం లేదంటున్నారు.విషయం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున ఈ అంశం చర్చకు వచ్చే అవకాశం లేదంటున్నారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:02/03/23

DAY - SINGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 454561
2nd Prize Rs.7000/- 36726
3rd Prize Rs.3500/-
05654 07589 34806 37974 57598
64481 65456 66951 68034 94526
4th Prize Rs.200/-
0030 0797 1620 3585 4509 5017 5140
6194 7876 8062
5th Prize Rs.100/-
0637 0639 3339 4565 5361 5868 7289
7431 8914 9431
6th Prize Rs.50/-
0082 1744 3041 5054 6205 7336 8946
0325 1781 3066 5310 6242 7584 9019
0430 1846 3395 5351 6382 7722 9066
0570 1986 3508 5364 6421 7770 9150
0591 2179 3547 5463 6567 7802 9157
0631 2261 3696 5574 6569 7969 9267
0634 2278 3713 5591 6625 8036 9320
0940 2319 4077 5603 6708 8251 9381
1048 2406 4132 5619 6709 8275 9835
1377 2559 4161 5651 6789 8478 9889
1446 2572 4398 5687 6842 8490
1481 2786 4592 6009 6928 8555
1531 2877 4759 6069 6966 8694
1579 3004 4970 6098 7159 8814
1632 3025 5014 6131 7255 8874

DAY - KUIL SERIES Dr No:176
1st Prize Rs.100000/- 158937
2nd Prize Rs.7000/- 63336
3rd Prize Rs.3500/-
03102 05285 06231 15454 16574
45275 57121 66356 89750 96393
4th Prize Rs.200/-
3875 4815 4857 7279 7919 8713 8844
9040 9133 9494
5th Prize Rs.100/-
0399 0430 1343 2787 6639 7253 7403
7613 8694 9896
6th Prize Rs.50/-
0049 1182 2466 3691 5543 7808 9221
0154 1310 2640 3775 5726 7829 9264
0240 1881 2693 3791 5891 7946 9538
0313 1882 2794 3795 5955 8006 9605
0437 1961 2978 3826 5988 8089 9645
0501 1970 3019 4168 6242 8099 9686
0516 1990 3064 4202 6338 8161 9688
0524 1999 3072 4223 6472 8175 9837
0525 2030 3081 4244 6492 8332 9900
0666 2058 3284 4502 6602 8528 9946
0771 2088 3485 5374 6797 8605
0845 2091 3516 5400 6850 8850
0904 2317 3523 5419 7252 9016
1160 2364 3539 5479 7421 9104
1164 2408 3540 5525 7787 9170

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:02/03/23

DAY - ROSA SERIES Dr No:176
1st Prize Rs.100000/- 368169
2nd Prize Rs.7000/- 00624
3rd Prize Rs.3500/-
01583 14198 32413 33505 34217
36564 42122 48674 59222 99925
4th Prize Rs.200/-
0531 0892 2650 3478 4512 6101 6139
8142 9107 9134
5th Prize Rs.100/-
3074 3490 4247 6033 6393 6822 7103
7853 8297 8983
6th Prize Rs.50/-
0101 2005 3064 4747 5860 7332 8733
0176 2147 3244 4787 5910 7406 8831
0313 2226 3324 4821 6066 7465 9092
0318 2327 3355 4846 6241 7596 9115
0728 2338 3405 4865 6257 7626 9362
0749 2339 3692 4918 6425 7963 9776
0936 2479 3748 5067 6509 8018 9781
1102 2526 3856 5138 6668 8070 9874
1111 2543 4019 5175 6890 8114 9898
1204 2675 4167 5233 6996 8236 9983
1688 2787 4340 5261 7022 8413
1777 2843 4474 5277 7064 8423
1782 2882 4645 5576 7284 8525
1912 2908 4700 5674 7285 8549
1995 3005 4701 5790 7300 8583

DAY - DEAR SERIES Dr No:176
1st Prize Rs.100000/- 234826
2nd Prize Rs.7000/- 96174
3rd Prize Rs.3500/-
15339 27677 28259 36005 39138
61419 65567 71030 85974 88880
4th Prize Rs.200/-
0359 1191 1453 4120 4520 5274 5498
6194 8074 8927
5th Prize Rs.100/-
3280 3482 3886 5579 5618 5716 6319
7507 8035 9396
6th Prize Rs.50/-
0208 1458 2996 4791 6348 7604 8932
0263 1731 3085 4805 6358 7605 9163
0278 1743 3189 4819 6416 7633 9365
0357 1790 3193 4845 6423 7724 9453
0488 1956 3231 4854 6489 7777 9479
0789 1957 3382 4864 6530 7912 9496
1036 1973 3426 4871 6746 8082 9694
1061 2333 3460 5172 6780 8176 9880
1150 2483 3472 5222 6868 8210 9914
1268 2511 3509 5230 6976 8257 9940
1272 2574 3613 5598 7022 8461
1287 2712 3675 5628 7133 8619
1333 2756 3718 6090 7135 8645
1356 2937 4119 6105 7282 8685
1399 2957 4557 6198 7471 8724

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:02/03/23

DAY - THANGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 628252
2nd Prize Rs.7000/- 43979
3rd Prize Rs.3500/-
10223 21211 30055 35559 37889
49828 57542 66334 71893 91947
4th Prize Rs.200/-
1442 1662 2054 2339 3113 3527 4538
5478 6579 7316
5th Prize Rs.100/-
0057 1443 1481 4671 4934 4973 6211
8344 8927 9347
6th Prize Rs.50/-
0216 1416 2916 4360 6278 7468 9476
0251 1502 3224 4471 6549 7531 9523
0314 1772 3306 4612 6593 7765 9568
0347 1835 3520 4811 6617 7913 9676
0358 2011 3738 4848 6901 7914 9688
0367 2049 3755 5037 6947 7964 9762
0611 2066 3756 5119 7018 7965 9793
0689 2090 3782 5187 7031 8277 9980
0872 2128 3804 5446 7198 8345 9991
0902 2197 3875 5727 7229 8378 9999
0910 2374 4017 5832 7235 8527
1009 2500 4240 5983 7249 8530
1150 2633 4263 6102 7278 8548
1162 2677 4294 6196 7334 8645
1356 2886 4307 6253 7427 8970

DAY - VAIRAM SERIES Dr No:35
1st Prize Rs.50000/- 175784
2nd Prize Rs.7000/- 58535
3rd Prize Rs.3500/-
45661 46750 61214 61952 71721
76582 80868 86258 90504 97606
4th Prize Rs.200/-
0579 3112 6320 7572 8251 9289 9411
9459 9503 9905
5th Prize Rs.100/-
0591 1356 2674 3420 3563 3627 5246
5308 6779 7755
6th Prize Rs.50/-
0038 1293 3054 4776 6358 7834 9150
0153 1374 3126 4794 6404 7924 9242
0373 1554 3428 4953 6608 7990 9439
0478 1695 3468 4958 6700 8018 9611
0757 1697 3491 5115 6773 8077 9721
0769 1819 3699 5217 6814 8160 9784
0776 1960 3792 5221 6871 8229 9794
0786 2021 3933 5283 6890 8234 9950
0794 2160 3974 5299 6988 8272 9985
0906 2227 3987 5409 7266 8371 9987
0920 2501 4255 5556 7378 8466
0970 2628 4291 5768 7592 8679
1036 2678 4441 5918 7664 8809
1121 2947 4552 5944 7716 8817
1223 3052 4705 6000 7822 9085

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:02/03/23

DAY - NALLANERAM SERIES Dr No:176
1st Prize Rs.50000/- 516805
2nd Prize Rs.7000/- 06509
3rd Prize Rs.3500/-
01387 14762 19032 28666 35161
76683 91469 94775 99446 99509
4th Prize Rs.200/-
0112 0194 3165 4700 4973 5795 6443
6809 8379 9443
5th Prize Rs.100/-
0028 0965 1813 1931 2780 4078 4779
4960 5603 7796
6th Prize Rs.50/-
0018 1471 2941 4505 5662 7186 9189
0033 1472 3053 4511 5796 7284 9194
0189 1480 3121 4625 5816 7357 9237
0228 1519 3313 4628 6049 7649 9327
0261 1527 3331 4681 6138 7889 9337
0376 1592 3421 4774 6141 8045 9407
0467 1629 3545 4797 6364 8050 9458
0624 1652 3582 4829 6488 8108 9494
0765 1804 3927 4863 6490 8165 9723
0850 1937 4039 4905 6550 8230 9912
0919 2137 4096 4968 6555 8302
1151 2431 4285 5241 6648 8315
1242 2720 4425 5412 6792 8638
1378 2755 4476 5582 7078 8728
1463 2822 4503 5607 7113 9077

DAY - MANI SERIES Dr No:35
1st Prize Rs.50000/- 783952
2nd Prize Rs.7000/- 66990
3rd Prize Rs.3500/-
01745 11823 11979 20303 33981
45403 47655 51641 66782 95664
4th Prize Rs.200/-
1027 1333 1541 2986 3482 3635 5980
6592 7453 9915
5th Prize Rs.100/-
0608 0617 1266 4348 4825 5351 5425
5667 7628 8727
6th Prize Rs.50/-
0065 1677 3036 4972 6246 7590 8812
0108 1855 3068 5131 6287 7603 8889
0305 1944 3370 5213 6322 7650 8919
0517 2108 3619 5271 6657 7652 9155
0530 2168 3642 5288 6810 7730 9189
0640 2184 3748 5321 6830 7732 9226
0947 2321 3882 5453 6833 7751 9300
0948 2435 3970 5461 6857 7763 9493
0988 2489 4174 5649 6888 7942 9600
1093 2630 4189 5697 6945 8215 9649
1114 2737 4212 5762 7014 8413
1376 2872 4224 5846 7211 8482
1495 2904 4227 5978 7288 8550
1553 2949 4642 5987 7298 8661
1657 3029 4853 5997 7520 8758

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:02/03/23

DAY - KUMARAN SERIES Dr No:176
1st Prize Rs.50000/- 347330
2nd Prize Rs.7000/- 82424
3rd Prize Rs.3500/-
02232 21126 22573 47836 49014
70022 74377 91448 95923 96442
4th Prize Rs.200/-
2116 2979 3593 5161 5778 7746 7840
7946 9277 9667
5th Prize Rs.100/-
1110 2904 3479 3736 3841 4823 5272
6036 8174 9268
6th Prize Rs.50/-
0407 1829 3140 4516 6496 7693 8894
0442 1854 3148 4631 6928 7742 8938
0616 1878 3187 4838 6936 7752 8971
0751 1879 3213 5108 6989 7793 9316
0820 1981 3378 5322 6998 7803 9339
0851 2111 3520 5405 7023 7977 9551
0905 2155 3594 5488 7085 8002 9604
0991 2199 3973 5749 7188 8224 9616
1016 2224 4034 5762 7216 8289 9819
1036 2260 4071 5769 7268 8399 9986
1143 2310 4266 5859 7275 8576
1500 2345 4355 5934 7355 8585
1568 2513 4366 6194 7381 8708
1592 2899 4375 6341 7430 8822
1684 2957 4473 6424 7495 8830

DAY - VISHNU SERIES Dr No:176
1st Prize Rs.50000/- 145743
2nd Prize Rs.7000/- 67328
3rd Prize Rs.3500/-
10755 16836 19544 19704 35050
35300 43389 70945 79394 79774
4th Prize Rs.200/-
0804 1154 1794 1878 3353 4053 7246
9128 9650 9775
5th Prize Rs.100/-
0893 1557 1899 2956 5068 5798 5880
6806 8279 9130
6th Prize Rs.50/-
0002 2294 3862 4920 6308 7610 8846
0017 2405 3935 5218 6416 7659 8922
0077 2549 3951 5227 6494 7824 9010
0189 2638 4145 5288 6585 7839 9279
0343 2660 4285 5290 6673 7889 9389
0476 2865 4297 5533 6710 8009 9437
0541 3091 4334 5688 6740 8184 9501
0736 3106 4551 5726 6744 8195 9512
1189 3282 4591 5748 6831 8321 9581
1334 3391 4594 5785 6886 8443 9820
1500 3478 4628 5819 6948 8581
1992 3632 4716 5820 7131 8593
2105 3647 4741 5824 7144 8666
2225 3771 4815 6125 7310 8687
2263 3779 4861 6208 7507 8688

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:02/03/23

SWARNALAXMI SERIES Dr No:176
1st Prize Rs.50000/- 347709
2nd Prize Rs.7000/- 93326
3rd Prize Rs.3500/-
14622 25134 25932 36648 47111
58429 69271 71434 71826 82791
4th Prize Rs.200/-
0230 1798 2218 3064 7426 7716 8122
8373 8390 9018
5th Prize Rs.100/-
0248 0383 0786 0826 4196 4453 5295
7109 7285 9519
6th Prize Rs.50/-
0145 1447 2519 4048 6002 7444 9236
0392 1469 2857 4132 6082 7560 9268
0452 1507 3136 4369 6195 7579 9280
0505 1691 3289 4529 6215 7905 9316
0635 1739 3294 4584 6243 8164 9570
0689 1770 3323 4636 6287 8208 9574
0716 1785 3385 4901 6544 8317 9832
0789 1809 3489 5017 6682 8322 9902
0881 1911 3540 5110 6814 8495 9983
0962 1970 3550 5119 6835 8586 9992
1042 1973 3570 5203 7131 8635
1221 1974 3682 5230 7136 8691
1259 2352 3739 5475 7210 8722
1296 2417 3822 5605 7316 9035
1418 2464 3966 5826 7340 9077

DAY - LION SERIES Dr No:35
1st Prize Rs.50000/- 135844
2nd Prize Rs.7000/- 57853
3rd Prize Rs.3500/-
13536 13967 24633 35243 46471
57169 68508 79668 81410 92118
4th Prize Rs.200/-
1096 1763 2716 3886 6627 6774 7652
8281 8949 9915
5th Prize Rs.100/-
0358 1204 5439 6216 7100 7766 8924
8948 9147 9630
6th Prize Rs.50/-
0058 1628 3670 5416 6554 7763 9233
0248 1770 3909 5448 6725 7816 9283
0292 1965 4237 5504 6826 8027 9336
0319 2173 4272 5671 6940 8081 9590
0444 2292 4321 5795 7029 8098 9628
0657 2339 4462 5806 7191 8436 9648
0752 2382 4494 5982 7224 8464 9752
0805 2390 4562 6071 7352 8496 9781
1098 2953 4608 6075 7372 8569 9813
1189 3035 4944 6109 7415 8711 9928
1346 3241 5075 6202 7508 8720
1443 3266 5153 6224 7517 8815
1489 3285 5399 6243 7583 8835
1500 3438 5400 6423 7710 8901
1547 3457 5401 6475 7725 8929



మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

# గుడిసెలోకి దూసుకెళ్లిన లారీ

## నిద్రలోనే ముగ్గురి ప్రాణాలు అనంతవాయువుల్లోకి..

## లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ఘటన

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే రూ.50 వేల ఆర్థిక సహాయం

**పటాన్‌చెరు, మార్చి 2, ప్రభాతవార్త:** బతుకు దెరువు కోసం వచ్చిన కుటుంబాన్ని లారీ రూపంలో మృత్యువు కబలించింది. తెల్లవారు జామునే లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో గుడిసెలో నిద్రిస్తున్న ముగ్గురిపైకి ముగ్గురిపైకి లారీ దూసుకెళ్లడంతో నిద్రలోని ముగ్గురి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం కొల్లూరు గ్రామంలో చోటుచేసుకుంది. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు ఓఆర్ఆర్ ఎగ్జిట్ వద్ద గురువారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో రింగ్ రోడ్డుపై నుండి కింద పడి సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న గుడిసెలపైకి లారీ దూసుకెళ్లింది. గుడిసెలో నిద్రిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన భార్యాభర్తలు, కుమారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కర్ణాటక రాష్ట్రం జనితేంద్ర తాండ నుండి బ్రతుకు దెరువు కోసం రెండు నెలల క్రితం కొల్లురు వచ్చి గార్డెన్ వద్ద పని చేసుకుంటూ భార్యభర్తలు, కుమారుడు జీవనం సాగిస్తున్నారు. గుడిసెలోకి లారీ దూసుకు రావడంతో బాబు రాథోడ్ (48), కమిలీ బాయి (43), బసప్ప రాథోడ్ (23) ముగ్గురు నిద్రలోనే అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు బాబు రాథోడ్, కమిలీ బాయికి మొత్తం ఐదుగురు సంతానం, అందులో నలుగుకు కుమారులు, ఒక కుమార్తె. కుమార్తె వివాహం జరిగింది. కుమారుడు బసప్ప రాథోడ్‌తో బ్రతుకుదెరువు కోసం కొల్లూరుకు వచ్చారు. మిగతా ముగ్గురు కుమారులు ముంబైలో పని చేసుకుంటూ అక్కడే ఉంటున్నారు. మృతుడు బాబా రాథోడ్ సోదరి పునీబాయ్ వివరాలు తెలిపారు. మృతదేహాలను కర్ణాటక తీసుకెళ్లి అక్కడే అంత్యక్రియలు నిర్వహిస్తామని, మిగతా ముగ్గురు కుమారులు ముంబోల ఉన్న వారికి సమాచారం ఇస్తామని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా ఘటన స్థలానికి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మియాపూర్ ఏసీపీ నర్సింహారావు, రామచంద్రాపురం సీఐ సంజయ్‌కుమార్‌లు సందర్శించి పరిస్థితని సమీక్షించారు. ముగ్గరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు రామచంద్రాపురం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

### కొల్లూరు రోడ్డుప్రమాదంపై ఎమ్మెల్యే జిఎంఆర్ దిగ్భ్రాంతి

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు ఔటర్ రింగ్ రోడ్డు వద్ద జరిగిన లారీ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడం పట్ల పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమాచారం తెలిసిన వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. రోజు కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబంలో ముగ్గురు వ్యక్తులు నిద్రలోనే ప్రమాదానికి గురై మృతి చెందడం తనను తీవ్రంగా కలిచి వేసిందన్నారు. త్వరితగతిన పోస్టుమార్టం పూర్తి చేసి, స్వస్థలాలకు పంపించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకకు 50 వేల రూపాలయ తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# నేడు బండ్లగూడ, పోచారం ప్రాంతాల్లో ప్లాట్ల లాటరీ

## పారదర్శకంగా ఉండేందుకు ప్రత్యక్ష ప్రసారం: హెచ్ఎండిఎ

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కు సంబంధించి నాగోల్ బండ్లగూడ, పోచారం ప్రాంతాల్లో మిగిలిపోయిన త్రీ బిహెచ్‌కె, డబుల్ బెడ్‌రూం, సింగిల్ బెడ్ రూం, సీనియర్ సిటిజన్ ప్లాట్ల కేటాయింపుల కోసం శుక్రవారం లాటరీ నిర్వహించనున్నారు. ఈ మేరకు హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఒకటిన ప్రకటన విడుదల చేసింది. 15వ తేదీ వరకు టోకెన్ అడ్వాన్‌గా త్రిబుల్ బెడ్ రూమ్‌కు రూ.3లక్షలు, డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం రూ.2లక్షలు, సింగిల్ బెడ్ రూం కోసం రూ.1లక్ష రూపాయల డిమాండ్ డ్రాఫ్టులు కట్టినవారు లాటరీకి అర్హులు అన్నారు. మార్చి 3వ తేదీన శుక్రవారం 3 గంటల నుంచి జరిగే లాటరీ పారదర్శకంగా దరఖాస్తులు ఆన్‌లైన్‌లో ప్రత్యక్షంగా యూట్యూబ్, ఫేస్‌బుక్ తిలకించవచ్చునన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య తదితరులు

# మెస్‌ఛార్జీలు 25శాతం సరిపోవు .. 50 శాతానికి పెంచాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టళ్ల, గురుకుల పాఠశాల విద్యార్థుల మెస్ ఛార్జీలను 25శాతం పెంచాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకోవడం స్వాగతిస్తున్నామని అయితే పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా ఆఛార్జీలు సరిపోవని వాటిని 50శాతానికి పెంచాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం బిసిసంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో విద్యానగర్‌లోని బిసిభవన్‌లో సమావేశం నిర్వహించగా..ఇదే అంశంపై జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం, రాష్ట్ర కన్వీనర్ లాల్‌కృష్ణ ఆధ్వర్యంలో కాచిగూడలో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమాలకు అర్. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా గత ఆరేళ్లగా విద్యార్థులకు ఎలాంటి మెస్ ఛార్జీలు పెంచలేదన్నారు. 2017లో కిలో పప్పుధర 60ఉంటే నేడు 130కి చేరిందన్నారు. కిలో మంచినూనె 55ఉంటే నేడు 170కి చేరిందన్నారు. గ్యాస్ ధర 400ఉంటే ఇప్పుడు 1200 పలుకుతుందని ఇలా ప్రతి నిత్యావసర గత ఆరేళ్లలో నాలుగింతల రెట్లు పెరిగాయన్నారు. అలాగే హోటల్‌లో ఒక్కపూట భోజనానికి 80-120 తీసుకుంటుంటే ..హాస్టల్ విద్యార్థికి పూటకు రూ.10ఎలా సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. కావున సిఎం కెసిఆర్ చొరవ తీసుకుని విద్యార్థుల మెస్‌చార్జీలను 50శాతానికి పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా బిసి వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ సెక్రటరీగా వెంకట కిషన్‌ను నియమించారు. ఈకార్యక్రమంలో బిసిసంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, విద్యార్థి సంఘం అధ్యక్షులు జిల్లపల్లి అంజి, నీలం వెంకటేష్, కోలా జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు ఉల్లి కన్నీళ్లు

## కిలోకు రూ.4 నుండి రూ. 6 మాత్రమే ధర



**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉల్లి రైతుల కంట కన్నీరు పెట్టిస్తోంది. పంటను మార్కెట్లకు తీసుకొస్తున్న రైతుల వద్ద నుండి కిలోకు 4 నుండి 6 రూపాయలకు మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో కనీసం తోటల్లో కూలీలు, రవాణా ఖర్చులు కూడా రావడం లేదని ఉల్లి రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. గత యాసంగి సీజనులో ఉల్లికి మంచి రేటు రావడంతో ఈ ఏడాది రైతులు ఎక్కువగా ఆ పంటను సాగు చేశారు. సెప్టెంబరు నెలలో ఉల్లి నారు పోయగా, గత నెల మూడో వారం నుండి పంట అమ్మేందుకు మార్కెట్‌కు తీసుకొస్తున్నారు. ఎకరానికి ఉల్లి నారు పోసుకోవడానికి 4 కిలోల విత్తనం అవసరం ఉండగా, కిలో విత్తనాల ప్యాకెట్ 3 వేల రూపాయలుగా ఉంది. ఉల్లి నారు పెట్టడానికి 20 మంది కూలీలకు ఒక్కొక్కరికి 300 రూపాయలు చొప్పున 6 వేల రూపాయలు, కలుపు తీసేందుకు 18 వేల రూపాయలు, పురుగు మందులు తదితర వాటికి మరో 3 వేల రూపాయలు, ఉల్లిని పీకేందుకు 12 వేల రూపాయల కూలీతో పాటు, ఇతర ఖర్చులన్నీ కలిపి దాదాపు 45 వేల నుండి 50 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టారు. అయితే మార్కెట్‌లో ఉల్లి ధరలు పడిపోవడంతో కూలీ ఖర్చులు కూడా రాని పరిస్థితి తలెత్తింది. గత నెల వరకూ క్వింటాల్ ఉల్లి 3,500 నుండి 4,200 రూపాయల వరకూ కొనుగోలు చేయగా, పంట చేతికొచ్చే సమయానికి మార్కెట్‌లో ధరలు పడిపోవడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. కొన్ని చోట్ల అయితే వ్యాపారులు, దళారులు రింగ్ అయి ధరలను మరింత తగ్గించివేస్తున్నారు. ఉల్లి చిన్నగా ఉంటే క్వింటాలుకు 240 రూపాయల నుండి 320 రూపాయలకు, పెద్దగా ఉంటే 350 నుండి 710 రూపాయల వరకూ చెల్లిస్తున్నారు.

# సాత్విక్ మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

- ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- సర్కారు విద్యాలయాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్‌కు కొమ్మకాస్తున్న పెద్దలు

**నార్సింగి, మార్చి 2 ప్రభాతవార్త :** శ్రీచైతన్య యాజమాన్యంతో పాటు నార్సింగి శాఖలో పని చేస్తున్న నలుగురిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నార్సింగిలోని శ్రీచైతన్య కళాశాల వద్ద వెంకట్‌రెడ్డి దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియతో మాట్లాడుతూ బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు సాత్విక్ ఆత్మహత్యపై ప్రసార సాధనాలలో చూపించిన వార్త చూసి కంట నీళ్లు ఆగడం లేదన్నారు. ఇంత ఘోరం జరిగితే ఎందుకు కాబోయే సీఎం అని చెప్పుకునే, ట్విట్టర్ మంత్రి కేటీఆర్ స్పందించడం లేదని ప్రశ్నించారు. మహారాష్ట్రలో కాదు మన రాష్ట్రంలో కళాశాల ఉద్యోగుల టార్చర్ వలన ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్న విద్యార్థి సాత్విక్ ఆత్మహత్య చేసుకుంటే ఎందుకు కవిత స్పందించడం లేదన్నారు. నార్సింగి ఏసీపీ నిందితులపై కేసు విషయంలో మీడియాతో మాట్లాడిన తీరు బాధాకరంగా ఉందన్నారు. సిబ్బంది తీరుతోనే తాను చనిపోతున్నట్లు మృతుడు స్పష్టంగా సూసైడ్ నోట్‌లో రాసినా ఇంకా విచారణ చేపడుతాం అంటూ డొంక తిరుగుడు మాట్లాడడం దారుణమన్నారు. ఆయన మాటలు వింటుంటే శ్రీచైతన్యలో పార్టనర్ మాట్లాడినట్లు ఉన్నాయన్నారు. నిందితులను పోలీసులే దాచి పెట్టడం సిగ్గు చేటన్నారు. సర్కారు బడుల్లోనే చదువుకొని వందలాది మంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, గూగుల్ వంటి దిగ్గ సంస్థలకు సీఇఓలుగా పని చేస్తున్నారన్నారు. పక్క రాష్ట్రంలో ప్రశ్నాపత్రాల లీకేజీపై దోషిగా చేసి నారాయణ సంస్థల అధినేతను అరెస్టు చేసి జైలుకు తరలించారని, తెలంగాణలో మాత్రం కార్పొరేట్ విద్యాలయాలకు మేలు జరిగేలా మన పాలకులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో 9.ఏళ్ల టీఆర్ఎస్ పరిపాలన కాలంలో 7.వేల పాఠశాలలు మూతపడ్డాయని, 60.వేల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీ అయినా ఎందుకు ఒక్క డిఎస్‌సి వేయలేదని ప్రశ్నించారు. ఇదంతా కార్పోరేట్ విద్యాలయాలకు లబ్ది చేకూర్చడం కాదా అని కోమటిరెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో ఎన్ని కార్పోరేట్ విద్యాలయాలున్నాయి? వాటిలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు? విద్యార్థుల నుంచి ఎన్ని లక్షలు వసూలు చేస్తున్నారు? ఆ డబ్బులకు ఐటి చెల్లిస్తున్నారా? అన్న విషయాలన్నింటిని వెలికి తీయాలని ఢిల్లీలోని చీఫ్ ఐటీ అధికారిని కలిసి కోరుతానని స్పష్టం చేశారు. సాత్విక్ మరణంను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా పరిగణిస్తుందని, బాధితుడికి న్యాయం, బాధ్యులకు శిక్ష పడేలా పోరాడుతామన్నారు. తెలంగాణలో అసలు హోం మంత్రి ఉన్నాడా? అన్న అనుమానం కలుగుతుందన్నారు. ఆయన చెబితే ఓ కానిస్టేబుల్ కూడా వినేలా లేదన్నారు. నార్సింగి పోలీసులు ఎంపి అన్న కనీస ప్రోటోకాల్ కూడా పాటించడం లేదన్నారు. సాత్విక్ మరణంపై వెంటనే సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు స్పందించి సత్వర న్యాయం చేయాలని ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

# పిఆర్‌టియు ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతు

## ఆర్‌యుపిపి తెలంగాణ, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం స్పష్టం

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** ఈ నెల 13న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ టీఎస్ బలపరిచిన అభ్యర్థికే తమ సంపూర్ణ మద్ధతు ఉంటుందని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్, తెలంగాణ(ఆర్‌యూపీపీటీ), వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం, తెలంగాణ(పీఈటీఏటీఎస్) ప్రకటించాయి. ఈ మేరకు ఈ రెండు సంఘాల రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ప్రకటించిన షెడ్యూల్‌లోనే పండితులు, పిఈటీల ప్రమోషన్లు ఇప్పించేందుకు కోర్టులో ఉనన స్టేని ఎత్తివేసేందుకు తీసుకునే చర్యలు సహకరిస్తామని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర బాధ్యులు, ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి రాతపూర్వక హామీ ఇచ్చినందున తాము ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆర్‌యూపీపీటీ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్లాల్ల, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమల కాంతి కృష్ణ, పీఈటీఏటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి రాఘవరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి కృష్ణమూర్తి తెలిపారు. ప్రమోషన్లపై స్టే తొలగించాలనే కేసు హైకోర్టులో ఐదారు రోజుల్లో విచారణకు రానున్నదని.. స్టే తొలగిన వెంటనే పండితులు, పీఈటీల ప్రమోషన్ల ప్రక్రియను ఈ షెడ్యూల్‌లో చేరుస్తారని పీఆర్‌టీయూ టీఎస్ నేతలు చెప్పారని సంఘాల నేతలు తెలిపారు. ఈ నెల 13న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని నిర్ణయించినట్టు స్పష్టం చేశారు



మీడియాతో మాట్లాడుతున్న ఆర్‌యుపిపిటి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు

# ఎన్టీపిసిచే రూ.4,121 కోట్ల మధ్యంతర డివిడెంట్ చెల్లింపు

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) 4,121.08 కోట్ల రూపాయల మేర మధ్యంతర డివిడెంట్‌ను తన వాటాదారులకు చెల్లించింది. ఈ విధంగా చెల్లించిన డివిడెండ్ కంపెనీ యొక్క పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో (వాటాధనం) 42.50 శాతం అని ఎన్టీపీసీ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్టీపీసీ డివిడెండ్ చెల్లించడం ఇది వరుసగా 30వ సంవత్సరం కావడం విశేషం. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కింద ఎన్టీపీసీ దేశంలో అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తిదారునిగా ఉంది.
ఇది దేశంలో ఉత్పత్తి చేయబడిన మొత్తం విద్యుత్‌లో 24 శాతం వాటాను అందిస్తూ కీలక పాత్ర పోషిస్తోంది. దేశ వ్యాప్తంగా ఎన్టీపీసీకి 63 స్టేషన్లు ఇందులో 26 బొగ్గు ఆధారిత, 7 గ్యాస్ ఆధారిత, ఒక హైడ్రో, ఒక చిన్న హైడ్రో, 27 సోలార్ పివి, ఒక విండ్ ఆధారిత స్టేషన్లు ఉండగా, వీటన్నింటి ప్రస్తుత సామర్థ్యం 71594 మెగావాట్లు కాగా, మరో 25 జాయింట్ వెంచర్ స్టేషన్లు 8 బొగ్గు, 4 గ్యాస్ ఆధారిత స్టేషన్లు కాగా, 8 హైడ్రో, ఒక చిన్న హైడ్రో, 2 విండ్, 2 సోలార్ పివి స్టేషన్లు ఉన్నాయి. ఎన్టీపీసీలో ఉత్పత్తి అయ్యే 71594 మెగావాట్ల విద్యుత్‌లో దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలకు 18251.32 మెగావాట్లు, పాశ్చాత్య ప్రాంతాలకు 16298.5 మెగావాట్లు, దక్షిణాది రాష్ట్రాలకు 9925.18 మెగావాట్లు, తూర్పు రాష్ట్రాలకు 13691 మెగావాట్ల మేర సరఫరా చేస్తోంది.

# రాష్ట్రంలో రూ.4,424 కోట్ల జిఎస్టీ వసూళ్లు

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** తెలంగాణలో వస్తు సేవల పన్ను జీఎస్టీ గతం కంటే పెరుగుదల నమోదైంది. వీటి వివరాలను కేంద్రం వెల్లడించింది. గత నెలలో 4,424 కోట్ల రూపాయలు వసూళ్లు అయ్యాయి. గత ఏడాది ఇదే నెలలో జీఎస్టీ కింద వసూలు అయిన దాని కంటే 8 శాతం వృద్ధి రేటు అధికంగా నమోదైంది.
గత ఏడాది ఇదే ఫిబ్రవరి నెలలో జీఎస్టీగా 4,113 కోట్ల రూపాయలు వసూళ్లు అయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే జీఎస్టీ వసూళ్ల ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో 3,557 కోట్ల రూపాయల చొప్పున వసూలు కాగా, గత ఏడాది ఇదే కాలానికి వసూలైన జీఎస్టీతో పోలిస్తే ఈ సారి 13 శాతం వృద్ధి రేటు నమోదైంది. గత ఏడాది ఫిబ్రవరి నెలలో 3,157 కోట్ల రూపాయలు వసూలు జీఎస్టీ కింద వసూలు అయినట్లు కేంద్రం వెల్లడించింది.

# ఆయుర్వేద ఫార్మశీలో ఔషధ ఉత్పత్తుల పెంపు యంత్రాలు

## జెఇఒ సదాభార్గవి

**తిరుమల, మార్చి 2 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో ఆయుర్వేద ఫార్మశీలో ఔషధాల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసు కుంటున్నట్లు టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. పద్మావతి విశ్రాంతిగృహంలో ఆయుర్వేద ఫార్మశీపై సమీక్షించారు. చంద్రగిరి నరసింగాపురం సమీపం లోని ఆయుర్వేద ఫార్మశీని బలోపేతం చేసేందుకు మూడు ఇండస్ట్రియల్ షెడ్లు నిర్మించామని, త్వరలో ప్రారంభించి, ఉత్పత్తి పెంచనున్నామన్నారు. 3.50 కోట్లతో ఔషధాల తయారీకి యంత్రాల కొనుగోలు చేయనున్నామన్నారు. 75శాతం యంత్రాలు ఏర్పాటు జరిగిందన్నారు. మొత్తం 314 రకాల ఫార్ములాలకు ఆయుష్‌శాఖనుండి అనుమతి లభించిందన్నారు. వీటిలో 60రకాల మందులు మొదటి దశలో ఉత్పత్తి చేసి రోగులకు అందుబాటులో ఉంచుతామన్నారు తులసివనాల తరహాలో ఫార్మశీ ఆవరణలో ఔషధమొక్కల పెంపకం చేపట్టాల న్నారు. ఈ సమీక్షలో డిఎఫ్ఒ శ్రీనివాస్, ఫార్మశీ ఇన్‌ఛార్జి డాక్టర్ నారపరెడ్డి, ఆయుర్వేద ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రేణుదీక్షిత్, అలిపిరి ఎవిఎస్ఒ విశ్వనాథం పాల్గొన్నారు.

# ఆర్టీసి కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా ఆర్టీసీ కబడ్డీ పోటీలకు హైదరాబాద్ వేదిక అయింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్ టేకింగ్స్ ఆధ్వర్యంలో హైదరా బాద్‌లో మూడు రోజుల పాటు జరగనున్న ఈ టోర్నమెంట్ పోటీలు గురువారం ప్రారంభమబ య్యాయి. తొలి రోజు మహారాష్ట్ర, తెలంగాణ ఆర్టీసీ జట్ల మధ్య కబడ్డీ పోటీలు జరిగాయి. ఈ పోటీలను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ సంస్థల ఎండిలు సజ్జనర్, ద్వారాక తిరుమలరావు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు రోజువారీ జీవిన విధానాన్ని మరింత మెరుగు పరచుకోవాల న్నారు. క్రీడల్లో గెలుపు ముఖ్యం కాదని, పోటీల్లో ప్రతీ క్రీడాకారుడు తమ సామర్థ్యం మేరకు ఉత్తమ ఫలితాల కోసం కృషి చేయాల న్నారు. లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రయాణం అనేది చాలా ముఖ్యమని చెప్పారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా చూడాలని సూచించారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి

## ఏప్రిల్ 25లోగా విద్యాసంస్థల్లోని వసతులపై నివేదిక ఇవ్వాలి

## సిఎస్, విద్యా శాఖ కార్యదర్శికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థినుల కోసం అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన వసతుల కోసం ఏ చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలోన సమస్యలపై ఎల్ఎల్‌బీ విద్యార్థి రాసిన లేఖను సుమోటోగా తీసుకున్న రాష్ట్ర హైకోర్టు.. గురువారం విచారణ చేపట్టింది. ప్రభుత్వ విద్యా సంస్థల్లో బాలికలకు మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, విద్యా శాఖ కార్యదర్శి, ఇంటర్ విద్య కమిషనర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఏప్రిల్ 25లోగా విద్యాసంస్థల్లోని వసతులపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.

# జిల్లాల అధ్యక్షులను మార్చుతున్నారనే ప్రచారం అబద్ధం

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల అధ్యక్షులను మార్చుతున్నారనే ప్రచారం అబద్ధం అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదలచేశారు. తప్పుడు ప్రచారం చేసే వారిపై సీరియస్ చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకు జిల్లా అధ్యక్షులు మార్పులపై చర్చలేదని, పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేని శక్తులే ఇలాంటి అసత్యపు ప్రచారం చేస్తున్నారన్నారు.

# సిలిండర్లతో దొంగ ధర్నాలు చేస్తున్న బిఆర్ఎస్

- మాజీ మంత్రి పుష్పలీల

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేతలు సిలిండర్లు పెట్టుకుని దొంగ ధర్నాలు చేస్తున్నారని మాజీ మంత్రి పుష్పలీల మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో 400 ఉన్న సిలిండర్ల ధర, ఇప్పుడు బిజెపి పెంచిన దరలు ప్రజల పట్లవాళ్లకి ఎంత నిబద్ధతతో ఉందో తెలుస్తుందన్నారు. బంగారు తెలంగాణ అన్ని చెప్పిన కెసిఆర్ ఇప్పుడు ధర్నాల పేరుతో నటనలు చేసున్నారన్నారు. కట్టెలతో వంట చేసే పరిస్తితి మళ్లీ వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా, న్యాయం లేదని, రైతులకు గిట్టుబాటు దరలు లేవని, మహిళలకి రక్షణ లేదన్నారు. ప్రజలలో చైతన్యం రావాలని, కాంగ్రెస్ వస్తేనే ధరల్లో మార్పు వస్తాయన్నారు. టిపిసిసి కార్యదర్శి నీలిమ మాట్లాడుతూ ప్రతి ఓటర్ ఆలోచించాల్సిన విషయం ఈ ధరల పెంపు అన్నారు. ఫ్రెండ్లీ గవర్నమెంట్‌ని ప్రజలు ఎంచుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వసేవ్తనే రూ.500లకు సిలిండర్ దొరుకుందన్నారు. టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాత మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నిరసన ఒక్కతెలంగాణలో మాత్రమే తెలపటంలో నిజమెంత అన్నారు. జాతీయ పార్టీ అన్నప్పుడు ఇతర రాష్ట్రాలలో ఎందుకు చేయడం లేదన్నారు. ప్రజల్ని మోసం చేయటంలో ఒక్కలను మించి ఒకరు ఉన్నారన్నారు.



గురువారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పుష్పలీల

# న్యూకాన్ బ్రిక్స్ బాయిలర్‌లోపడి ఉద్యోగి మృతి

**విజయవాడ, మార్చి2, ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల్లో న్యూకాన్ బ్రిక్స్ కంపెనీ బాయిలర్‌లో పడి అదే సంస్థలో పని చేస్తున్న పాలంకి హారికృష్ణ మృతి చెందాడు. ఈ ఘటనను గోప్యంగా ఉంచేందుకు కంపెనీ యాజమాన్యం ప్రయత్నించింది. అయితే సహా ఉద్యోగుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగడంతో హారికృష్ణ మరణాన్ని కంపెనీ ధృవీకరించింది. హరికృష్ణ పరిటాల గ్రామంలోనే నివశిస్తూ న్యూకాన్ బ్రిక్స్ కంపెనీలో సెల్స్ మ్యాన్‌గా ఉద్యోగం చేస్తున్నారు. గురువారం ఆయన పనికానప్పటికి బాయిలర్‌లో పేరుకు పోయిన సిమెంటును తొలిగించాలని డ్యూటీ ఇన్‌చార్జ్ ఆదేశించారు. దాంతో హారికష్ణ డ్రిల్లింగ్ మిషన్‌తో సిమెంటును తొలిగిస్తుండగా బాయిలర్ స్విచ్ ఆన్‌చేయడంతో కిందపడి మృతి చెందాడు.
హారికృష్ణకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. యాజమాన్యం హారికృష్ణ మృతిని కుటుంబ సభ్యులకు తెలపకుండా నేరుగా భౌతికకాయాన్ని ఇంటికి పంపాలనే ఆలోచన చేసారు. అయితే సహోద్యోగుల సమాచారంతో వారక్కడకు చేరుకుని ఆందోళనకు దిగారు.
ఈ సంఘటనను గోప్యంగా ఉంచాలని యాజ మాన్య కుటుంబసభ్యులతో వ్యాఖ్యానించింది. వారు అందుకు నిరాకరించారు. ఈ ఘటన బయటకు పొక్కడంతో వచ్చిన మీడియాను లోపలకు అనుమతించలేదు. ఈ సమాచారం తెలిసిన చాలా సేపటి వరకు పోలీసు ఘటనా స్థలానికి చేరుకో లేదు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వార్త

ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట.

-అబ్రహాం లింకన్

# పాత్రధారులు కాదు సూత్రధారులే కీలకం


చట్టాలకు సామాన్యులు లోకువ, సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారోకానీ మారిన కాలమానపరిస్థితులకు ఇది అక్షరాల నిజమనిపిస్తుంది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయ బలం ఉన్నవారు తప్పుచేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తి చూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలావున్నా మానవ జాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల నియంత్రణలో అటు పాలకులు కానీ, ఇటు యంత్రాంగం కానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బంది ఉంది. నిఘా వ్యవస్థలున్నాయి. ఏకంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర విభాగాలెన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. దేశంలోకి అడుగుపెట్టకుండా ఈ మహమ్మారిని కట్టడి చేసేందుకు యేటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అయినా దేశంలోకి ఒకటి, రెండు టన్నులు కాదు వేలాది టన్నులు మాదక ద్రవ్యాలు తరలివస్తుండడం ఆందోళన కలిగిస్తున్నది. అప్పుడప్పుడు ఈ మత్తు పదార్థాలు పట్టుబడుతున్నా బాధ్యులపై కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నా అవేమీ ఆగడం లేదు. సరఫరా అవుతున్న దాంట్లో వందో వంతు కూడా పట్టుబడడం లేదని అనధికారవర్గాలు అంటు న్నాయి. గత యేడాది ఢిల్లీ, ముంబాయి, చెన్నై, బెంగ ళూరు, గోవా, తదితర నగరాల్లో పట్టుబడిన హెరాయిన్ విలువ వెయ్యి కోట్లకుపైగా ఉంటుందని అంచనా.అంతకు ముందు యేడాది ఏప్రిల్‌లో కేరళ సమీపంలో అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అధికార వర్గాలు అంచనా వేశాయి. ఏదో వ్యూహం ప్రకారం వల పన్ని పట్టింది కాదది. నావికాదళానికి చెందిన అధికారులు చేస్తున్న తనిఖీల్లో పట్టుబడింది. అలాగే విమానాశ్రయాల్లో పట్టుబడుతున్నది కూడా కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో బయటపడుతున్నది. ఆహార సరఫరా ముసుగులో మత్తుపదార్థాలను పంపిణీ చేస్తున్న బాగోతం అసోంలో తరచుగా వెలుగుచూస్తున్నది. పంజాబ్, గోవా, మహా రాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. ముంబాయి మహానగరం కొకైన్ కేంద్రంగా మారినట్లు మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ కూడా అంగీకరించక తప్పడం లేదు. అధికారుల కళ్లుగప్పి ఎన్ని వందల టన్నుల మాదక ద్రవ్యాలు తరలివస్తున్నాయో అంచనాలకు అందదు. ఇక గంజాయి దేశంలో అనేక రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా భారీగానే సాగవుతున్నది. అప్పుడప్పుడు ఎక్సైజ్ శాఖ దాడులు చేసి గంజాయి పంటను ధ్వంసం చేస్తున్నా మళ్లీ రెండు,మూడు నెలల్లో యధావిధిగా సాగులోకి తెస్తున్నారు. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతంలో ఉన్న అమాయక రైతు కూలీలు ముఖ్యంగా గిరిజనులు ఈ కేసుల్లో ఇరుక్కుంటున్నారు. కొన్ని గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగు చేయడం నేరమనే విషయం కూడా వారికి పూర్తిగా అవగాహన లేకుండాపోయింది. ఇటు గంజాయి సాగు కానీ అటు అత్యంత విలువైన మాదక ద్రవ్యాల రవాణా వ్యాపారంలో పట్టుబడుతు న్నది కేవలం పాత్రధారులే. వారి వెనుక ఉండే సూత్రధారులను పట్టు కోలేకపోతున్నారు. అందుకే పాత్రధారులు పట్టుబడి అరెస్టు అయినా సూత్రధారులు మాత్రం తమ వ్యాపా రాన్ని యధావిధిగా కొనసాగించుకుంటున్నారు. మాదక ద్రవ్యాలు అఫ్ఘానిస్థాన్ నుండి ఆఫ్రికా దేశాల మీదుగా భారత్ చేరుకొని వివిధ మార్గాల ద్వారా దేశంలోని అన్ని నగరాలకు సరఫరా అవుతున్నాయి. ఈ సరఫరా ముఠాల కదలికలపై నిఘావేసి నియంత్రించాల్సిన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, పోలీసు తదితర ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం లేకపోవడం కూడా ఈ మత్తు పదార్థాల విస్తరణకు కారణమవుతున్నది. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా అంతకంతకు పెరిగి సమాజాన్ని పట్టిపీడిస్తున్న ఈ మత్తుపదార్థాల వాడకం ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవల కాలంలో హైదరాబాద్‌తోపాటు విశాఖపట్నం, గుంటూరు, అనంతపూర్, తదితర నగరాలు, పట్టణాలతోపాటు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో కూడా ఈ వ్యాపారం జోరందుకున్నట్లు సమాచారం. ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి ఈ మత్తులోకి దించుతున్నారు. ఈ మత్తుకు అలవాటుపడిన పిల్లలను మాన్పించేందుకు తల్లిదండ్రులు పడుతున్న వ్యయప్రయాసలు అన్నీఇన్నీ కావు. బయటకు చెప్పుకోలేం.అలా మాన్పించే ప్రయత్నం కోసం డాక్టర్ల దగ్గరికి వెళ్లకుండా ఉండలేం. ఎంతటి మానసిక వేదనకు గురవుతున్నారో మాటల్లో చెప్పలేం. గతంలో ప్రజాప్రతినిధులు ఒకరు ఈ విషయాన్ని ఆ జిల్లా సూపరిండెంటెండ్ దృష్టికి కూడా తీసుకువెళ్లారు. కొన్ని నగరాల్లో సిగరెట్లలో మాదకద్రవ్యా లను నింపి అమ్ముకుంటున్నారు. ఈ జాడ్యం రానురాను పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి. పాత్రధారులనే కాదు సూత్రధారులను కూడా పట్టుకోవాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా ఈ జాడ్యం యువతపై తీవ్ర ప్రభావం చూపి నేరప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.

నియంతృత్వంతోసహా ఏ అధికారమైనా చివరకు ప్రజాభిప్రాయం మీదే ఆధారపడి ఉంటుంది.



న్యూమాన్

ప్రజాస్వామ్యానికి ఒక వ్యవస్థ, కొన్ని నిబంధనలు ఉన్నప్పటికీ వ్యక్తి స్వేచ్ఛ దాని ప్రాణవాయువు.



చార్లెస్ ఇవాన్స్ హ్యూస్

## ప్రజావాక్కు



### టెకీలకు నివాస భద్రత కల్పించాలి

ఆర్థికమాంద్యం కారణంగా విదేశాలలో ఉద్యోగాలు కోల్పోయిన టెకీలను దేశంకూడా వదిలిపొమ్మని కంపెనీలు ఉత్తర్వులు ఇస్తున్నాయని తెలుస్తోంది. ఇప్పటికే వేలాది మంది తమకు నివాస భద్రత కల్పించాలని భారతీయ రాయబార కార్యాలయానికి వినతి పత్రాలు సమర్పించుకుంటున్నారు.వీరందరి జీవిత భద్రతదృష్టిలోఉంచుకొని హెచ్1బి(నిపుణఉద్యోగులు) వీసాల మీద వెళ్లిన వారిని మరికొంతకాలం అమెరికాలో కొనసాగనిచ్చేలా వీసానిబంధనలు సవరించాలంటూ చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వం అమెరికా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చినట్లే ఇతర దేశాలలో ఉన్ననిబంధనలకు అనుగుణంగా ఆయా దేశాధినేతలపై ఒత్తిడి తీసుకువచ్చి భారతీయులకు జీవిత భద్రత కల్పించాలి. అమెరికన్ టెక్‌కంపెనీలు తక్కువ వేతనాలకు ఎక్కువగా శ్రమించి ఫలితాలను సాధించి పెడతారనే కారణం మీదనే మన నిపుణ విద్యావంతులకు ఉద్యోగాలిస్తున్నాయి. వీరు కట్టే పన్నులతో ప్రభుత్వ ఆదాయం విశేషంగా పెరుగుతుందని తెలిసి అమెరికా వీరికి వీసాలు ఇస్తుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### లాలూచీ రాజకీయం మాటేమిటి?

ఒంటరిగా పోటీ చేసే దమ్ముందా అంటూ ముఖ్యమంత్రి తరచూప్రతిపక్షాలకు సవాల్‌విసరడం పరిపాటిగా మారింది. ప్రజాస్వామ్యంలో ఎవరి వ్యూహాలు వారికి ఉంటాయి. వైకాపా పక్కరాష్ట్రంలో పాలన చేస్తున్న బిఆర్‌ఎస్ కేంద్రంలో పాలన చేస్తున్న బిజెపితోలాలూచీ రాజకీయాలు చేయడం అందరికీ తెలిసిన విషయమే. అంత దమ్ము, ధైర్యం ఉంటే రాష్ట్రప్రయోజనాల కోసం ఏఒక్క అంశంపైనా అటు కేంద్రంతోకానీ తెలంగాణ రాష్ట్రంతోకానీ పోరాడిన దాఖలాలులేవు. వైకాపాదివాళాకోరు,పిరికిపంద రాజకీయాలతో రాష్ట్రం ఎంతో నష్టపోతున్నది. మా వెంట్రుకలు ఎవరూ పీకలేరంటూ ఈ వ్యర్థ ప్రేలాపనలు ఎందుకు?.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### నిర్బంధం తగదు!

రాష్ట్రంలో ముఖ్యమంత్రి సభలకు ప్రజలను నిర్బంధంగా తరలించడం సబబుకాదు. తెనాలి సభకు ఇలా తరలించినవారు ఎండ వేడిమికి తట్టుకోలేక వెనుదిరిగితే పోలీసులు గేట్లు వేయడం, ఆపైనగోడలు దూకిన పలువురు మహిళలు గాయాలపాలవడంచాలా బాధాకరం.నేతలపై అభిమానం ఉంటే ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలే తరలివస్తారు. నిర్బంధంగా తరలిస్తే పర్యవసానఫలితాలు వికటించడంతప్పితేప్రయోజనం శూన్యం!

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### గవర్నర్ కట్టడి చేయాలి!

రాష్ట్ర రాజధాని విషయం న్యాయస్థానాల్లో విచారణ దశలో ఉండగా ముఖ్యమంత్రి, మంత్రులు ఇంకా అనేకమంది అధికార పార్టీ నేతలు పరస్పరవిరుద్ధ ప్రకటనలతో ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారు.తాజాగా తిరుమల తిరుపతిదేవస్థానం పాలకవర్గ అధ్యక్షుడు వై.వి.సుబ్బారెడ్డి విశాఖే రాష్ట్రరాజధాని అని ప్రకటించారు. కొద్ది రోజులక్రితం ప్రభుత్వ సలహాదారు మూడు రాజధానులకుకట్టుబడి ఉన్నామనిచెప్పారు.అసలు శాసన మండలికి ఎన్నికలు జరుగుతున్న సమయంలో న్యాయస్థానంలో ఉన్న అంశంపై ఇలా ప్రకటనలు చేయవచ్చా? ఓటర్లను ప్రభావితం చేయడానికి దురుద్దేశపూరితంగా ప్రాంతానికి ఒక రకంగా ప్రకటనలు చేస్తున్నారు. వీరికున్న స్థాయి, అధికారం ఏమిటి? రాష్ట్ర గవర్నర్ రాష్ట్రంలో రాజ్యాంగ పరిమితికి లోబడి పాలన జరిగేలా గట్టి చర్యలు తీసుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పాఠశాలల్లో విషవాయువులా?

బాలికల విద్యను అడ్డుకోవడమే లక్ష్యంగా ఇరాన్ రాజధాని టెహ్రాన్, అర్దాబిల్ నగరాలలోని బాలికల పాఠశాలల్లో గుర్తు తెలియని వ్యక్తులు విషవాయువులు ప్రయోగిస్తున్నట్లు వార్తలు రావడం ఆందోళనకలిగిస్తుంది. ఇరాన్ పాఠశాలల్లో గత మూడు నెలలుగా విషవాయు ప్రయోగాలు జరుగుతున్నాయి. మొదట్లో ఈ ఘటనలను పుకార్లుగా తోసిపుచ్చిన ఇరాన్ విద్యాశాఖ అధికారులు ఇప్పుడువాటిని ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న దాడులుగా పేర్కొంటున్నారు. ఈవిషవాయువులు పీల్చిన వందలాది మంది విద్యార్థులు శ్వాస పీల్చడంలో ఇబ్బందులు,తలనొప్పి, గుండెదడ, నీరసం వంటి లక్షణాలతో ఆస్పత్రులు పాలవుతున్నారు. దీంతో బాలికల్లో ఆందోళన నెలకొని పలు పాఠశాలల్లో హాజరుశాతం పూర్తిగా తగ్గిపోయింది. దోషులను గుర్తించి శిక్షించాలని తల్లిదండ్రులు ఆందోళనచేస్తున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### తూకాలలో మోసాలు

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మేకూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించే షాపులలో తూకంలలో భారీమోసాలు జరుగుతున్నాయి.దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు.ఒక కిలోకూరగాయలు కొన్నా ఎనిమిదివందల గ్రామాలు వస్తున్నాయి. వారు పెట్టే తూకం బాట్లు కిలో ఉండడం లేదు. ఎలక్ట్రానిక్ కాంటాలో కూడా మోసం చేయడం జరుగుతుంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వన్యప్రాణుల సంరక్షణ సామాజిక బాధ్యత

**వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణారహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచి నీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకి, పట్టణాల్లోకి వస్తున్నాయి.ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ జంతు దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవేప్రధానం. మానవుడికి, జంతువులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈదినోత్సవం తెలియ చేస్తుంది. ఈ రోజున జంతు సంక్షేమ ప్రచారాలతోపాటు జంతు పరిరక్షక శిబిరాలను ప్రారంభించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.**



రామకిష్టయ్య సంగనభట్ల

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం, ప్రతి సంవత్సరం మార్చి 3న నిర్వహించబడుతోంది. అంతరించిపోతున్న అడవి జాతుల సంరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 2013 మార్చి 3 నుండి 14వరకు బ్యాంకాక్‌లో జరిగిన జనరల్ అసెంబ్లీ 16వ సమావేశంలో ప్రపంచ అడవి జంతుజాలం, వృక్షజాలం గురించి వేడుకలు జరుపుకునేందుకు, అవగాహన పెంచడానికి మార్చి 3ను ప్రపంచ వన్యప్రాణి దినోత్సవంగా పేర్కొనడం జరిగింది. 2013 డిసెంబరు 20న జరిగిన ఐక్య రాజ్యసమితి జనరల్ అసెంబ్లీ దాని 68వ సెషన్ తీర్మానంలో మార్చి 3న ప్రపంచ వన్య ప్రాణుల దినోత్సవాన్ని ప్రకటించింది. వన్యప్రాణుల అంతర్గత విలువను, పర్యావరణ, జన్యు, సామాజిక, ఆర్థిక శాస్త్రీయ, విద్యా,సంస్కృతిక, వినోద అభివృద్ధికి, మానవశ్రేయస్సు కోసం వివిధ కార్యక్రమాలు చేయాలని తీర్మానించింది. వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. అయితే భూమి ఆవిర్భవించిన తరువాత పుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతుజాతులు కనుమరుగైపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆ వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకమవుతున్న నేపథ్యంలో వాటి సంరక్షణ ప్రాధాన్యతను గుర్తుచేస్తూ ప్రతి యేటా అన్ని దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపుతున్నాయి. వన్య ప్రాణుల సంరక్షణ కోసం మనప్రభుత్వాలు యేటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు, వన్యప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్దఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడకు ముప్పుగా మారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణులు జనారణ్యంలోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించడానికి మొట్టమొదటి సారిగా 1898లో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడులోని వేదాంతంగల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్యప్రాణి జాతీయ పార్కు 'హేలీ'ని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అని పిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కులు 102 ఉన్నాయి. 1976లో జరిగిన రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం వన్యప్రాణి సంరక్షణ పౌరుల ప్రాథమిక విధి. ఆదేశిక సూత్రాల్లో కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొన్నారు. భారతదేశంలో వన్యప్రాణి సంరక్షణ కోసం 1972లో చట్టం ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 1972లో వన్యప్రాణుల సంరక్షణచట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ





నేడు ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం

చట్టం ప్రకారం వన్యప్రాణుల వేట నిషేధం.ఈ చట్టం అమలులోకి వచ్చాక దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలో 441 వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు ఉండగా వీటిల్లో 28 టైగర్ జోన్స్‌ఉన్నాయి. అంతర్జాతీయంగా పులి చర్మానికి, గోళ్లకు ఎముకలకు విపరీతమైన డిమాండ్ ఉండటంతో వేటగాళ్ల చేతిలో చిరుతలు బలైపోతున్నాయి. స్వాతంత్య్రం వచ్చే నాటికి దేశవ్యాప్తంగా ఉన్న అడవుల్లో దాదాపు నలభై వేలకుపైగా ఉన్న పులులు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. కానీ 1972 నాటికే ఆ సంఖ్య మూడువేలకు పడిపోయిందంటే అప్పటి ప్రభుత్వాలు ఎంతటి నిర్లక్ష్య వైఖరి అవలంబించాయో స్పష్టంగా అర్థమవుతోంది. సాధారణంగా పులుల జనాభాను లెక్కించేందుకు ఇంతకుముందు పాదముద్రలను గుర్తించడం ఒక్కటే మార్గం. అవి సంచరించే ప్రాంతాల్లో రహస్య కెమెరాలను ఏర్పాటు చేసి వాటి పాదముద్రలను సేకరించేవారు. అయితే ఇది చాలా కష్టంతో కూడుకున్న పని. ఖచ్చితమైన లెక్కకు ఆస్కారం కూడా తక్కువే. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలిక్యూలర్ బయాలజీ (సీసీఎంబి) పులుల మలం ద్వారా వాటిని లెక్కించే పద్ధతిని ఆవిష్కరించింది. 20వశతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు లక్షపైచిలుకు పులులు ఉండేవి అని అంచనా. 2014 లెక్కల ప్రకారం ప్రపంచంలో 3891పులులు ఉండగా వాటిలో 2226 మనదేశంలోనేఉన్నాయి. భారత్‌లో 2011 లెక్కల ప్రకారం 1706, 2014ప్రకారం 2226 ఉండగా 2018 పులుల గణన ప్రకారం మనదేశంలో 2967 పులులున్నాయి. ప్రపంచంలో ఉన్నమొత్తం పులుల్లో 70 శాతం పైగా మనదేశంలోనే ఉన్నాయి.గడిచిన కొన్నేళ్లలో ఒక్క మధ్యప్రదేశ్‌లోనే 19 పులులు మృత్యువాతపడ్డాయి. మహారాష్ట్రలో 9, ఉత్తరాఖండ్‌లో 9 మృత్యువాతపడ్డాయి. 2016లో దేశవ్యాప్తంగా 74 పులులు మరణించినట్టు లెక్కలు చెబుతున్నాయి. 2006లో పులులను స్మగ్లర్ల బారి నుండి కాపాడటానికి టైగర్ టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేశారు. భారతదేశంలో పశ్చిమ కనుమలు, నల్లమల కొండలు,శేషాచలం కొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్య ప్రాంతం విభిన్న జంతుజీవ జాలానికి నిలయంగా ఉన్నాయి. దేశంలో అడవులు అన్యాక్రాంతమవుతున్నాయి. ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో బాసిల్లే అటవీ ప్రాంతాలు రానురాను కరుమరుగైపోతున్నాయి.వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణుల వేట యధేచ్ఛగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణారహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచి నీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకి, పట్టణాల్లోకి వస్తున్నాయి.ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ జంతు దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవేప్రధానం. మానవుడికి, జంతువులకు మధ్యఉన్న అవినాభావ సంబంధాన్ని ఈదినోత్సవం తెలియ చేస్తుంది. ఈ రోజున జంతు సంక్షేమ ప్రచారాలతోపాటు జంతు పరిరక్షక శిబిరాలను ప్రారంభించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ●

# చైనా, అమెరికాతో భారత్ దౌత్య సంబంధాలు!

డాక్టర్ కె.ఆసయ్య ఐఐఎస్


చైనా, అమెరికా దేశాల మధ్య ఇండియా క్లిష్టమైన పాత్రను ఎదుర్కొంటుంది. నేడు ప్రపంచ దేశాలన్ని కొవిడ్-19 అరిష్టం తరువాత పలు దేశాలు ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఇండియాలో కూడా కొవిడ్-19 వలన చనిపోయిన వారి సంఖ్య ప్రభుత్వ లెక్కల కంటే రెండింతలు ఉంటుంది. చనిపోయిన వారందరూ దేశ సంపదను సృష్టించే కార్మికులే. ఇదే అదనుగా తీసుకొని వ్లాదిమిర్ పుతిన్ తన 'ఐక్య రష్యా' సమస్యలతోపాటు నాటో దేశాల ఆధిపత్యాన్ని యూరేషియాలో తగ్గించాలని చైనా అండతో ఉక్రెయిన్ మీద దాడి చేయడం దానికి నాటో దేశాలకు సప్లయిలను నియంత్రించాలని నిర్ణయించి ఫిబ్రవరి 24 ,2022న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రకటించింది. అప్పటికే ఉక్రెయిన్ నాటో ఉత్తర అట్లాంటిక్ వ్యవస్థలో సభ్యత్వానికి దరఖాస్తు చేసింది. దానితో ఉక్రెయిన్‌ను అమెరికా పాశ్చాత్య, నాటో దేశాలు సమర్థించగా ఉక్రెయిన్ రష్యాను ధీటుగా ఎదుర్కొంది, ఎదుర్కొంటున్నది. ఈ రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచ దేశాలు అడ్డంగా రెండుగా చీలిపోయాయి. రష్యాను చైనా, ఉత్తరకొరియాలు మద్దతు తెలుపుతుండగా ఉక్రెయిన్‌కు అమెరికాతోపాటు నాటో, బ్రెక్జిట్ దేశాలు మద్దతునిస్తున్నాయి. ఇప్పటికే సంవత్సరం నుండి సాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం లక్ష బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఐరోపాలో 35 దేశాలు ప్రత్యక్షంగా ఈ యుద్ధం వలన నష్టాలను ఎదుర్కొంటున్నాయి. వాటిలో ముఖ్యంగా ఇంధనం కొరత, ఆహారపు కొరత, విద్యుత్ కొరత, వినియోగదారుల వస్తువుల కొరతలను ఎదుర్కొంటున్నాయి. ఉక్రెయిన్ ఐరోపా దేశాలకు గోధుమ ఎగుమతులు, విద్యుత్ అమ్మకాలు తగ్గిపోయాయి. ఈ స్థితిలో ఇండియా వ్యూహాత్మకమైన రష్యా సంబంధాలను కొనసాగిస్తూ చమురు దిగుమతులను గతంలో కంటే అధికంగా దిగుమతి చేసుకొంటూ చాలా సేఫ్ దౌత్యాన్ని నడుపుతుంది. ఈ పరిస్థితులను అదనుగా తీసుకొని ఇండియా, అమెరికాను సమర్థించుతూనే రష్యాతో స్నేహంనడుపుతున్నదని ఎంచి అమెరికా, ఇండియాల మధ్య పొరపచ్చలు తేవాలని చైనా ప్రయత్నించి విఫలయింది. అలాకాకుండా జిన్‌పింగ్ చైనా ఆధిపత్యాన్ని ఇండియా సరిహద్దులతో చాటుకోవాలని 2019 నుండి ప్రయత్నిస్తుంది. డొక్లామ్ సంఘటనలు, బి.ఆర్.ఓ నేపాల్ సరిహద్దు ప్రాంతంలో రవాణాకు రోడ్డు నిర్మించుట, టిబెట్ అధినేత దలైలామాకు ఇండియా ఆశ్రయం కల్పించడం ఇండియాలో సరిహద్దు రాష్ట్రం అయిన అరుణాచల్‌ప్రదేశ్‌లో యురేనియం నిల్వలు లభించడంతో వాటిపై కన్నువేసి అరుణాచల్‌ప్రదేశ్ కూడా చైనా భాగమని క్లెయిమ్ చేస్తూ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సందర్శనను కూడా తప్పుపట్టింది. బిజెపి ప్రభుత్వం 2019లో అధికారంలోకి రావడంతో చైనా, ఇండియా సరిహద్దులు 3,900 కిలోమీ వివాదాస్పదం చేసింది. ఇండియా, చైనా సైన్యం ప్రత్యక్ష ఘర్షణలకు పాల్పడగా ఇండియా సైన్యం 25 మంది చనిపోయారు. అప్పటి నుండి ఇండియా మైండ్ సెట్‌ను అమెరికాకు మద్దతు కాకుండా డైవర్ట్ చేసింది. అమెరికా ఇండియా, చైనా నుండి పూర్తి రక్షణ కల్పించడానికి క్వాడ్ ఒప్పందం, ఆసియా పసిఫిక్ దేశాల సమన్వయ సంఘాన్ని ఏర్పరిచింది. ఆ తరువాత సభ్యులను పెంచింది. అమెరికా అఫ్ఘానిస్థాన్‌ను వదలిపోతున్నప్పుడు అఫ్ఘాన్ అభివృద్ధి పథ కాలు, ప్రాజెక్టులు ఇండియాకు అప్పగించింది. దీంతో అమెరికా ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ఖండిస్తూ ఆర్థిక ఆంక్షలు విధిస్తే ఇండియా, అమెరికాకు మద్దతు తెలుపకుండా తటస్థ వైఖరి అవలంబించింది. పలుసార్లు ఇండియాను అమెరికా హెచ్చరించినా రష్యా నుండి ఆయిల్, పెట్రోలియం ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటూనే ఉంది. ఇది ఏకైక అగ్రరాజ్యాన్ని ధిక్కరించినట్లు అవుతుంది. గత సంవత్సరం పలు ప్రతిపాదనలు రష్యాను ఖండిస్తూ చేసిన ఇండియా మాత్రం ఒక్కసారే అమెరికాను సమర్థించింది. ఇది అవగాహనలేని దౌత్యం అవుతుంది. చైనా ఇండియాపై దాడిచేస్తే అమెరికా కాకుండా ఎవరు ఇండియాను ఆదుకుంటారు అనే మీమాంస విదేశాంగ విధానంలో తలెత్తుతుంది. ఏ విధంగా చూసినా రష్యా, ఉక్రెయిన్ యుద్ధసెగలు ఇండియాను కూడా తాకి ద్రవ్యోల్బణం రూపాయి విలువ తరుగుదల, ఉగ్రవాద దాడులు పెరుగుతాయి. కానీ ఎలాంటి పరిస్థితులను అయినా ఇండియా ఎదుర్కోగలదు. కనుక అమెరికా అగ్రరాజ్యానికి దగ్గరగా ఉంటూ తన స్థితి కాపాడుకోవాలే తప్ప వ్యతిరేక ధోరణులు అవలంబించరాదు. ఇండియా సరిహద్దులను కాపాడుకుంటూ అన్ని దేశాల మధ్య స్నేహ దౌత్యాన్ని నడపాలి. ●

# నేర ప్రవృత్తికి అడ్డుకట్ట వేయలేమా?



ఐ.ప్రసాదరావు

ఇటీవల కాలంలో హత్యలు, ఆత్మహత్యలు సమాజాన్ని వెంటాడుతున్న అతి ప్రధానమైన సమస్యలుగా మన ముందు కనపడుతున్నాయి. దీనికి ప్రధాన కారణాలుగా శారీరక మానసిక ఉద్రేకాలు, ఆర్థిక కుటుంబ కారణాలు అనిగ్రహించాలి. దీనికి తోడు సామాజిక మాధ్యమాలు, వివిధ వెబ్‌సైట్లు, మద్యం, మత్తుపదార్థాలు, చదువుతున్న హైస్కూల్ విద్యార్థుల స్థాయి నుంచి పండు ముదుసలి వరకు ఈ హత్యలు, ఆత్మహత్యలు పెరుగుతూ, ఈసమాజం ఎటుపోతోందో అనే ఆందోళన కలిగిస్తుంది. ప్రతి చిన్న విషయానికి ఆత్మహత్య చేసుకోవడం, చిన్నచిన్న ఉద్రేకాలకు హత్యలు చేసే సంస్కృతి పెరగడం వలన సమాజంలో నేర ప్రవృత్తి పరవళ్లు తొక్కుతోంది. ఇది అత్యంత ప్రమాదకరమైనదిగా ఆదిలోనే గుర్తించి నివారణా చర్యలు కుటుంబ స్థాయి తల్లిదండ్రుల నుంచి సమాజంలో ఉపాధ్యాయులు, మీడియా, స్వచ్ఛంద సంస్థలపైనా ఈ బాధ్యతను గుర్తెరగాలి. ముఖ్యంగా ప్రస్తుత సమాజంలో వైయిక్తిక కుటుంబాలు పెరగడం, తల్లిదండ్రులు తమ ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో మునిగిపోవడం వల్ల తమ పిల్లలకు సరైన మానసిక ఆరోగ్యం కల్పించకపోవడంతో పిల్లలు ఒంటరిగా ఉండటం, ఇతరులతో సావాసంచేయడంతో కొన్నిరుగ్మతలకు లోనవుతున్నారు. ముఖ్యంగా చెడు వ్యసనాలకు బానిస అవుతున్నారు.పిల్లలను ఆర్థికపరంగా మంచి స్థితిలో ఉంచడానికి చిన్నప్పుడు నుంచే చదువు పేరుతో హాస్టల్లో చేరిపించుటచే విద్యార్థి దశలోనే కుటుంబ సభ్యులకు దూరం ఉండటవలన శారీరక మానసిక అనారోగ్యాలకు గురవుతున్నారు. భవిష్యత్తులో ఏమైనా సమస్యలు వస్తే, ధైర్యంగా ఎదుర్కోవాలి అనే భావన అందరిలో రావడానికి బదులు, ఆత్మహత్య అనే పిరికితనం చర్యలకు పాల్పడుతున్నారు. మరికొందరు హింస, పోర్న్‌సైట్లు, మాధ్యమాల్లో సంచరిస్తూ అనేక హత్యలు చేస్తున్నారు. తనకు కావలసిన రీతిలో ఏదైనా లభ్యం కాకపోతే ఎంతటికైనా దిగజారే స్థితిలోకి వెళుతున్నారు. యాసిడ్ దాడులు, చివరికి శరీర భాగాలను ముక్కలు ముక్కలుగా కట్ చేసే భయంకరమైన పరిస్థితిలో ఉంటూ, నరకాసురులు వలే మగవారు ఆడవారు కూడా తయారు అవుతూ ఉండటం అత్యంత భయంకరమైన నిజాలు. ఇటీవల అనేక నేర దర్యాప్తు సంఘటనలలో ఇటువంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా అక్రమ సంబంధాలు, వివాహేతర సంబంధాలు పెచ్చుమీరుతున్నాయి. సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన నేటి తరుణంలో ఈ అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా విరాజిల్లుతోంది. దీనికి తోడు టి.వి సీరియల్స్, వివిధషోలు అనేక కుటుంబాలు, వ్యక్తుల మీద తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ప్రతీ అంశంలో మంచి చెడులు ఉంటాయి. దానిలో మంచి తీసుకుని ముందుకు సాగాలి. కానీ నేడు చెడుఅంశాలతో ముందుకు సాగుతున్నారు.ఇది ప్రమాదకరం. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను పెంచడం పట్ల ఎక్కువ శ్రద్ధవహించాలి. వారి అలవాట్లు, స్నేహాలు,వాళ్లుచూసే వెబ్‌సైట్ల మీద దృష్టి సారించాలి. రైతులు, డాక్టర్లు ఇతర అనేక



రంగాల వారు కూడా ఇటీవల కాలంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆర్థిక, కుటుంబ కారణాల వలన ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా సమాజంలో ఫాల్స్ ప్రిస్టేజ్ అనే జాడ్యం ప్రభలిపోతున్నది. జీవితం అంటే విలాసవంతమైన సౌకర్యాలు, కారులు,బంగళాలు అనే విపరీతమైన క్రేజీ చాలామందిలో ఉద్భవించింది. దీంతో ఆర్థికపరమైన అంశాలకు ప్రాధాన్యం ఇచ్చే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో అనేక అవినీతి,అక్రమ సంపాదనకు దారిలో ప్రయాణం చేయడం జరుగుతుంది. తాజాగా అదానీ బండారం బట్టబయలు అయింది.ఇక మనదేశంలో ఎక్కువ మంది రైతులు గత దశాబ్దాలుగా వ్యవసాయ రంగంలో గిట్టుబాటు ధర లేక, ప్రభుత్వాల నుంచి సరైన భరోసాలేక, ప్రకృతి వైపరీత్యాలు వలన ప్రతీ సంవత్సరం అనేక వేలమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దేశానికి వెన్నెముక రైతులు అని చెప్పే ప్రభుత్వాలు వారికి సరైన అండదండలు కల్పించడం లేదు. ఇక కౌలు రైతుల పరిస్థితి అయితే మరీ అధ్వాన్నంగా తయారైంది. కల్తీ విత్తనాలు ఎరువులు, పురుగు మందులు వంటివి రైతులను నిట్టనిలువునా ప్రతీసారి ముంచేస్తున్నాయి. ఇక దేశంలో రాష్ట్రంలో వైద్య కళాశాలలలో, ఆస్పత్రిలో చాలినంత మంది వైద్యులు, ఇతర సిబ్బంది లేకపోవడంతో ఉన్నవారిపై ఎక్కువ ఒత్తిడి పెరుగుతుంది. చదువుకుంటున్న మెడికోలతోనే వైద్యం అందించేందుకు ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా కరోనా కాలంలో మనం చూశాం.ఇక ఆస్పత్రిలో, వైద్యకళాశాలలలో తగినన్ని బోధన సిబ్బంది లేకపోవడం, మౌలిక సదుపాయాలు లేకపోవడం గమనార్హం. అలాగే ఇటీవల విద్యారంగంలో కూడా ఉపాధ్యాయులు, ప్రధాన ఉపాధ్యాయులపై మానసిక ఒత్తిడి పెరుగుతుంది. దీంతో కూడా కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అలాగే సామాజిక అసమానతల వల్ల కుల,మత, జాతి, లింగ ప్రాంతీయ అసమానతల వల్ల ఆత్మహత్యలు, నేరప్రవృత్తి పెరగడానికి కారణం అవుతున్నది. మహిళల్లో పోషకాహారలోపం, శారీరక మానసిక అనారోగ్యాలు కూడా ఆత్మహత్యలకు కారణం అవుతుంది. ఇలా సమాజంలో ఉన్న అన్నిరంగాల్లో, వర్గాల్లో ఈహత్యలు, ఆత్మహత్యలు నేర ప్రవృత్తి పరవళ్లు తొక్కుతోంది. దీనికి ఇకనైనా చెక్ పెట్టాలి. ముఖ్యంగా కుటుంబస్థాయి నుంచి చర్యలు చేపట్టాలి. ప్రభుత్వాలు, విద్యావైద్య రంగాలకు ప్రాధాన్యత కల్పించాలి. ఉచితాలు కంటే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రతీ వ్యక్తి ఈ సమాజంలో ఉన్నతంగా జీవించాలి అంటే భారత రాజ్యాంగం ఆశయాలకు అనుగుణంగా ప్రజాస్వామ్య మౌలిక సామ్యవాద విధానాలకు అనుగుణంగా పరిపాలన అందించాలి. విద్వేష ప్రసంగాలు,సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు కట్టడి చేయాలి. శారీరక మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి. దేశానికి స్వాతంత్య్రం వచ్చి డెబ్బైఐదు సంవత్సరాలు పూర్తి అయితే నేటికీ అందరికీ విద్య,వైద్యం అందని ద్రాక్షగా ఉన్నది. సమాజంలో అనేక అసమానతలు మనవెంటే ప్రయాణం చేస్తున్నాయి. ఇకనైనా విడనాడాలి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీ పెరుగుతున్నాయి. అని, జిడిపి, జిఎస్టీ పెరుగుతున్నాయి అని ప్రపంచంలోనే అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపుదిద్దుకుంది అని అనేక అంతర్జాతీయ సంస్థలకు అధ్యక్ష బాధ్యతలు వహిస్తున్నదని సంబరపడుతున్న నేపథ్యంలో వాస్తవంగా భారత ప్రజల ఆర్థిక, సామాజిక, ఆరోగ్య పరిస్థితులు ఎలాఉన్నాయో ఆత్మపరిశీలన చేసుకోవాలి.నేటికీ మూడు పూటలా తిండిలేని స్థితిలో అనేక మంది ఉన్నారు.కనీసం అందరికీ మంచినీటి సరఫరా చేసే స్థితిలో నేటికీ అనేక రాష్ట్రాల్లో లేవు. పేర్లు మార్చడం ద్వారా భారత్ రూపురేఖలు మారవు అని పాలకులు గ్రహించాలి. ప్రజల ఆర్థిక సామాజిక పరిస్థితులు మారితేనే ఆత్మహత్యలు ఆగుతాయి. అభివృద్ధి సాధ్యమని గమనించాలి.ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో సంచరిస్తున్న యువత, పిల్లలు తమ బాల్యాన్ని విజ్ఞాన సముపార్జనకు, నూతన ఆవిష్కరణలకు, క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకు మార్గాలు అన్వేషించాలి. ఒలింపిక్ పతకాలు, నోబెల్ బహుమతులు అందుకునే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. నైతిక, కుటుంబ, మానవతా విలువలు పాటించాలి. ●

# చైనాపై ఒత్తిడి తెచ్చేలా రంగం సిద్ధం చేస్తున్న అమెరికా!

**వాషింగ్టన్, మార్చి 2:** ఉక్రెయిన్ యుద్ధం విషయంలో రష్యాకు సాయాన్ని అందిస్తే చైనాపై ఆంక్షలు విధించడానికి అమెరికా రెడీ అవుతోంది. ఈ విషయమై ముఖనంగా జీ7 సముహంలోని దేశాల మద్దతు తీసుకోవాలని యోచిస్తున్నట్లు సమాచారం. అయితే అమెరికా ఏవిధమైన ఆంక్షలు విధించాలనుకుంటుందనేది స్పష్టం కాలేదు. వాస్తవానికి ఇటీవలే వాషింగ్టన్ దాని మిత్ర దేశాలు రష్యాకు ఆయుధాలు అందించడానికి చైనా యత్నిస్తున్నట్లు ఆరోపణలు చేసింది. అయితే ఈ వ్యాక్యలను చైనా తీవ్రంగా ఖండించింది. అలాగే ఈ విషయమై అమెరికా ఎలాంటి ఆధారాలను చూపలేదు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో జరిగిన సమావేశంతో పాటు యుఎస్ విదేశాంగ కార్యదర్శి బ్లింకెన్, చైనా అగ్ర దౌత్యవేత్త వాంగ్ ఈ మధ్య జరిగిన వ్యక్తిగత సమావేశంలో కూడా వారు చైనాను నేరుగానే హెచ్చరించారు. రష్యాకు చైనా మద్దతును కట్టడి చేసేలా బైడెన్ పరిపాలన యంత్రాంగం ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌తో సహా, దౌత్య స్థాయిలో చర్యలు తీసుకునేలా రంగం సిద్ధం చేసింది. దీన్ని యేడాది క్రితమే అమలు చేసిందని, రష్యాపై ఆంక్షలకు మద్దతు ఇచ్చిన దేశాల సముహంతో బీజింగ్‌పై తగిన చర్యలు తీసుకోవాలని అనుకున్నట్లు సమాచారం. రష్యాకు సాధ్యమైన సైనిక సహాయాన్ని అందించడం గురించి పరిగణలోకి తీసుకుంటే చైనా గురించి వస్తున్న వాదనలను తక్కువ దేశాలే సమర్థిస్తున్నాయి. యుఎస్ మిత్ర దేశాలకు సంబంధించినంత వరకు చైనా కచ్చితంగా సాయం చేసే అవకాశం ఉందంటూ పలు కారణాలను చెబుతున్నాయి. గతేడాది ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై దాడికి కొద్ది క్షణాల ముందు రష్యాతో పరిమితులు లేని భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ ప్రకటనే చైనాపై అనుమానాలు వ్యక్తమయ్యేందుకు దారితీసింది. అదీకాకుండా జీ7 ఫ్రంట్‌లో ఈ విషయమే చర్చించి చైనాపై వివరణాత్మక చర్యలు తీసుకునేలా దృష్టిసారించాలని చూస్తోంది యుఎస్. రష్యాకి యుద్ధ సామాగ్రి తక్కువగా ఉండడంతో చైనా నుంచి ఆయుధ సరఫరా రష్యాకి అనుకూలంగా మారుతుందని ఉక్రెయిన్ మద్దతుదారులు భయపడుతున్నారు. అయితే ఫిబ్రవరి 24 జీ7 ప్రకటనలో ఉక్రెయిన్‌పై దాడి జరిగి యేడాది పూర్తి అయిన సందర్భంగా రష్యా యుద్ధానికి అవసరమైన వస్తుపరమైన సాయాన్ని అందించకూడదు.

లేదంటే దీనికి తగిన భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని పిలుపునిచ్చింది వాషింగ్టన్. అంతేకాకుండా చైనా పేరుని ప్రస్తావించకుండానే రష్యా ఆంక్షల నుంచి తప్పించుకునేలా సహాయపడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు కంపెనీలపై యుఎస్ జరిమానాలు విధించిది. చైనాపై ఆంక్షలు విధించడంలో అమెరికాకు ప్రధాన ఆర్థిక వ్యవస్థలైన ఐరోపా, ఆసియాలనే ఏకతాటిపై తీసుకురావడం పెను సవాలుగా ఉంది. ఎందుకంటే జర్మనీ నుంచి దక్షిణ కొరియా వరకు ఉన్న అమెరికా మిత్ర దేశాలు చైనాను దూరం పెట్టేందుకు వెనుకంజ వేస్తున్నాయి.

# ప్రపంచ స్థాయి సంస్థల వైఫల్యానికి సంక్షోభాలే నిదర్శనం ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 2:** ప్రపంచస్థాయి సంస్థలు లేదా వేదికలు వైఫల్యం చెందాయనడానికి ఇటీవలి పరిణామాలే నిదర్శనమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. దీని ప్రతికూల ప్రభావం అభివృద్ధి చెందుతున్న దేశాలపై పడుతోందని అంతా అంగీకరించాలన్నారు. భారత్ అధ్యక్ష హోదాలో ఢిల్లీలో జీ20 దేశాల విదేశాంగమత్రుల సమావేశం జరుగుతోంది. ఈ సదస్సునుద్దేశించి గురువారం నరేంద్ర మోడీ ప్రసంగించారు. దక్షిణాది దేశాల తరపున గళం వినిపించేందుకు భారత్ ప్రయత్నిస్తోందన్నారు. ప్రపంచ దేశాల మధ్య తీవ్రస్థాయి విభజన ఉన్న సమయంలో మనం ఈ సమావేశంలో పాల్గొన్నాం. ఆర్థిక సంక్షోభం, పర్యావరణ మార్పులు, మహమ్మారి, ఉగ్రవాదంతో ఎదురైన పరిస్థితులతో ప్రపంచ స్థాయి సంస్థల వైఫల్యాన్ని స్పష్టంగా వెల్లడిస్తున్నాయి. సంవత్సరాల తరబడి సాధించిన పురోగతి తర్వాత, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో మనం వెనక్కి వెళ్లే ప్రమాదముంది. తమ ప్రజలకు ఆహార, ఇంధన, భద్రతపై భరోసా కల్పించే క్రమంలో అభివద్ధి చెందుతున్న దేశాలకు అప్పులు పోగుపడుతున్నాయి. గ్లోబల్ వార్మిగంగ్‌కు కారణమవుతోన్న ధనిక దేశాల ల్ల ఈ దేశాలపై పెను ప్రభావం పడుతోంది. అందుకే భారత్‌కు లభించిన జీ20 అధ్యక్ష బాధ్యతలతో దక్షిణాది దేశాల తరపున గళం వినిపించేందుకు ప్రయత్నిస్తున్నాం అని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. తన చర్యలతో ప్రభావితమైన దేశాల మాట వినికుండా ఏ దేశమూ లీడర్‌గా ప్రకటించుకోలేదన్నారు. మనల్ని విడదీసే వాటిపైనే కాకుండా ఏకం చేసేవాటిపైనే మనం దృష్టిపెట్టాలని హితవు పలికారు. వృద్ధి, అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం, ఆహార, ఇంధన ఆహార భద్రత సవాళ్లను తగ్గించడానికి ప్రపంచ జీ20వైపు చూస్తోందన్నారు. రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో జరుగుతోన్న జీ20 విదేశాంగ మంత్రుల సమావేశంలో ఈ గ్రూప్ దేశాలతో పాటు మరికొన్ని మిత్రదేశాలను భారత్ ఆహ్వానించింది. ఇక్కడ ఉక్రెయిన్ అంశమే కీలకంగా మారనున్నట్లు తెలుస్తోంది.

# ముంబైలో వాయు కాలుష్యం ఊపిరాడక ఉక్కిరిబిక్కిరవుతున్న జనం



**ముంబై, మార్చి 2:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో జనాలకు ఇప్పుడు ఊపిరాడటం లేదు. గాలి కాలుష్యం ఊహించనంత స్థాయికి చేరుకోవడంతో జనాలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గత మూడు నెలలుగా కాలుష్యం క్రమంగా పెరుగుతున్నా, గాలి నాణ్యత తగ్గుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో అది కాస్తా పతాకస్థాయికి చేరిపోయింది. ముంబైలో గాలి నాణ్యత ఎన్నడూ లేనంత దారుణ స్థాయికి పడిపోవడంతో జనం తీవ్ర శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ముంబై నగరంలో ఇప్పుడు జనం జలుబు, తలనొప్పి, గొంతు ఇన్ఫెక్షన్, పొడి దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. మానవ ఆరోగ్యంపై ఈ సమస్యలు దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతాయని డాక్టర్లు చెబుతున్నారు. తాజా పరిణామాలతో ఆస్పత్రులకు జనం క్యూ కడుతున్నారు. శ్వాస సమస్యలతో ఆస్పత్రులకు వచ్చే రోగుల సంఖ్య గత వారం రోజుల్లోనే రెట్టింపైంది. వాస్తవానికి చలికాలంలో దేశంలోని ఉత్తరాది నగరాల్లో ధూళి, పొగ పెరుగుతుంది. ఇప్పుడు నిర్మాణాలు, బహుళ అంతస్తుల ప్రాజెక్టులు ముంబై నగరంలో పారిశ్రామిక కాలుష్యానికి తోడయ్యాయి. ముంబైలోని ఆస్పత్రుల్లో ప్రస్తుతం దాదాపు 25-30శాతం మంది రోగులు తీవ్రమైన శ్వాసకోశ వ్యాధుల కారణంగా ఆసుపత్రుల ఐసియూల్లోనే ఉన్నారు. రెండేళ్ల క్రితం కరోనాతో తీవ్రంగా ఇబ్బందిపడిన నగరాల్లో ముంబై కూడా ఒకటి. ఆ తర్వాత ఈ స్థాయిలో జనం శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతుండడం ఇదే ప్రథమంగా చెబుతున్నారు.



# బెంగాల్‌లో అడెనోవైరస్‌తో ఏడుగురు చిన్నారుల మృతి?

## మరణాలకు కారణం వైరసేనా నిర్ధారించాల్సిందన్న ప్రభుత్వం

**కోల్‌కతా, మార్చి 2:** పశ్చిమబెంగాల్‌ను కొద్ది రోజులుగా అడెనోవైరస్ వణికిస్తోంది. వైరస్ కారణంగా రెండేళ్లలోపు చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారు. గత 24 గంటల్లో అడెనోవైరస్ వల్ల ఏడుగురు చిన్నారులు చనిపోయినట్లు భావిస్తున్నారు. అయితే, బెంగాల్ ప్రభుత్వం మాత్రం గురువారం చేసిన ప్రకటనలో ఆ మరణాల్ని అడెనోవైరస్ వల్ల అని స్పష్టం చేయకుండా..తీవ్ర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల(ఎఆర్ఐ) వల్ల అని పేర్కొన్నది. రాష్ట్రంలో ఇప్పటివరకు అలాంటి మరణాలు 12 నమోదయ్యాయని తెలిపింది. వారిలో 8మందికి ఇతర సమస్యలున్నాయని పేర్కొంది. మృతిచెందిన ఏడుగురిలో ఐదుగురు కోల్‌కతాలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కాగా, మిగతా ఇద్దరు బంకూరా సమ్మిలాని మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో అని పేర్కొంది. అడెనోవైరస్ లక్షణాలుగా అనుమానమున్న కేసుల విషయంలో శాంపిళ్లను పరీక్షల కోసం పంపామని, ఫలితాలు రావాల్సి ఉన్నదని తెలిపింది. ఈ సీజన్‌లో ఎఆర్ఐ కేసులు సాధారణమేనని తెలిపింది.

వైరస్ మహమ్మారికి సంబంధించిన ఆధారాలేమీ లేవని అంటోంది. అడెనోవైరస్ కేసులు తమ రాష్ట్రంలో ఇప్పటికే తగ్గుముఖం పట్టాయని తెలిపింది.

గత నెలరోజులుగా 5213 ఎఆర్ఐ కేసులు నమోదయ్యాయని పేర్కొంది. పరిస్థితిని ఎదుర్కొనేందుకు రాష్ట్రంలోని 121 ఆస్పత్రుల్లో 5000 పడకలు, 600మంది పిల్లల వైద్యులను అందుబాటులో ఉంచామని తెలిపింది. అడెనోవైరస్ బారిన పిల్లలకు జలుబుతోపాటు ఊపిరితిత్తుల సమస్య, కడుపులో మంట ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# సత్యమే గెలుస్తుంది: అదానీ



**ముంబై, మార్చి 2:** అదానీ గ్రూపు, హిండెన్‌బర్గ్ వివాదంలో సుప్రీంకోర్టు తాజా ఆదేశాలపై అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ స్పందించారు. సమయానుకూలంగా నిజాలు నిగ్గుతేలతాయని, సత్యమే గెలుస్తుంది అంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా సుప్రీం నిర్ణయాన్ని స్వాగతించారు. హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో అదానీ గ్రూప్‌పై దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీం గురువారం కీలక ఆదేశాలు జారీచేసింది. అదానీ గ్రూప్ సెక్యూరిటీస్ చట్టాన్ని ఉల్లంఘించి, సంబంధిత లావాదేవీలను బహిర్గతం చేయడంలో విఫలమైతే దర్యాప్తు చేయాలని సెబీని ఆదేశించింది. రెండు నెలల్లో నివేదిక సమర్పించాలని కూడా రెగ్యులేటరీ బాడీని కూడా కోర్టు ఆదేశించింది. అలాగే ఆరుగురు నిపుణులతో ఒక కమిటీని కూడా నియమించిన సంగతి విదితమే. కాగా అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ చేసిన ఆరోపణలన్నింటినీ ఇప్పటికే అదానీ కొట్టిపారేశారు. హిండెన్‌బర్గ్ నివేదికను ఖండిస్తూ అదానీ గతంలోనే గ్రూపు సమూహం 413 పేజీల ప్రతిస్పందనను కూడా విడుదలచేసింది. హిండెన్ బర్గ్, వ్యవస్థాపకుడు నాథన్ ఆండర్సన్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టాలని సెబీకి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ సీనియర్ న్యాయవాది మనోహర్ లాల్ శర్మ ఒక పిటిషన్‌ను దాఖలు చేశారు. హిండెన్ బర్గ్ నివేదికపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని కమిటీ విచారణ జరిపి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ మరో పిటిషన్‌లో కోరారు. దీంతోపాటు అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరగాలని కోరుతూ కాంగ్రెస్ నాయకురాలు జయ ఠాకూర్, ఒక సామాజిక కార్యకర్త కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు.

# కాంగ్రెస్‌తో కూడిన ఉమ్మడి కూటమి ద్వారానే బిజెపిని ఓడించగలమన్న స్టాలిన్

## సమర్థించిన కాంగ్రెస్ ఎంపి కార్తీచిదంబరం

**చెన్నై, మార్చి 2 :** కాంగ్రెస్‌తో కూడిన ఉమ్మడి కూటమి ద్వారానే 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించడం సాధ్యమన్న డిఎంకె స్టాలిన్ ప్రతిపాదనను కాంగ్రెస్ లోక్‌సభ సభ్యుడు కార్తీ చిదంబరం సమర్థించారు. బిజెపి కొద్దిమంది ధనవంతుల కోసం పని చేస్తున్న పార్టీగా కార్తీ విమర్శించారు. రాహుల్‌గాంధీ నేతృత్వంలో నిర్వహించిన భారత్‌జోడో యాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీ జనబాహుళ్యాన్ని చేరుకోగలిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయాలు దేశంలోని అందరి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. బుధవారం తన 70వ జన్మ దినోత్సవం సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ..కాంగ్రెస్‌లేని కూటమి సరైంది కాదని స్పష్టం చేశారు. దానిని సమర్థిస్తూ కార్తీ చిదంబరం గురువారం ఈ ప్రకటన చేయడం గమనార్హం. స్టాలిన్ జన్మదినోత్సవానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఃలేశ్‌యాదవ్, బీహార్ ఉపముఖ్యమంత్రి, ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్ హాజరయ్యారు. కాగా, తెలుగు రాష్ట్రాల సిఎంలు కెసిఆర్, వైఎస్ జగన్‌కు స్టాలిన్ ఆహ్వానాలు పంపకపోవడం గమనార్హం. తన పుట్టినరోజు సందర్భంగా దేశ రాజకీయాలపై స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీ అధికారం చేపట్టాలన్నదానికన్నా, బిజెపిని అధికారంలోకి రాకుండా ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా పని చేయాలని స్టాలిన్ సూచించారు. ఆయా రాష్ట్రాల్లో రాజకీయ విభేదాలు ఉన్నా..జాతీయస్థాయిలో కలిసి పని చేయాలని ప్రతిపాదించారు. కాంగ్రెస్‌లేని థర్డ్ ఫ్రంట్ ప్రతిపాదన సరైంది కాదన్నారు. అదే వేదికపై ఖర్గే కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాల ప్రధాని అభ్యర్థి ఎవరనేది ప్రస్తుతం ఓ అంశం కాదని, దానిని పక్కన పెట్టాలని ఖర్గే సూచించారు. ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా పోరాడాలన్నదే తమ పార్టీ అభిమతమని ఆయన స్పష్టం చేశారు.



# హాథ్రస్ సామూహిక అత్యాచారంపై కోర్టు తీర్పు

## దోషిగా ప్రధాన నిందితుడు, నిర్దోషులుగా మిగతా ముగ్గురు

## హైకోర్టులో సవాల్ చేస్తామన్న బాధితురాలి కుటుంబం

**లక్నో, మార్చి 2 :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాథ్రస్ సామూహిక అత్యాచారం, హత్య కేసులో స్థానిక ఎస్‌సి,ఎస్‌టి కోర్టు గురువారం తీర్పు వెల్లడించింది. ప్రధాన నిందితుడు సందీప్‌ను దోషిగా తేల్చిన కోర్టు..మిగతా ముగ్గురు నిందితులైన రవి, లవ్‌కుశ్, రాములను నిర్దోషులుగా ప్రకటించింది. సందీప్‌కు శిక్ష ఖరారు చేయాల్సి ఉంది. మరోవైపు ఈ తీర్పు పట్ల బాధితురాలి కుటుంబం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ తీర్పును హైకోర్టులో సవాల్ చేయనున్నట్లు తెలిపింది. 2020, సెప్టెంబర్ 14న నలుగురు నిందితులు 19 యేళ్ల ఎస్‌సి యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడి, ఆమెను తీవ్రంగా హింసి ంచినట్లు ఆరోపణ లొచ్చాయి. తీవ్రంగా గాయపడిన బాధితురాలిని ఢిల్లీలోని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తుండగా సెప్టెంబర్ 29న ప్రాణాలిడిచింది. ఆ తర్వాత యుపి పోలీసులు వ్యవహరించిన తీరుపైనా దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తమైంది. కుటుంబసభ్యులను ఇంట్లో బంధించి అర్ధరాత్రి ఆమె మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించడంపై విమర్శలు వెల్లువెత్తాయి. యుపిలోని బిజెపి ప్రభుత్వంపై దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనలు ఒత్తిడి పెంచడంతో ఈ కేసును సిబిఐకి అప్పగించింది. దర్యాప్తు జరిపిన సిబిఐ నలుగురు నిందితులపై అత్యాచారం, హత్య అభియోగాలతో చార్జ్‌షీట్ దాఖలు చేసింది.

# బ్లాక్ మార్కెట్‌లో యూరియా

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** ఈ యాసంగి సీజనులో యూరియా కొరత రైతులకు పెద్ద సమస్యగా మారింది. యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. గంటల తరబడి బారులుతీరుతున్నా అందని పరిస్థితి నెలకొంది. పంటలకు సరిపడా యూరియాను అధికారులు సరఫరా చేయడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వరి సాగు చేసిన రైతుకలు అధిక మోతాదులో యూరియా అత్యవసరం కానుంది. ఇప్పటికే ఒకసారి వరి కలుపు తీసి పంటలకు ఎరువు వేశారు. ప్రస్తుతం పంట చిరు పొట్టదశలో ఉండటంతో మరోసారి వేయాల్సి ఉంటుంది. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, పురుగు మందల దుకాణాల్లో రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఇతర పురుగుల మందులు అంటగడుతున్నారు. అంతేకాకుండా యూరియాలో నాణ్యత ఉండటం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని కరీంనగర్ జిల్లాలోని పలువురు సర్పంచ్‌లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం విశేషం. రాష్ట్రంలోని నల్లగొండ, ఖమ్మం, వరంగల్, సూర్యాపేట, నిజామాబాద్, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు పక్షం రోజులుగా యూరియా దొరకక రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. యాసంగికి అవసరమైన యూరియా కోటాకు సంబంధించి ఇప్పటి వరకూ సగం ఎరువు కూడా రైతులకు సరఫరా చేయలేదనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. కొన్ని చోట్ల యూరియాకు కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్‌ల్లో అధిక ధరలకు అమ్ముతున్నట్లు సమాచారం. మరికొన్ని చోట్ల రైతులకు అవసరం లేని రసాయన, కలుపు మందులను కొనుగోలు చేస్తేనే యూరియా సరఫరా చేస్తామని ఆంక్షలు విధిస్తుండటంతో అన్నదాతలకు భారంగా పరిణమించింది. ఖమ్మం తదితర జిల్లాల్లో 20-20-0 ఎరువులు తీసుకుంటేనే యూరియా ఇస్తామని రైతులకు అవసరం లేకున్నా వాటిని బలవంతంగా అంటగడుతున్నట్లు బహిరంగ విమర్శలు ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా బీర్కూర్ మండలంలోని ప్రతీ గ్రామంలోనూ యూరియా కొరత ఉంది. యూరియా కోసం వస్తే పురుగు మందులు తీసుకుంటేనే ఇస్తామని చెప్పడంతో రైతులు వాగ్వాదానికి దిగి నిలదీశారు. 45 కిలోల బస్తా యూరియా కావాలంటే అదనంగా 1,700 రూపాయల పొటాష్, 700 రూపాయల ఆర్గానిక్ పొటాష్, 600 రూపాయల క్లోరిఫైరిపాస్ పురుగుల మందులను తమకు బలవంతంగా అంటగడుతున్నారని రైతులు వాపోతున్నారు. అలాగే వాస్తంగా యూరియా బస్తాను 266.50 రూపాయలకు విక్రయిం చాల్సి ఉండగా, 330 రూపాయలకు పైగా విక్రయిస్తున్నట్లు పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రవాణా చార్జీలు, హమాలీ ఇతర ఖర్చుల పేరుతో కొందరు డీలర్లు భారీగా దండు కుంటు న్నారు. ఎకరానికి మూడు బస్తాల యూరియా అవసరం ఉండగా, చిన్న రైతుల మీద 200 రూపాయల వరకూ అదనపు భారం పడుతోంది. మరోపక్క సాధారణంగా రాష్ట్రానికి కాకినాడ, విశాఖపట్నం, కృష్ణపట్నం పోర్టుల నుండి రైల్వే వ్యాగన్ల ద్వారా యూరియా వస్తోంది.

> అన్నదాతకు ఎరువుల కష్టాలు
> డిమాండ్‌కు సరిపడా సరఫరా నిల్
> బారులు తీరుతున్న రైతులు

# కర్ణాటక హోంమంత్రి కాన్వాయ్‌లోని వాహనం ఢీకొని ఒకరి మృతి





**బెంగళూర్, మార్చి 2:** కర్నాటకలో ఆ రాష్ట్ర హోంమంత్రి అరగ జ్ఞానేంద్ర కాన్వాయ్‌తో పాటు వెళ్తున్న ఓ వాహనం ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి మృతి చెందారు. హాసన్‌జిల్లాలోని గండాసి గ్రామం వద్ద జరిగిన ఈ ఘటన వివాదాస్పదంగా మారింది. ఈ ప్రమాదంలో రమేశ్(45) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడగా, హోంమంత్రి పట్టించుకోకుండా వెళ్లారన్న విమర్శలొస్తున్నాయి. గాయపడిన బాధితుడిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పోలీసులు చేర్చారు. అయితే, ఆయన అప్పటికే మృతి చెందారని వైద్యులు వెల్లడించారు. ఘటన గురించి స్థానిక పోలీసులు హోంమంత్రికి వెంటనే తెలియజేయలేదని జిల్లా ఎస్‌పి హరిరామ్ శంకర్‌వివరణ ఇచ్చారు. ఆ సమయంలో మంత్రి వాహనం ఘటన జరిగిన ప్రాంతానికి 300 మీటర్ల దూరంలో ఉన్నదని ఆయన పేర్కొ న్నారు. ఘటనపై స్థానిక పోలీసులు స్పందించి చర్యలు తీసుకున్నారని ఎస్‌పి తెలిపారు. హోంమంత్రి చామరాజనగర్ జిల్లాలోని మాలే మహాదేశ్వరబెట్ట అనే పట్టణం నుంచి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగిందని చెబుతున్నారు. అయితే, బైక్‌ను ఢీకొట్టిన వాహనం ప్రధాన కాన్వాయ్‌కి చెందింది కాదని, వెనకాల వచ్చిన స్థానిక పోలీస్ వాహనమని హోంమంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో వివరణ ఇచ్చింది.

# ఎపిలో పలు రైళ్ల నిర్వహణకు అంతరాయం విజయవాడ-గూడూరు ట్రిప్లింగ్ రైలు మార్గం పనులతో పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, మార్చి 2 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ పరిధిలోని క్రిష్ణా కెనాల్-గూడూరు గ్రాండ్ ట్రంక్‌ప్రధాన రైలు మార్గంలోని 288 కిలోమీటర్లను రూ.3,549 కోట్ల రూపాయల వ్యయంతో జరుగుతున్న ట్రిప్లింగ్ రైలు మార్గం పనుల నేపథ్యంలో ఈ మార్గంలో తిరిగేపలు రైళ్లను రద్దు చేయడంతో చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. అలాగే మరికొన్ని రైళ్లను వివిధ ప్రాంతాల మీదుగా దారిమళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**రద్దు చేసిన రైళ్లు :** ఈ నెల 03 నుంచి 06 వరకు విజయవాడ నుంచి గూడూరుల మధ్య తిరిగే నెంబర్ 12744 డైలీ ఎక్స్‌ప్రెస్‌రైలును నేటి (ఈ నెల 03 ) నుంచి 6 వరకు రద్దు చేశారు. అలాగే గూడూరు నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 12743 డైలీ ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 04 నుంచి 07 వరకు, ఖాజీ పేట నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07091 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 07న, తిరుపతి నుంచి ఖాజీపేట వెళ్లే నెంబర్ 07092 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 08న , అలాగే వారంలో ఐదు రోజులపాటు చెన్నై-బిట్రగుంట-చెన్నైల మధ్య తిరిగే నెంబర్ 17238/37 ఎక్స్‌ప్రెస్‌ను, సుళ్లురుపేట-నెల్లూరు-సూళ్లూరుపేటల మధ్య ప్రతిరోజు తిరిగే నెంబర్06745/46, 06747/48, 06751 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులతోపాటు గూడూరు-సుళ్లూరు పేటల మధ్య తిరిగే నెంబర్ 06750 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 04 నుంచి 12 వరకు రద్దు చేశారు. అలాగే విజయవాడ నుంచి గూడూరు వెళ్లే నెంబర్ 17260 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 04 నుంచి 07 వరకు, గూడూరు నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17259 ఎక్స్‌ప్రెస్ రైలును ఈనెల 04 నుంచి 06 వరకు రద్దు చేశారు.

**పాక్షికంగా రద్దుచేసిన రైళ్లు :** విజయవాడ-చెన్నై-విజయవాడలమధ్య తిరిగే నెంబర్ 12711/12 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 04 నుంచి 06 వరకు నెల్లూరు-చెన్నై-నెల్లూరుల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. విజయవాడ-గూడూరుల మధ్య తిరిగే నెంబర్ 07500 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 04 నుంచి 12 వరకు, గూడూరు-విజయవాడల మధ్య తిరిగే నెంబర్07458 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈనెల 05 నుంచి 13 వరకు బిట్రగుంట-గూడూరు-బట్రగుంటల మధ్య పాక్షికంగా రద్దు చేశ్వారు.

**దారిమళ్లించిన రైళ్లు :** యశ్వంతపూర్-ఐసిఓడి పిసిటి-యశ్వంతపూర్‌ల మధ్య తిరిగే నెంబర్00629/30 పార్సిల్ కార్గో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 04, 07, 11 తేదీల్లో, ఈ నెల 05, 08 తేదీల్లో బెంగుళూరు-ఓక్లా సబ్జి నుంచి-బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్00637/38 పార్సిల్‌కార్గో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ధర్మవరం, గుంతకల్లు, రాయచూరు, గద్వాల, కాచిగూడ మౌలాలి జి క్యాబిన్, ఖాజీపేట మీదుగా మళ్లించారు. ఈ నెల 05, 08, 12 తేదీల్లో రాయాపురం నుంచి పటేల్ నగర్ వెళ్లే నెంబర్ 00653, ఈ నెల 04, 08, 11, తేదీల్లో పటేల్ నగర్ నుంచి రాయురం వెళ్లే పార్సిల్ కార్గో ఎక్స్‌ప్రెస్ రైళ్లను రేణిగుంట, గుంతకల్లు సులేహాళ్లి, సికింద్రాబాద్ ఖాజీపేట మీదుగా మళ్లించారు. ఈ నెల 10, రాయపురం నుంచి గౌహతికు బయల్దేరే నెంబర్00655, ఈ నెల07న గౌహతి నుంచి రాయాపురం వెళ్లే నెంబర్ 00656, ఈ నెల 04, 11 ఎర్నాకులం నుంచి తేదీల్లో సంక్రాయిల్ గూడ్స్ యార్డు వెళ్లే నెంబర్00657, ఈ నెల 07న, సంక్రాయిల్ గూడ్స్ యార్డు నుంచి ఎర్నాకులం వెళ్లే నెంబర్ 00658, ఈ నెల 07న, రాయాపుఏరం నుంచి న్యూ గౌహతి వెళ్లే నెంబర్ 00659, ఈ నెల 04, 11 తేదీల్లో న్యూ గౌహతి వెళ్లే నెంబర్ 00660, ఈ నెల 08న, కుడల్‌నగర్ నుంచి సంక్రాయిల్ గూడ్స్ యార్డుకు వెళ్లే నెంబర్ 00661, ఈ నెల 10న సంక్రాయిల్‌గూడ్స్ యార్డు నుంచి కుడల్ నగర్ వెళ్లే నెంబర్ 00662 పార్సిల్ కార్గో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రేణిగుంట, ఎర్రగుంట్ల, నంద్యాల, గుటూరు, విజయవాడలో మీదుగా మళ్లించామన్నారు.

# ఫోన్ ఛార్జింగ్‌లో ఉండగా కాల్ లిఫ్ట్, పేలిన ఫోన్ తీవ్ర గాయాలతో వ్యక్తి మృతి

**ఉజ్జెయిన్, మార్చి 2:** ఫోన్ ఛార్జింగ్ పెట్టినపుడు కాల్స్ మాట్లాడొద్దని నిపుణులు ఎన్నిసార్లు చెప్పినా కొందరు వినకుండా ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్న పరిస్థితి. అలాంటిదే మధ్యప్రదేశ్‌లోని బాద్‌నగర్ తహసీల్ ప్రాంతంలో ఇటీవల జరిగింది. దయారామ్ బరోడ్(68) అనే వ్యక్తి ఫోన్ బ్యాటరీ డౌన్ కావడంతో ఛార్జింగ్ పెట్టాడు. ఛార్జింగ్ జరుగుతుండగా కాల్ వచ్చింది. స్విచ్‌బోర్డు నుంచి కనెక్షన్ తీయకుండా అలాగే కాల్ లిఫ్ట్ చేశారు. దాంతో, ఫోన్ పేలిపోయింది. పేలుడు ధాటికి దయారామ్ తల, ముఖం, ఛాతీపై తీవ్ర గాయాలయ్యాయి. దాంతో, ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. దయారామ్ చివరిగా మాట్లాడిన ఫోన్ కాల్ తన స్నేహితుడు దినేశ్ చావ్డా నుంచి వచ్చిందని గుర్తించారు. ఇండోర్‌లో తమ సన్నిహితులొకరి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వెళ్లడంపై వారు మాట్లాడుకుంటుండగా ఈ దుర్ఘటన జరిగింది. స్థానిక రైల్వే స్టేషన్ నుంచి దినేశ్ కాల్ చేశారు. దయారామ్‌ను స్టేషన్‌కు రమ్మని చెప్పడం కోసం చేసిన కాల్ అది. కాగా, కాల్ అకస్మాత్తుగా కట్ కావడంతో దినేశ్ మళ్లీ కాల్ చేశారు. కానీ, కాల్ కలవలేదు. దాంతో, దినేశ్ హుటాహుటిన దయారామ్ ఇంటికి వెళ్లి చూశారు. అక్కడ రక్తపు మడుగులో పడి ఉన్న స్నేహితుడిని చూసి దినేశ్ కంగుతిన్నారు.



గ్యాస్‌సిలిండర్‌తో నిరసన తెలుపుతున్న అనిల్‌కుమార్‌యాదవ్ తదితరులు

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 500లకే గ్యాస్‌సిలిండర్

### యువకాంగ్రెస్ జాతీయ ప్రధానకార్యదర్శి ఎం.అనిల్‌కుమార్‌యాదవ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 2, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్యాస్ సిలెండర్ ధర ఐదువందల రూపాయలకు తగ్గిస్తామని యువ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్ కుమార్‌యాదవ్ అన్నారు. పెరిగిన గ్యాస్ ధరలను నిరసిస్తూ గురువారం కవాడిగూడలో గ్యాస్ సిలెండర్ తీసుకుని ఇంటింటికి తిరుగుతూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అనంతరం రోడ్డుపై కూర్చుని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ధరలు ఏ విధంగా ఉన్నాయి, ఇప్పుడు ఎలా ఉన్నాయి అనే విషయం ప్రజలు గమనించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రోజు రోజుకూ పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచుతూ పోతోందని, ఇలా పెంచుకుంటూ పోతే గ్యాస్ సిలెండర్ ధర రెండు వేలు, మూడు వేలు అయినా ఆశ్చర్యపోనవసరం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ధరలను పెంచుకుంటూ పోతూ పేద, మధ్య తరగతి వారిని ఇబ్బందులు పాలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో మాజీ కార్పొరేటర్‌లు కల్పనాయాదవ్, వాజిద్‌హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు వి.డి.కృష్ణ, ధర్మేందర్, భాస్కర్, బాబురావ్, పాశం అనిల్‌యాదవ్, గుర్రం శంకర్, లక్ష్మణ్, ప్రభాకర్, జాఫర్, హాఫీజ్, పుస్తకాల కవిత, రమేష్‌యాదవ్, రాము, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కవిత

## మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం 10న జంతర్‌మంతర్ వద్ద దీక్ష

### భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ ముందుకు తీసుకురావలని భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో చలోఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లుకు సబంధించి భారతీయ జనతా పార్టీ తమ ఎన్నికల ప్రణాళికలో రెండు సార్లు హామీ ఇచ్చి మాట తప్పుతుందని మండిపడ్డారు. ఇందుకు నిరసనగా భారత జాగృతి ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఈనెల 10వ తేదీన ఒకరోజు దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు. ఈ దీక్షకు అన్ని పార్టీలు, సంఘాలను ఆహ్వానిస్తున్నామని ఆమె తెలిపారు. మార్చి 13నుంచి పార్లమెంట్ సమావేశాలు నేపథ్యంలో ఈ సమావేశాల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురావాలన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి.. మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి ఆ హామీని మాత్రం ఇంతవరకు అమలు చేయలేదని మండి పడ్డారు. అలాగే జనాభా గణన చేయకపోవడం దురదృష్టకరమని జనాభా లెక్కల్లో ఓబిసి జనాభాను ప్రత్యేకంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని కవిత తెలిపారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 15

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 2:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 15 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,734 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4176 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,85,04,702 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,527 మంది కోలుకోగా (99.50శాతం) గురువారం 12 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 96కు చేరింది. బుధవారం జిహెచ్‌ఎంసి పరిధిలో 11 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# నిమ్స్‌లో చిన్నారులకు గుండె శస్త్రచికిత్సలు

**మంత్రి హరీశ్‌రావు ఆహ్వానం మేరకు వచ్చి ఆపరేషన్లు చేసిన యుకె బృందం**

**నాలుగు రోజుల్లో 8 మంది బాలలకు ఆపరేషన్లు**

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చిన్నారులకు అరుదైన గుండె సర్జరీలు నిర్వహిస్తున్నారు. యూకే నుంచి వచ్చిన వైద్య బృందం చిన్నారులకు గుండె సర్జరీలను చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆహ్వానం మేరకు బ్రిటన్ నుంచి డాక్టర్ వెంకటరమణ దన్నపునేని నేతృత్వంలోని ఆరుగురు వైద్యుల బృందం నిమ్స్ వైద్యులతోపాటు.. నీలోఫర్ డాక్టర్స్ పరస్పర సహకారంతో ఈ సర్జరీలను నిర్వహించారు. చిన్నారులకు గుండె సర్జరీలు చేయడం అనేది ఎంతో క్లిష్టమైనది.. అంతేకాకుండా చాలా ఖరీదైనది కూడా. ప్రైవేటులో అయితే దాదాపు రూ. 5 లక్షల వరకు ఖర్చు అవుతుంది. అయితే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్‌ను ఉచితంగా అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన.. తాజాగా నెల రోజుల వయసున్న శిశువుకు సర్జరీని విజయవంతంగా చేయడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్‌కు చెందిన నెల రోజుల వయసున్న శిశువు తల్లి ఫాతిమా ఇటీవల తీవ్ర హృద్రోగ సమస్యలతో నిమ్స్ ఆసుపత్రిలో చేరింది. అప్పటికి శిశువు బరువు కేవలం 2.5 కిలోలు. ఆర్టీరియల్ అనాటమీ, మల్టీపుల్ వెంట్రిక్యులార్ సెప్టల్ డిఫెక్ట్స్‌తో హాస్పిటల్‌లో చేరింది. బ్రిటన్ నిపుణులు, నిమ్స్ వైద్యులు, నిలోఫర్ డాక్టర్లు కలిసి ఒక బృంతంగా ఏర్పడ్డారు. గత నెల 28న శిశువుకు ఆర్టీరియల్ స్విచ్ రిపేయిర్, మల్టీపుల్ వీఎస్‌డీ క్లోజర్ సర్జరీలు విజయవంతంగా నిర్వహించారు. ప్రభుత్వ దవాఖానాలో ఇలాంటి సర్జరీ జరగడం రాష్ట్రంలోనే మొదటిసారి కాగా.. శిశువు ప్రస్తుతం ఐసీయూలో ఉంటూ క్రమంగా కోలుకుంటోంది.

**వైద్యులకు మంత్రి హరీశ్‌రావు అభినందనలు**

అరుదైన సర్జరీ చేసి శిశువు ప్రాణాలు కాపాడిన నిమ్స్ వైద్యులను వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు అభినందించారు. బ్రిటన్ నుంచి ప్రత్యేక వైద్యబృందం వచ్చి నిమ్స్‌లో చిన్నారులకు చేసే సర్జరీల్లో పాల్గొనడం, సహకారం అందించడం గొప్ప విషయమన్నారు. శిశువు త్వరలోనే పూర్తిగా కోలుకొని తల్లి ఒడికి చేరాలని కోరుకుంటున్నట్టు మంత్రి తెలిపారు. నాలుగు రోజులోలన 8 మందికి సర్జరీలు చేసినట్టు చెప్పారు.

## గ్యాస్ ధర పెంపునకు నిరసనగా బిఆర్‌ఎస్ మహాధర్నా



మహాధర్నాలో ప్రసంగిస్తున్న హోంమంత్రి మహమూద్‌అలీ, చిత్రంలో డి.నాగేందర్, కార్పొరేటర్లు తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 2, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది బిఆర్‌ఎస్ కార్యకర్తలు గురువారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట పెద్ద ఎత్తున మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పాల్గొన్న కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరే ంద్రమోదీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిశితంగా విమర్శించారు. ప్రధాని నరే ంద్రమోదీ డౌన్, డౌన్ అంటూ నినాదాలు చేశారు. అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు ఖాళీ సిలెండర్లను ప్రదర్శించారు. ఈ మహాధర్నాలో పాల్గొన్న రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్‌అలీ, ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చే కానుక ఇదేనా అని వారు ప్రశ్నించారు. 2014లో గ్యాస్ సిలీండర్ ధర కేవలం 400 రూపాయులు ఉండేదని, ఆది ఇప్పుడు 1200 రూపాయలకు పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకు ముందే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని ఇప్పుడు వంట గ్యాస్ ధర పెంచడంతో మహిళలు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మాలాసీతారామన్ హైదరాబాద్ నగరానికి వచ్చే కేంద్రప్రభుత్వంపై గోప్పలు చెపుతారని, ప్రశంసల వర్షం గుప్పిస్తారని, వంటగ్యాస్ ధర పెంచి మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అన్నారు. ఈ ధర్నాలో పలువురు కార్పొరేటర్లు, ఆనేక మంది బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరల పెంపుపై భగ్గుమన్న సిపిఐ

### భారీ నిరసన ప్రదర్శనలో పాల్గొన్న పార్టీ జాతీయ నేతలు

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 2, ప్రభాతవార్త:** కేంద్రంలోని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం కొంతమంది కార్పొరేట్లకు అనుచితంగా ప్రయోజనాలు కల్పించేందుకు దేశంలోని సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపుతూ వివక్షపూరిత విధానాలు అనుసరిస్తున్నదని సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ధ్వజమెత్తారు. ఇంధనం, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను కేంద్రప్రభుత్వం అధికంగా పెంచుతూ దేశ ప్రజలను పట్టపగలు దోచుకుంటున్నదని దుయ్యబట్టారు. వంట, వాణిజ్య గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం ఆనేకమంది కార్యకర్తలు సత్య నారాయణరెడ్డిభవన్ ఉంచి హిమాయత్‌నగర్‌లోని వై జంక్షన్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నేతలు మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. నేడు దేశంలో ప్రజలు ఉపాధి కోసం పోరాడుతున్న సమయంలో వంట గ్యాస్, వాణిజ్య గ్యాస్ ధరలను పెంచడం ఆందోళనకరంగా ఉందని, కోట్లాది మంది కుటుం బాలను, చిరువ్యాపారులను దెబ్బ తీసుందని, మోడీ హయంలో ప్రతి వస్తువు ధర పెరడగంతో పాటు ప్రజలు బతకలేని స్థితికి చేరుకున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో కేంద్రం పూర్తిగా విఫలం చెందిందని గ్యాస్‌తోపాటు ప్రతివస్తువు ధరలు రికార్డుస్థాయిలో పెంచి సామాన్య ప్రజల జీవితాలు దయనీయమైన స్థితిలోకి నెట్టుతుందన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా ఇంధన, గ్యాస్ ధరలను తగ్గించకుండా పెంచడం దారుణమని వారు విమర్శించారు. వంట గ్యాస్ ధర 50 రూపాయలు, వాణిజ్య గ్యాస్ ధర 350 రూపాయలకు పెంచి మోడీ ప్రజలను కష్టాల్లోకి నెట్టి వేశారనాన్నరు. పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని లేని పక్షంలో ప్రజల అగ్రహానికి కేంద్రం గురికావల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో సిపిఐ రాష్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ఇ.టి.నర్సింహా, ఎన్.బాలమల్లేష్, ఎం.బాలనర్సింహా, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సహాయ కార్యదర్శులు స్టాలిన్, కమతం యాదగిరి, శ్రామిక మహిళా పోరం రాష్ట్ర కన్వీనర్ పి.ప్రేమ్‌పావని తదితరులు పాల్గొన్నారు.




గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న సిపిఐ. చిత్రంలో అజీజ్‌పాషా, చాడ, కూనంనేని తదితరులు

**ప్రధాని మోడీ జాతికి క్షమాపణ చెప్పాలి: కూనంనేని**

పేదలపై భారాలు మోపుతూ.. కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ జాతికి క్షమాపణ చెప్పాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. వంట గ్యాస్ సిలిండర్ ధర పెంచిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ. 50 పెంచడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పేద ప్రజలను దోపిడీ చేసి, తన కార్పొరేట్ మిత్రులకు దోచిపెడుతున్న ప్రధాని మోడీ జాతికి క్షమాపణలు చెప్పాలన్నారు. పెట్రోలియం మీద ఇచ్చే సబ్సిడీలు గతంలో రూ. 9170 కోట్లు ఉంటే.. ఇప్పుడు రూ. 2257 కోట్లకు తగ్గించారని గుర్తు చేశారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలకు నిరసనగా నేడు, రేపు అన్ని జిల్లా, మండల, పట్టణ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు సాంబశివరావు తెలిపారు.

## చేవెళ్లలో కారు బీభత్సం

### రెండు కార్లు.. 9 బైక్‌లు పూర్తిగా ధ్వంసం

**చేవెళ్ల, మార్చి 2, ప్రభాతవార్త:** అతివేగంగా అజాగ్రత్తగా కారును నడుపడంతో కారు బీభత్సం సృష్టించింది. అతివేగంగా కారును నడుపడంతో మరో కారుకు ఢీ కొట్టి మళ్లీ ఇంకొక కారును ఢీకొడుతూ మరో 9 బైక్‌లను డీ కోట్టిన సంఘంటన గురువారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ మండల కేంద్రంలో జరిగింది. చేవెళ్ల ఎస్‌ఐ ప్రదీప్‌కుమార్ కథనం ప్రకారం చేవెళ్ల మం డలం మల్కాపూర్ గ్రామానికి చేందిన రాజ శేఖర్‌రెడ్డి తన కీయా కారులో మల్కాపూర్ నుండి చేవెళ్లకు అతి వేగంగా వస్తుండగా చేవెళ్ల మండల కేంద్రం లోని జర్నలిస్టు కాలనీలోని పార్క్ చేసిన కారును ముందుగా ఢీ కొట్టింది. తరువాత పైకి ఎగిరి మరో కారును డీ కోట్టి రోడ్డు పక్కన గల మరో 9 బైక్‌లను డీ కోట్టుకుంటు వెళ్లింది. అతివేగంగా డీ కోట్టడంతో కారు పైకి లేచి కింద పడి పెద్ద శబ్దం వచ్చిందని తెలిపారు. పెద్ద ఎత్తున శబ్దం రావడంతో ఇండ్లల్లో ఉన్న ప్రజలు భయటి వచ్చారు. కారు సృష్టించిన బీభత్సంలో ప్రాణ నష్టం జరుగలేదని తెలిపారు. కారు పలు కార్లను డీ కోట్టిన ప్రమాదంలో కారు నడుపుతున్న రాజశేఖర్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి హుటహుటిన చేవెళ్ల సిఐ వెంకటేశ్వర్లు సందర్శించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రదీప్‌కుమార్ తెలిపారు.



అతివేగంగా నడిపిన కారు బీభత్సంలో నుజ్జునుజ్జయిన దృశ్యం

## లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన పంచాయతీ కార్యదర్శి



కుర్ర చిరంజీవి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** సీసీ రోడ్డుపనుల బిల్లు చేయడానికి రూ.65వేలు లంచం డిమాండ్‌చేసి లంచం తీసుకుంటు పంచాయతీ కార్యదర్శి ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు బడిన సంఘటన జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలం శివునిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం జరిగింది. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం.. శివునిపల్లిలో ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ఎఫ్ నిధులు 21 లక్షల ద్వారా మంజూరైన సీసీరోడ్డు పనులు చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికిచెందిన కాంట్రాక్టర్ శివరాత్రి కొమురయ్య చేపట్టారు. పనులు పూర్తికావడంతో వాటికి సంబంధించిన బిల్లులు చేయమని సదరు కాంట్రాక్టర్ కొమురయ్య శివునిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కుర్ర చిరంజీవిని అడుగగా 65వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత కొంతకాలంనుంచి కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటు ఇబ్బందులకు గురిచేస్తుండడంతో అంతకు ముందుగా ఉన్న పంచాయతీ కార్యదర్శికి రూ.15వేలు ఇవ్వడం జరిగిందని, మిగిలిన 50వేలు ఇవ్వాలని కొమురయ్యను చిరంజీవి డిమాండ్‌చేయగా విసిగిపోయి గతనెల 23న ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు తెలిపారు. ఈక్రమంలో బాధితుడు కొమురయ్య రూ.50వేల నగదును శివునిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో అందచేయగా వాటిని తీసుకుని బయటకు వస్తున్న క్రమంలో ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. అతనిని అరెస్టుచేసి హైదరాబాద్ జైలుకు పంపించడం జరిగిందని, ఈవిషయంపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

## మెడికో ప్రీతి కేసును తప్పదోవ పట్టిస్తున్నారు!

### మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించిన మాణిక్‌రావు ఠాక్రే

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** మెడికల్ కాలేజీ విద్యార్థిని డాక్టర్ ప్రీతీ కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసీసీ సభ్యులు రోహిత్‌చౌదరి అన్నారు. జనగామ జిల్లా కొడకండ్లమండలం గిర్నితండాలోని మెడికో విద్యార్థిని ప్రీతి తల్లిదండ్రులను తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మాణిక్యరావు ఠాక్రే పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గురువారం ప్రీతి నివాసానికి చేరుకున్న ఆయన ప్రీతి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆమె తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వరంగల్ డాక్టర్ ప్రీతి ఘటనపై ఆందోళనలు కొనసాగుతున్నాయని, ప్రీతి విషయంలో తమకు చాలా అనుమానాలు ఉన్నాయని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతున్నారన్నారు. ర్యాగింగ్ వల్ల ప్రీతినే ఆత్మహత్య చేసుకుందని ఈ కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే ఆరోపించారు. ఎంబీబీఎస్ చదివి ఎండి కావాలనుకున్న ప్రీతి ఆత్మహత్య చేసుకునేంత పిరికిపంద కాదన్నారు. ఒక మెడికల్ కాలేజీ విద్యార్థి చనిపోతే ఇప్పటివరకు తోటి విద్యార్థులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించకపోవడం దారుణమన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని మాణిక్‌రావు ఠాక్రే ఆరోపించారు. ప్రీతిది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని, దీనిపైన ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి వివరణ ఇవ్వలేదని, ప్రీతి నాలుగు గంటలపాటు ఆపరేషన్ థియేటర్‌లో ఉన్న సమయంలో ఏం జరిగిందో ఆమె కుటుంబ సభ్యులకు చెప్పాలని డిమాండ్‌చేశారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరగాలని, కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ దుర్ఘటనపై వెంటనే సీఎం సిట్టింగ్‌జడ్జితో కమిటీని వేసి విచారించాల్సిందిగా డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రోహిత్‌చౌదరి, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రాఘవరెడ్డి, పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎంపీ బలరాం నాయక్ పాల్గొన్నారు.



## హుస్నాబాద్ 'పప్పసుద్ద'తో ప్రాజెక్టు పూర్తికాదు..

# కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రారంభిస్తుంది!

**● ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌పై నిప్పులు చెరిగిన పిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి**

**హుస్నాబాద్/అక్కన్నపేట, మార్చి 2, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని మెట్టప్రాంతమైన గండిపల్లి ప్రాజెక్టు పూర్తిచేసి సాగునీటిని అందించడం ఇక్కడి 'పప్పుసుద్ద' సతీష్‌కుమార్‌తో అయ్యే పనికాదని గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరంభిస్తుందని పిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటంచారు. హాథాసే హాథ్ జోడో యాత్రలో భాగంగా హుస్నాబాద్‌లోని అక్కన్నపేట మండలం గండిపల్లి ప్రాజెక్టు ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చాక తెలంగాణ ప్రాంతంలోని ప్రాజెక్టులకు తీవ్ర అన్యాయం జరిగిందనే తలంపుతో 2007లో గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విషయాన్ని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో జలాశయాన్ని 8 టిఎంసిల వరకు పెంచి కుర్చీ వేసుకుని మరీ నిర్మిస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ ప్రాజెక్టు పనులను చేపట్టిన సమయంలో సోయిలోలేని సిద్దిపేట జిల్లాలోని మల్లన్నసాగర్, కొడపోచమ్మసాగర్, రంగనాయక్‌సాగర్‌లను పూర్త చేశారన్నారు. కరువు మెట్టప్రాంతమైన గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టును ఇంతవరకు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహించారని రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. సాధారణ ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చే కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాజెక్టును పూర్తిచేసి రైతాంగానికి సాగునీటిని తీసుకువచ్చి ప్రజలకు అంకితం చేస్తుందని ప్రకటించారు. రాష్ట్రంలోని ఒక్క శాసనసభ్యునికి కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వని సిఎం హుస్నాబాద్ శాసన సభ్యుడు సతీష్ కుమార్ ఇంటికి వస్తారని ఆయన వ్యాఖ్యానించారు.

హుస్నాబాద్ శాసనసభ్యుడు వొడితెల సతీష్‌కుమార్‌ను పప్పుసుద్దగా అభివర్ణించిన రేవంత్‌రెడ్డి అసలు నాడు తెలంగాణను సాధించిన కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్‌గౌడ్, అంజన్‌కుమార్‌యదవ్, మధుయాష్కీగౌడ్, సురేష్‌షెట్కార్‌ల చొరతోనే ప్రతిపక్ష నాయకురాలు అయిన సుష్మాస్వరాజ్‌ను ఒప్పించి తెలంగాణకు మద్దతును కూడగట్టాక జరిగిన ఎన్నికల్లో ప్రజలు కెసిఆర్‌కు పట్టం కట్టారని వివరించారు. ఇక అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం సైతం ఈ ప్రాజెక్టుపై వివక్ష ఎందుకు చూపారని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిద్దిపేట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్, పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



గండిపల్లి ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించిన పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**రేవంత్‌వి తుపాకీరాముడి మాటలు!: వొడితెల సతీష్‌కుమార్**

పిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి తన పదవికి తగ్గట్లుగా కాకుండా ప్రజల ప్రాపకం కోసం ఇష్టారాజ్యంగా అవాకులు చవాకులు పేలడం పరిపాటి అని ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి తుపాకీరాములు మాటలు మానుకుని ప్రజల మన్ననలు పొందితే బాగుంటుదని హుస్నాబాద్ శాసనసభ్యుడు వొడితెల సతీష్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ ప్రాంతంలో గురువారం తన యాత్రలో భాగంగా విచ్చేసి గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులపై తగని వ్యాఖ్యలు చేయడంపై ఆయన భగ్గుమన్నారు.

గౌరవెల్లి ప్రాజెక్టు త్వరలోనే పనులను పూర్తి చేసి సాగునీటిని రైతాంగానికి అందించనున్నామని ప్రకటించారు. ఇక గండిపల్లి ప్రాజెక్టుపై రేవంత్‌రెడ్డి ఒక జోకర్‌లాగా మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. గండిపల్లి ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ పూర్తయిందని చెప్పారు.

కాంగ్రెస్ హయాంలో వైఎస్‌కు సన్నిహితులైన వారు ముఖ్యంమంత్రిపై ఒత్తిడి తెచ్చి హుస్నాబాద్‌కు ప్రాతినిథ్యం వహించిన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లు పదవుల్లో ఉండి పనులు చేయించకుండా చేశారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌తో సంప్రదించి నిర్వాసిత రైతాంగానికి ఎస్టీ కార్పొరేషన్ నుండి రూ. 8లక్షల ప్యాకేజీని ఇప్పిస్తామని చెప్పారు.

# బిఆర్ఎస్‌లో చేరిన మహారాష్ట్ర నేతలు

## పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 2:** దేశ వ్యాప్తంగా బిఆర్ఎస్‌లో చేరికల పరంపర కొనసాగుతూనే ఉంది. మహారాష్ట్ర నుంచి వివిధ పార్టీలకు చెందిన నేతలు బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.
మాజీ ఎమ్మెల్యే వసంత్‌రావు బోండే, కిన్వత్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే పదవికి పోటీ చేసిన ఎంఎన్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధన్ లాల్ పవన్ సహా 21 మంది నాయకులు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సిఎం కెసిఆర్ సాదరంగా ఆహ్వానించారు.
తెలంగాణ అభివృద్ధిని దేశ వ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తామని మహారాష్ట్ర నేతలు ప్రకటించారు. అధినేత కెసిఆర్ ఆదేశానుసారం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తేల్చి చెప్పారు.
బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ మాజీ జనరల్ సెక్రటరీ విఠల్ నాయక్, కాంగ్రెస్ జెడ్పీ సభ్యులు సరిత వర్కడ్, నాందేడ్ జెడ్పీ సభ్యుడు నందతాయ్ పవర్, నాందేడ్ జిల్లా మాజీ అధ్యక్షులు సునీత భబలికన్,ఎన్సీపీ మహిళా అఘాడీ జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ యశోదతాయ్ కోలీ, పర్వాన్ జనశక్తి పార్టీ తాలుకా మాజీ అధ్యక్షులు దిలీప్ నాయక్, లహన్ జెడ్పీ సర్కిల్ అర్ధాపూర్ అరవింద్ దేశ్‌ముఖ్, పంచాయత్ సమితి సభాపతి, కిన్వత్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన రాంరెడ్డి రాంకిష్టు, హిందూ యువ పరిషత్ అధ్యక్షులు రంజిత్ దేశ్‌ముఖ్,బిజెపి యువమోర్చా తాలుకా జనరల్ సెక్రటరీఈ వైభవ్ కాలే, హాలేగావ్ మాజీ సర్పంచ్ గజానన్ ధుమలే, లహన్ పంచాయతీ సమితి-శిర్సేనా అధ్యక్షులు బాబూరావ్ కోర్బన్వాడ్, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాందేడ్ మాజీ కార్పొరేటర్ మహ్మద్ ఫరూక్,ఏబివిపి సహాయ్ సంయోజక్ కృష్ణ ఇంగిల్, ఏబివిపి ప్రెసిడెంట్ జాషశ్రీ ఇల్లెదుల,పంచిత్ బహుజన్ పార్టీ కార్యదర్శి రాజేశ్ సోలంకి, నాందేడ్ జిల్లా బార్ అసోసియేషన్ సభ్యుడు గణేశ్ జాదవ్,పిర్ భూషణ్ వార్డు ప్రెసిడెంట్ సలీమ్ సయ్యద్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ సోయబ్ ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యవర్గం మహారాష్ట్ర పార్టీ కమిటీల్లో తమను వివిధ పదవుల్లో నియమించినందుకు, తాజాగా పార్టీలో పదవులు పొందిన నేతలు సిఎం కెసిఆర్‌ను హైదరాబాద్‌లో కలిసి ధన్యవాదాలు తెలిపారు.
సిఎంను కలిసిన వారిలో బిఆర్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి హిమాంశు తివారీతో పాటు మహారాష్ట్రలోని పలు డివిజన్ల కోఆర్డినేటర్లు ఉన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కెసిఆర్ అసమర్థ పాలనలో

# ఆడబిడ్డల ఆత్మహత్యలు

**పొన్నంకు అవకాశం ఇస్తేనే తెలంగాణ వచ్చింది**

**పిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి**

**భీమదేవరపల్లి ప్రభాతవార్త, మార్చి 2:** తెలంగాణ ముఖ్యమంత్రి అసమర్థ పాలనతోనే రాష్ట్రంలోని ఆడబిడ్డలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర స్థాయిలో చేపట్టిన హాత్ హాత్ జోడో యాత్రలో భాగంగా మండలంలో కాంగ్రెస్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి అధ్వర్యంలో కొత్తకొండ వీరభద్రున్ని ధర్శించకుని ప్రత్యేక పూజలు నిర్వహించి హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఇసుక దందాలకు, భూ దందాలకు అక్రమాలకు మద్దతిస్తూ లక్షల కోట్లు సంపాదిస్తున్నారని అన్నారు. అక్రమ సంపాదనపై ఉన్న శ్రద్ధ తెలంగాణ ప్రజల సమస్యలపై లేదని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సామాన్యుడు సైతం గర్వంగా బతుకుతాడని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు కుర్చీవేసుకుని పూర్తి చేస్తామని కుర్చి దొరకక ఫామ్ హౌజ్‌లో పడుకున్నాడని హెద్దేవచేశారు. కెసిఆర్‌కు రాష్ట్ర ప్రజలు రిటైర్‌మెంట్ కల్పిస్తేనే ఫామ్ హౌజ్‌లో పూజలూ పునస్కరాలు చేసుకుంటూ శేషజీవితం గడుపుతాడని ఈ పని చేసి రాష్ట్ర ప్రజలు పుణ్యం కట్టుకోవాలని అన్నారు. కరీంనగర్‌లో కెసిఆర్‌ను గెలిపించినా అభివృద్ధి జరగదని తిరిగి పొన్నం ప్రభాకర్‌ను గెలిపించాలని ఒక్కసారి గెలిపిస్తే తెలంగాణ తెచ్చిండని ఇంకోసారి గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తాడని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాగ్రెస్ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర ప్రజలు అదే కోరుకుంటున్నారని ఇప్పటినుండే కెసిఆర్ బైబై అంటూ కాగ్రెస్ శ్రేణులు పని చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెట్రోలు ధరలు ఒకటేమిటి నిత్యవసర వస్తువులతో పాటు అన్ని పెంచి బడాబాబులకు కట్ట బెడుతున్నాడని కేంద్రంలో బిజెపిని రాష్ట్రంలో బిఆర్ఎస్‌ను గద్దె దించాలని అప్పుడే రాష్ట్ర బాగుపడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్యాస్ ధర ఐదు వందలకు చేస్తుందని రాష్ట్రంలో కాంగ్రెస్ ఎలాంటి పొత్తులు పెట్టుకోబోదని పనికిరాని వాల్లు చేసే అరోపనలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి అశోక్ ముఖర్జీ, కేతిరి లక్ష్మారెడ్డి, మాజి ఎంపిపి కోడూరి సరోజన, మాజి ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, పిడిశెట్టి కనకయ్య, మంగ రామచంద్రం, చంద్రశేఖర్ గుప్తా, అదరి రవి, కొడకండ్ల సుధర్శన్ రెడ్డి, ముల్కనూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడికందుల రాజు, కంకల సమ్మయ్య, జోడు ముందుల వెంకటస్వామి,, గుర్రాల మహేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితర మండల గ్రామాల కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనకు ఉమ్మడి పోరాటం చేద్దాం

ప్రతిపక్షాలకు లేఖ రాసిన

వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** తెలంగాణ సమాజం ఈ రోజున దారుణ పరిస్థితులను ఎదుర్కొంటుందని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ప్రతిపక్ష నేతలైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, అసదుద్దిన్ ఓవైసి, తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంభశివరాం, ఎన్.శంకర్‌గౌడ, మందకృష్ణ మాదిగలకు లేఖ రాసారు. రాష్ట్రంలో అప్రకటిత, అత్యాయిక పరిస్థితులు ఉన్నాయని, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన కోసం ఉమ్మడి పోరాటం చేద్దామంటూ పిలుపు నిచ్చారు. అఃలపక్షంగా ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలుద్దాం అన్నారు. నోరు విప్పితే కేసులు పెడుతున్నారని, అరెస్టులు చేస్తున్నారన్నారు. దారుణ హింసకు దిగుతున్నారన్నారు. అధికారపక్ష దాష్టికాలకు ముగింపు చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అందుకే విపక్షాలు ఒక్కటై ముందుకు అడుగు వేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. అందుకే ఈ ప్రత్యేక ఆహ్వాన్ని విపక్షనేతలకు వినమంగ్రా విన్నవించుకుంటున్నానన్నారు. నాలుగు కోట్ల ప్రజల కోసం కెసిఆర్ సర్కార్ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా పోరాడదాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇప్పుడున్న ప్రత్యేక పరిస్థితుల్లో మనమంతా ఏకమైన ఒక గళంగా మారాలన్నారు. మనపోరు కేక నియంత కెఇఆర్ పాలనకు చరమగీతం పాడాలన్నారు. ఈ అత్యవసర పరిస్థితిని గుర్తించి అందరం కలిసి రాష్ట్రపతిని కలిసి రాష్ట్రంలో నెలకొన్న అరాచకపాలన గురించి విన్నవించాలని, అందుకు మీ అందరి సహాయ, సహకారాలను కోరుతున్నానని లేఖలలో పేర్కొన్నారు.

# చీఫ్ ఎలక్షన్ కమిషనర్, అదానీపై కమిటీ

పిసిసి స్వాగతిస్తుంది : సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** చీఫ్ ఎలక్షన్ కమిషనర్ నియామకం, ఆదానీ-హిడెన్ బర్గ్ కేసుకు సంబంధించి ఆరుగురు సభ్యుల కమిటీ నియామకాన్ని టిపిసిసి స్వాగతిస్తుందని ఆ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. ఈ రెండు నిర్ణయాలు అత్యంత ప్రధానమైవన్నారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికల కమిషన్ నిబద్ధతను పరీక్షించడానికి, అవినీతిని ఎండగట్టడానికి దోహదపడతాయన్నారు. జస్టిస్ జోసెఫ్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ దర్మాసనం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ నియామకం, ప్రధానమంత్రి లోకసభలో ప్రతిపక్ష నాయకుడు, ప్రధాన న్యాయమూర్తితో కూడుకున్న కమిటీ చేయాలని ఉత్తర్వులిచ్చిందన్నారు. ఒకవేళ ఏ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా లేకపోతే సింగిల్ లార్జెస్ట్ పార్టీ నాయకుడు కమిటీ ఉండాలని పేర్కొంది. అరుణ్‌గోయల్ తాను ఐఏఎస్ స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన24గంటలలో ఆయనను ఎలక్షన్ కమిషనర్‌గా నియమించడాన్ని రాజ్యాంగ ధర్మాసనం తప్పుపట్టడం గమనార్హం. మరొక ప్రధాన నిర్ణయం సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్‌తో కూడుకున్న బెంచ్, ఆదానీ-హిడెన్ బెర్గ్ కేసుల వివరాలు పరిశీలనకు మాజీ సుప్రింకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంఎం సప్రై ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యుల కమిటీని వేయడం శ్లాఘనీయం అన్నారు.

# ‘టీ-వర్క్స్’ను ప్రారంభించిన మంత్రి కెటిఆర్, ఫాక్స్‌కాన్ చైర్మన్ యంగ్ లియూ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 2:** దేశంలో తొలిసారి ఏర్పాటు చేసిన టీ-వర్క్స్‌ను రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు,ఫాక్స్ కాన్ సంస్థ చైర్మన్ యంగ్ లియూ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు.
వినూత్న ఆవిష్కరణలకు వేదికను ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీ-వర్క్స్‌ను రాయదుర్గంలో 18 ఎకరాల విస్తీర్ణంలో 78వేల చదరపు అడుగులలో సకల సదుపాయాలతో నిర్మించారు. సంకలిత ప్రోటో టైపింగ్, ఎలక్ట్రానిక్స్ వర్క్‌స్టేషన్,ఫినిషింగ్ షాప్, లేజర్ కటింగ్, పీసీబీ ఫాబ్రికేషన్,కుండల తయారీ,ప్రీ-కంప్లైయిన్స్,మెటల్ షాప్ వంటి అత్యాధునిక సాంకేతికతలు ఇక్కడ అందుబాటులో ఉంచారు. శాస్త్ర,సాంకేతిక రంగాల్లో నూతన ఆవిష్కర్తలకు అండగా నిలిచేందుకు దేశంలో తొలిసారి ‘టీ-వర్క్స్’ కేంద్రం ఏర్పాటు చేశారు. రానున్న రోజుల్లో ప్రపంచంలోనే అధునాతనమైన ఉత్పత్తులను టి-వర్క్స్ వేదికగా రూపొందించనున్నట్లు ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు ప్రకటించారు. సరికొత్త ఆవిష్కరణలు,కొత్త కొత్త ఆలోచనలకు కార్యరూపం ఇవ్వడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా టీ-వర్క్స్‌ను చేపట్టింది. సాఫ్ట్‌వేర్ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే టీ-హబ్ ఉండగా, హార్డ్‌వేర్‌కు సంబంధించి టీ-వర్క్స్ పనిచేస్తుందని సీఈవో సుజయ్ కారంపురి తెలిపారు. గ్రామీణ ప్రాంత ఔత్సాహిక యువతకు టి-వర్క్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి కెటిఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం టి-వర్క్స్‌లో




సుమారు రూ.100 కోట్ల పెట్టుబడి పెట్టినట్లు మంత్రి కెటిఆర్ వివరించారు. యువతలోని నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇప్పటికే టీహబ్,వీహబ్ వంటివి ఏర్పాటు చేసుకున్నామని, నేడు కొత్తగా టీ వర్క్స్‌ను ప్రారంభించుకున్నామని తెలిపారు.

# నేషనల్ హైవే పనులపై ప్రత్యేక దృష్టి

## కేంద్ర రోడ్లు, రవాణా శాఖ అధికారులతో బండి సంజయ్ భేటీ

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** జాతీయ రహదారుల విస్తరణపై, పనులపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగానే గురువారం ఎల్కతుర్తి-సిద్దిపేట జాతీయ రహదారి విస్తరణ పనులతో సహా ఇతర రహదారుల పనుల పురోగతిపై కేంద్ర రోడ్లు, రవాణా శాఖ అధికారులతో సమావేశమై సమీక్షించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి చేతుల మీదుగా గత యేడాది నవంబరు 12న సిద్దిపేట-ఎల్కతుర్తి జాతీయ రహదారి విస్తరణ పనులను శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. నాటి నుంచి చేపట్టిన పనుల పురోగతితో పాటు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏయే పనులు చేపట్టాలనే పనులపై సమీక్షించారు. మొత్తం రూ.578.85కోట్ల రూపాయలతో చేపట్టిన 63.641 కిలోమీటర్ల మేర పనులు కొనసాగుతున్నట్లు అధికారులు ఈ సందర్భంగా బండి సంజయ్‌కు వివరించారు.
అందులో భాగంగా సిద్దిపేట జిల్లా రంగధామంపల్లి బ్రిడ్జి నుంచి ఎల్కతుర్తి జంక్షన్ వరకు మిట్టపల్లి, ముండ్రాయి, పల్మాకుల, బద్దిపడగ, బసవపురం, సముద్రాల, పందిళ్ల, హుస్నాబాద్, పోతారం ఎస్, జిల్లెల గూడ, ముల్కనూర్, కొత్తపల్లి, ఇందిరానగర్, ఎల్కతుర్తి గ్రామాల మీదుగా రహదారి విస్తరణ పనులు ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. ఈ పనుల్లో భాగంగా బస్వాపూర్, పందిళ్ల వద్ద నిర్మించబోతున్న మేజర్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు 26 మైనర్ బ్రిడ్జిల పునర్నిర్మాణం వివరాలను ఈ సందర్భంగా బండి సంజయ్ అడిగి తెలుసుకున్నారు. ఈ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా కల్వర్టు నిర్మాణం, జంక్షన్ అభివృద్ధి, రీ అలైన్‌మెంట్, స్ట్రక్చర్ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బంది కాకుండా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా జాగ్రత్తలు తీసుకోవా లని బండి సంజయ్ అధికారులకు సూచిం చారు. ఈ రహదారిపై ప్రయాణించే ప్రజల కోసం ప్రత్యేకంగా విశ్రాంతి గృహాలు, మరుగుదొడ్లను నిర్మంచాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రీజినల్ అధికారి కుశ్వాహ, ఈఈ సుభోద్, ఎస్ఈ మోహన్, ఈఈ మనోహర్, ప్రాజెక్టు మేనేజర్ సుమన్‌లు పాల్గొన్నారు.

**తెలంగాణలో కాషాయ జెండగా ఎగురవేస్తాం**

**బండి సంజయ్ ఆధ్వర్యంలో సంబురాలు**

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** ఈశాన్య రాష్ట్రాల్లో బిజెపి విజయకేతనం ఎగురవేయడంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో బిజెపి పట్ల నమ్మకంతో ఓటేసిన ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు దన్యవాదాలు తెలిపారు. అయోధ్య నుంచి అగర్తల వరకు నమో నమామీ అంటున్నారన్నారు. నాగాలాండ్, త్రిపురలలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందన్నారు. మేఘాలయాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇస్తాంబుల్ నుంచి ఇస్లామబాద్ వరకు యావత్ ప్రపంచం నరేంద్రమోడి ప్రభుత్వం కొనియాడుతుందన్నారు. తెలంగాణలోని అప్పులన్ని తీరాలంటే, సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే బిజెపితోనే సాధ్యం అన్నారు. తెలంగాణలో బిజెపి గెలవాలనీ దేశ ప్రజలంతా ఎదురు చూస్తున్నారని, తెలంగాణలో బిజెపి గెలిస్తే దేశమంతా ఉత్సవాలు చేసుకునే రోజులు రాబోతున్నాయన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు.

# క్రీడల్లో దేశం సత్తా చాటాలి

**కిసీ సే కమ్ నహీ అన్నట్లుగా**

**బాలికలు బాగా ఆడారు**

**క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది**

పోటీల ముగింపు సదస్సులో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** క్రీడాకారులు క్రీడల్లో సత్తా చాటాలని ఎంచుకున్న క్రీడలో ప్రతిభ చాటి దేశానికి, రాష్ట్రానికి మంచిపేరు తేవాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఖేలో తెలంగాణ...జీతోన తెలంగాణ పేరుతో సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో అమ్మాయిలు కిసీ సే కమ్ నహీ అన్నట్లుగా అద్భుతంగా ఆడారని అభినందించారు. గురువారం జింఖానా గ్రౌండ్‌లో నిర్వహించిన క్రీడా పోటీల ముగింపు సభలో ఆయన మాట్లాడారు. భారత ప్రధాని నరేంద్రమోడి ఒక విజన్‌తో క్రీడలకు సంబంధించిన దేశంలోని అన్ని ప్రాంతాల్లో కూడా పోటీలు నిర్వహించాలని చెప్పారు. వారు ప్రధాని అయిన తరువాత ఒలింపిక్స్ సహా ఇతర అంతర్జాతీయ పోటీల్లో మన దేశ క్రీడాకారుల మంచి ఫలితాలు సాధిస్తున్నాయన్నారు.
మన ప్రపంచంలో అనేక అంశాల్లో నెంబర్‌వన్‌గా ఉన్నప్పటికీ క్రీడల్లో కొంత వెనుకబడి ఉండే వాళ్లం అన్నారు. కానీ మోడి ప్రధాని అయిన తరువాత ఒలింపిక్స్‌లో భారత క్రీడకారులు మంచి ప్రతిభ సాధించారన్నారు. తెలంగాణలో కూడా ప్రభుత్వంతో పాటు వ్యక్తులు, సంస్థలు క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. గత ఏడు రోజులుగా దాదాపు ఏడు వేల మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. వారికి ముఖ్యంగా అమ్మయిలూ, బాలికలను ప్రధాని మోడి, నా తరుపున ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. ఒలంపిక్స్‌ను గుర్తుచేసేలా క్రీడాకారులు వారి ప్రతిభనుచూపారన్నారు. యువతలో ఆరోగ్యకర పోటీ పెంచి క్రీడా స్ఫూర్తిని నింపేందుకు అద్భుతమైన క్రీడా పోటీలను నిర్వహించాని లోకసత్తా వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ అన్నారు. అటవీ బిహారీ వాజ్‌పేయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం సంతోషం అని మద్యప్రదేశ్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మురళీధర్‌రావు అన్నారు.

# బిల్లులను గవర్నర్ ఆమోదించడం లేదంటూ సుప్రీంకోర్టుకు వెళ్లడం హాస్యాస్పదం: బండి సంజయ్

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మహిళా గవర్నర్‌ను అవమానించడమే పనిగా పెట్టుకున్న ముఖ్యమంత్రి కెసిఆర్, బిల్లులను గవర్నర్ ఆమోదించడం లేదంటూ సుప్రింకోర్టుకు వెళ్లడం హాస్యాస్పదంగా ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. అదే నిజమైతే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న నీపై సుప్రింకోర్టులో ఎన్ని కేసులు వేయాలని ప్రశ్నించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి అందుకు వ్యవహరిస్తూ తప్పుడు మాటలతో, తల తిక్క నిర్ణయాలతో ప్రజలను ఇబ్బందులపాల్జేయడమే కాకుండా 50వేల జిఓలను వెబ్‌సైట్‌లో పెట్టకుండా సమాచార హక్కు చట్టం స్ఫూర్తినే దెబ్బతీస్తున్న మీ ఎన్ని కేసులు వేయాలని ప్రశ్నించారు. 2014 నుంచి మొన్నటి వరకు నీ పరిపాలనలో తీసుకున్న నిర్ణయాలను తప్పుపడుతూ హైకోర్టు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిందో గుర్తు తెచ్చుకోవాలన్నారు. సాక్షత్తూ ప్రభుత్వ కార్యదర్శి,అనేక మండి అధికారులపై వేల కొద్ది దిక్కరణ కేసులున్న నువ్వు గవర్నర్‌పై సుప్రింకోర్టుకు వెళ్లడం సిగ్గు చేటు అన్నారు.
గవర్నర్ వ్యవస్థ పట్ల నీ సంకుచిత ధోరణి, అహంకారపూరిత విధానాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నాయన్నారు. గతంలో ఇదే విషయంపై హైకోర్టుకు వెళ్తే ఏం జరిగిందో గుర్తుకు తెచ్చుకుంటే మంచిదన్నారు. మీ వింత చేష్టలు, విచిత్ర నిర్ణయాలు, రాక్షస విధానాలను రాష్ట్రమంతా గమనిస్తుందని, ప్రజా కోర్టులో శిక్ష పడటం తథ్యం అన్నారు.

# మహిళలపై ఎమ్మెల్సీ కవితకు సడెన్‌గా ఎందుకు ప్రేమ పుట్టింది?

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవితకు సడెన్‌గా మహిళలపై ప్రేమ ఎందుకు పుట్టుకు వచ్చిందో రాష్ట్ర ప్రజలకు తెలుసని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ఎద్దేవా చేశారు. గురువారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి సారి అధికారంలోకి వచ్చినప్పుడు, కెసిఆర్ మంత్రి వర్గంలో మహిళలు లేనప్పుడు తన తండ్రిని కవిత ఎందుకు ప్రశ్నించలేదని డికె అరుణ మండిపడ్డారు. సిలిండర్ ధర పెరిగిందని ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు ముందు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వారి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నెరవేర్చాలని ప్రగతి భవన్ ముందు ధర్నా చేయాలని, రాష్ట్రంలో పెంచిన టాక్సులపై బిఆర్ఎస్ ముందు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మద్యం కేసులో అరెస్టు చేస్తారనే భయంతోనే ముందుగానే ప్రధాని నరేంద్రమోడిపై కవిత పనికిమాలిన ఆరోపణలు చేస్తున్నారని డికె అరుణ ద్వజమెత్తారు. అరెస్టు చేస్తే ప్రధానిపై ఆరోపణలు చేసినందుకే అరెస్టు చేశారని ముందస్తుగా ఇలాంటి వాతావరణం సృష్టించే ప్రయత్నాల్లో భాగమే ధర్నాలు, ఆరోపణలు చేస్తున్నారని డికె అరుణ విరుచుకుపడ్డారు. ముందుగా తెలంగాణ రాష్ట్రంలో పెంచిన విద్యుత్, ఆర్‌టిసి, లాండ్ రిజిస్ట్రేషన్, చార్జీలను తగ్గించాలని లేకపోతే రానున్న రోజుల్లో ప్రజలు ఈ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమని డికె అరుణ హెచ్చరించారు.

# గ్యాస్ ధరపై నిరసన వెల్లువ

>> సబ్సిడీని బిజెపి పూర్తిగా ఎత్తివేసిందని మండిపడ్డారు. గతంలో గ్యాస్ ధర రూ.400 ఉంటే బిజెపి గగ్గోలు పెట్టిందని, ఉపాధి హామీ పథకంలో రూ.30వేల కోట్లు కోత పెట్టారన్నారు. పిఎం కిసాన్ యోజనలో భారీగా లబ్దిదారులను తగ్గించారని, సంక్షేమ పథకాలపై కోతలు పెట్టి బిజెపి పేదల నడ్డి విరిస్తోందన్నారు. ఎన్నికల తర్వాత గ్యాస్ ధరలు పెంచడం ఆనవాయితీగా మారిందని, ఎన్నికలు రాగానే గ్యాస్‌పై 10పై తగ్గిస్తారని, ఎన్నికలు అయిపోగానే గ్యాస్‌పై రూ.100 పెంచుతున్నారన్నారు. బిజెపి అంటే భారత జనులను పీడించే పార్టీ అని, నిండా ముంచిన బిజెపిని ముంచేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి అన్ని వర్గాలను మోసం చేసిదని, కర్ణాటక ఎన్నికల తర్వాత మరోసారి గ్యాస్ ధరలు పెంచుతారని,మోడీ ప్రభుత్వానికి దేశ ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

**మోడి సర్కార్ పతనం వంటింటితోనే ప్రారంభం: మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**సరూర్‌నగర్:** కేంద్రంలో మోడి సర్కార్ పతనం మహిళల వంటింటి నుండే ప్రారంభం అవుతుందని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్ట ం చేశారు. వంట గ్యాస్ ధరలు పెంచి ఆర్థిక భారం మోపుతున్న మోడీ ప్రభుత్వాన్ని మహిళలే సాగనంపుతారని ఆమె అన్నారు. మోడి పుణ్యమా అని ప్రజలకు కట్టెల పొయ్యే దికు z అయ్యే దుస్థితి నెలకొందని ఆమె ఎద్దేవా చేశారు. పెరిగిన వంట గ్యాస్ ధరలను నిరసిస్తూ హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లెలగూడ సంద చెరువు కట్ట నుండి మీర్‌పేట్ చౌరస్తా వరకు వందలాది మంది మహిళలు, బిఆర్ఎస్ శ్రేణులతో పాదయాత్రలు చేస్తూ కట్టెల మోపు ఎత్తుకొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ ధరలు పెంచి సామాన్యుల నడి విరుస్తున్న ప్రధాని మోడి ప్రజలకు ఎలా దేవుడవుతాడని బిజెపి నేతలను ప్రశ్నించారు. సిలిండర్ ధర రూ.1155 వరకు పెంచిన బిజెపి నేతలు ఏ ముఖం పెట్టుకొని ప్రజల వద్దకు వస్తారని ఆమె అన్నారు. స్ట్రీట్ కార్నర్ సమావేశాలకు వచ్చే బిజెపి నేతలను పెంచిన గ్యాస్ ధరలపై నిలదీయాలని సబితారెడ్డి మహిళలకు పిలుపునిచ్చారు. ఇక సాలు మోడి ఇక నీకు సెలవు మోడీ అనే నినాదంతో మహిళలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దించాలని ఆమె సూచించారు. బిజెపికి మళ్ళీ ఓట్లు వేస్తే వంటింట్లో గ్యాస్ సిలిండర్ బదులు కట్టెల పొయ్యి పెట్టుకునే దుస్థితి దాపురిస్తుందని ఆమె హెచ్చరించారు. అనంతరం బిఆర్ఎస్ నేతలు మీర్‌పేట్ చౌరస్తాలో కట్టెల పొయ్యిని వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, మహిళాధ్యక్షురాలు పద్మారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.




**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** వేసవి కాలంలో ఎవరికి ఇబ్బంది లేకుండా శుద్ధి చేసిన మంచినీరు అందిస్తామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయార్‌రావు అన్నారు. గురువారం మిషన్ భగీరథ ఎండాకాలం సన్నద్ధతపై ఎర్రమంజిల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు.

# వేసవిలో శుద్ధి చేసిన మంచినీరు అందిస్తాం

## పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ఎండాకాలం నేపథ్యంలో నిరాటంకంగా నిర్వర్తించాల్సిన మంచినీటి సరఫరాపై అధికారులకు దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు.
ప్రతి ఇంటికి నల్లాల ద్వారా తాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. మూడు సంవత్సరాలలో మిషన్ భగీరథ పూర్తి చేసి మంచినీరు అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్ దక్కుతుందన్నారు. వేసవికాలంలో కూడా మంచినీటి సరఫరాలో ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశాలు ఇచ్చామన్నారు. రిజర్వాయలలో నీటి విలువలు తగ్గకుండా చూడాలన్నారు.
రిజర్వాయర్‌లలో నీటి విలువలు తగ్గకుండా చూడలన్నారు. అన్ని రిజర్వాయర్లు నిండి ఉండేలా ఇప్పుడే జాగ్రత్త పడండి అన్నారు. ఎండాకాలంలో కూడా నిర్దేశిత నీటిని ప్రజలకు నాణ్యతంగా అందించాలన్నారు. కరెంటు సమస్యలు వచ్చినా, నీటి సరఫరా ఆగవద్దు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడాలన్నారు. ఫిల్టర్ బెడ్లు, ట్యాంకుల క్లీనింగ్ సరిగా చేయాలన్నారు. అన్ని స్కూల్స్, అంగన్‌వాడీలు, ప్రభుత్వ కార్యాలయాలకు మంచినీరు అందాలన్నారు. ఈ సారి ఎండలు బాగా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో నీటి సరఫరాకు ఆటంకాలు లేకుండా, అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.



# ఇన్‌స్టాగ్రామ్‌లో 20 మిలియన్స్ మైలురాయి

## ఫస్ట్ సౌత్ ఇండియన్ యాక్టర్ ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్‌క్రేజ్‌కి సౌత్‌ఇండియాలో అభిమానుల అభిమానానికి అవధులు లేవు.. పుష్ప లాంటి బ్లాక్‌బస్టర్‌తో పాపులారిటీని నార్త్‌ఇండియానే కాకుండా ప్రపంచంలో అభిమానుల్ని సంపాదించుకున్నారు.. అభిమానులు ఆయన్ని కింగ్ ఆఫ్ సోషల్ మీడియా అని పిలుచుకుంటారు.. ఆయనసినిమాల కంటెంట్ ఏదైనా ఆన్‌లైన్‌లో విడుదలైతే చాలు సాధారణంగా అగ్రస్థానంలో ఉంటుంది.. అంతేకాదు పొరుగు రాష్ట్రాల్లో మరియు ఉత్తరాదిలో కూడ భారీ ఫాలోయింగ్‌ఉంది.. సోషల్‌మీడియాలో మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకున్నారాయన.. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఎక్కువ మంది ఫాలోవర్లను కలిగి ఉండటం ద్వారా 20 మిలియన్స్ మైలురాయిని సాధించిన తొలి దక్షిణ భారత నటుడుగా రికార్డు సాధించారు. అల్లు అర్జున్ అటు ఫ్యామిలీకి ఇటు అభిమానుల అభిమానానికి చాలా విలువనిస్తారు. వృత్తిపరంగా, వ్యక్తిగతంగా సోషల్‌మీడియాలో ఎపుడూ యాక్టివ్‌గా ఉంటారు. అతను తన భార్య స్నేహ మరియుల పిల్లలు ఆయాన్, అర్హాతో ఆయన చిత్రాలు మరియు వీడియోలను పంచుకోవటంలో ప్రసిద్ధిచెందారు. ఐకాన్‌స్టార్ ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న సీక్వెల్ పుష్ప ది రైజ్ చిత్రీకరణలో ఉన్నారు. పుష్ప దిరూల్ , ఎర్రచందనం స్మగ్లర్ అయిన పుష్పరాజ్ పాత్రను పోషించటం ద్వారా హాట్ ఫేవరేట్‌గా మారింది.

# బిగ్ అచీవ్‌మెంట్: 54కేంద్రాల్లో 50 రోజులు కంప్లీట్

ప్రతివారం అనే రిలీజ్‌లు స్క్రీన్స్‌కోసం పోటీపడుతున్న నేపథ్యంలో థియేట్రికల్ బిజినెస్ 2-3వారాల వ్యవహారంగా మారింది. ఈ తరుణంలో సినిమా50 రోజులపాటు నాన్‌స్టాప్‌గా థియేటర్‌లో నడపటం అరుదైన, పెద్ద విజయం.. నటసింహ నందమూరి బాలకృష్ణ వీరసింహారెడ్డి సినిమా థియేటర్లలో విజయవంతంగా 50 రోజుల రన్ పూర్తిచేఉకుంది. అన్నివర్గాలకు సంబంధిం



చిన అంశాలతో కూడిన మంచి కంటెంట్ చిత్రాలను పోటీతో సంబంధంలేకుండా ప్రేక్షకులు ఎల్లపుడూ ఆదరిస్తున్నారనే వాస్తవాన్ని నిరూపించింది.. ఈచిత్రం 23 డైరెక్టు, 34 షిఫ్టింగ్ థియేటర్లలో ఈ ఫీట్‌ను సాధించింది. ఇది బాలకృష్ణకు హయ్యస్ట్ గ్రాసర్‌గా నిలిచింది.. వీరసింహారెడ్డి పూర్తిగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ కాదు. గోపీచంద్ మలినేని దర్శకత్వం వహించిన ఈచిత్రంలో బ్రీత్ టేకింగ్ యాక్షన్‌తోపాటు ఫ్యామిలీ ఎమోషన్స్, అకట్టుకునే డ్రామా సమపాళ్లలో ఉన్నాయి.. బాలకృష్ణ తండ్రి, కొడుకులుగా ద్విపాత్రాభినయం చేశారు. శ్రుతిహాసన్ కథానాయికగా నటించింది.. హనీరోజ్, వరలక్ష్మీశరత్‌కుమార్, దునియా విజయ్ కీలకపాత్రల్లో నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించింది..థమన్ సంగీతం ఒక చార్ట్‌బస్టర్ అల్బమ్‌ను అందించారు.

# 'మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి'

'బాహుబలి'తో దేవసేనగా ప్రపంచ వ్యాప్తంగా తిరుగులేని గుర్తింపు తెచ్చుకున్న స్వీటీ బ్యూటీ అనుష్క..మోస్ట్ టాలెంటెడ్ అన్పించుకున్న జాతిరత్నం నవీన్‌పోలిశెట్టి జంటగా నటించిన సినిమా ఫస్ట్‌లుక్ టైటిల్ ను విడుదల చేశారు. వీరి కలయికలో సినిమా అనౌన్స్‌మెంట్ అయిన పుడే పరిశ్రమతోపాటు ప్రేక్షకుల్లో కూడ ఓ రకమైన ఆసక్తి ఏర్పడింది. ఆ ఆసక్తిని రెట్టింపు చేసేలా ఫస్ట్‌లుక్ టైటిల్‌ను అనౌన్స్‌చేసింది యూనిట్.. అనుష్క, నవీన్ పేర్లు కలిసి వచ్చేలా.. చూడగానే ఆకట్టుకునేలా ఈచిత్రానికి మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి.. అనే టైటిల్‌ను ఖరారుచేశారు. ఈ టైటిల్‌కు



అన్నివర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది.. చాలా క్యాచీగా ఉండటం తో పాటు సినిమా కథకు కూడ ఈ టైటిల్ సరిగ్గా సరిపోయేలా ఉంటుంది అంటోంది మూవీ టీం.. ఈసినిమాలో నవీన్ సిద్ధు పొలిశెట్టి అనే స్టాండప్ కమెడియన్‌గా అనుష్క, అన్విత రవళిశెట్టి అనే చెఫ్ పాత్రలో నటించారు. పి.మహేష్‌బాబు దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్ నిర్మించింది. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో గతంలోఅనుష్క ప్రధానపాత్రలో నటించిన 'భాగమతి' బాక్సాఫీసు ను షేక్ చేసిన సంగతి తెలిసిందే.. ఇపుడు రాబోతున్న ఈ చిత్రాన్ని కూడా అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చేలా రూపొందించారు దర్శకుడు పి.మహేష్‌బాబు.. నిశ్శబ్దం చిత్రంలో అద్భుత నటనతో ఆకట్టుకున్న అనుష్క , తన ఇమేజ్‌కు తగ్గట్టుగా అద్భుతమైన స్క్రిప్టు కావటంతో కొంత గ్యాప్ తీసుకుని ఈ పాత్రకు ఓకే చెప్పారు. ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, జాతిరత్నాలు సినిమాలతో యువతరంతోపాటు అన్నివర్గాల ప్రేక్షకుల చేత మంచి నటుడిగా ప్రశంసలు అందుకున్న నవీన్ పోలిశెట్టి కూడ గ్యాప్ తర్వాత వస్తున్న సినిమా ఇది.. ఈచిత్రం ఈ వేసవికి తెలుగుతోపాటు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.. భారీ అంచనాలతో ఆసక్తికరమైన కలయికలో రాబోతున్న ఈచిత్రానికి రథన్ సంగీతం అందిస్తున్నారు.




# సూపర్‌స్టార్ స్టన్నింగ్ న్యూ లుక్

సూపర్‌స్టార్ మహేష్‌బాబు దేశంలోనే మోస్ట్ డిజైరబుల్ మ్యాన్.. మహేష్ తన ఫిట్నెస్‌తో చాలా సార్లు ఆశ్చర్యపరిచారు. మహేష్‌బాబు ఫిట్నెస్ ఫ్రీక్ అని చాలా మందికి తెలియదు.. పర్ఫెక్ట్ ఫిజిక్‌ను మెయింటెన్ చేయటానికి రెగ్యులర్‌గా జిమ్ చేస్తారు. మహేష్ తన బాడీని చక్కటి టోన్‌తో ఉంచుతారు. నిరంతరం శరీరపై శ్రద్ధ చూపిస్తారు.. మహేష్ డెడికేషన్ ఇతరులకు స్ఫూర్తిని ఇవ్వడంలో సహాయపడుతుంది.. ఆయన స్టన్నింగ్ న్యూలుక్‌తో అభిమానులను అలరించారు. గ్రీక్‌గాడ్‌గా కన్పిస్తున్న ఈ ఫొటో సోషల్‌మీడియాలో ప్రతి ఒక్కరినీ మెస్మరైజ్ చేస్తోంది.. వెస్ట్ , షార్ట్స్ ధరించి తన బైసప్స్‌ను చూపించారు. జిమ్ వర్కవుట్స్ కారణంగా మహేష్ చార్మ్‌ను కోల్పోలేదు.. నిజానికి మహేష్ గతంలో కంటే మరింత ఆకర్షణీయంగా కన్పిస్తున్నారు. ప్రస్తుతం మహేష్‌బాబు ఎస్‌ఎస్‌ఎంబి 28లో నటిస్తున్నారు. ఈచిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు.

# 'బేబీ' మూవీ పాటతో ఆర్య దయాళ్ తెలుగుతెరకు పరిచయం

ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య నటించిన సినిమా 'బేబీ'.. సాయి రాజేష్ డైరెక్టు చేసిన ఈచిత్రాన్ని ఎస్‌కెఎన్ నిర్మించారు.. ఈసినిమా నుంచి ఆ మధ్య విడుదలైన ' ఓ రెండు ప్రేమ మేఘాలిలా..' పాటకు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారి నుంచి గొప్ప స్పందన



వచ్చింది. విజయ్ బుల్గానిన్ సంగీతం అందించారు. మెలోడీగా ఎంతోమందికి ఫేవరేట్ సాంగ్‌గా నిలిచింది.. ఇక అంతకు మించిన మెలొడీతో మరో పాటతో సిద్ధమైంది బేబీ యూనిట్.. ఈసారి మలయాళంలో మోస్ట్ ఫేమస్ సింగర్‌గా పేరు తెచ్చుకున్న ఆర్య దయాళ్ చేత ఈ ఈచిత్రంలోని రెండో పాటను పాడించటం విశేషం.. ఓ పెద్ద బెడ్జట్ సినిమా పాట లాగా ఆర్యదయాల్ పాడుతుండగా, ఈ గీతాన్ని వీడియో గానూ చేశారు, త్వరలోనే ఈపాటను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా సింగర్ చేత చేయించిన లిరికల్ వీడియో పూర్తయింది. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు సాయి రాజేష్ మాట్లాడారు..బేబీ ఫస్ట్‌సాంగ్ పెద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిందన్నారు. ఇప్పటి వరకు అన్ని డిజిటల్ ఫ్లాట్‌ఫామ్స్‌లో 20 మిలియన్ వ్యూస్ సంపాదించుకుందన్నారు.. ఇపుడు రెండో పాటను సింగర్ ఆర్యచే పాడించటం జరిగిందన్నారు. మొదటి పాటకు మించి ఇది హిట్ అవుతుందన్నారు. ఈ పాట తర్వాత తెలుగు ప్రజలు ఆమె వాయిస్‌తో ప్రేమలో పడతారని అన్నారు. నిర్మాత ఎస్కేఎన్ మాట్లాడుతూ, ఈచిత్రం మంచి మ్యూజికల్ హిట్ అవుతుందనే నమ్మకంతోఉన్నామన్నారు. రెండో లిరికల్ సాంగ్‌ను త్వరలోనే విడుదల చేస్తామన్నారు. సింగర్ ఆర్యదయాల్ మాట్లాడుతూ, తెలుగు పాట కోసం ఇంత మంచి భాష నేర్చుకోవటం సంతోషంగా ఉందన్నారు. రికార్డింగ్ అంతా చాలా ఫన్నీగా జరిగిందన్నారు. కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని తదితరులు మాట్లాడారు. ఈచిత్రాన్ని త్వరలో విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# మిస్టిక్ థ్రిల్లర్ 'విరూపాక్ష' టీజర్



చరిత్రలో ఇలాంటి సంఘటన జరగటం ఇదే మొదటిసారి అని సాయిచంద్ ఓ విషయాన్ని గురించి ప్రస్తావించారు. అదే సమయం లో ఓ జీపు అడవి మార్గం గుండా ప్రయాణించి ఓభవంతి ముందు ఆగుతుంది. అదే సమయంలో దీనికి పరిష్కారం ఉందా? లేదా? అని ఓ వ్యక్తి సాయి చందన్‌ను ప్రశ్నించగా.. దీని నుంచి బయట పడటానికి మనకు ఒకే ఒక మార్గం ఉందని సాయిచంద్ మార్గాన్ని చెబుతారు. సాయిచంద్ చెబుతున్న సమస్యకు పరిష్కారం ఏంటనేది తెలియాలంటే విరూపాక్ష సినిమాచూడాల్సిందే అంటున్నారు మేకర్స్.. సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం విరూపాక్ష.. కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పి, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బాపినీడు.బి సమర్పణలో ప్రముఖ నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్‌ఇండియా రేంజ్‌లో ఈచిత్రాన్ని ఏప్రిల్ 21న భారీఎత్తున రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. గురువారం విరూపాక్ష టీజర్‌ను పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ విడుదల చేశారు.1990లో జరిగే కథలో ఓ ప్రాంతంలోని ప్రజలు విచిత్రమైన సమస్యతో బాధపడుతుంటారని టీజర్‌ను చూస్తే తెలుస్తోంది.. ప్రశ్న ఎక్కడ మొదలైందో సమాధానం అక్కడే వెతకాలని , ఏదో పుస్తకాన్ని హీరో చదువుతుండటం , ప్రమాదాన్ని దాటటానికి నా ప్రయాణం అని హీరో సాయిధరమ్‌తేజ్ చెప్పటం వంటి సన్నివేశాలు ఆకట్టుకున్నాయి.. సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. స్టార్ డైరెక్టర్ సుకుమార్ స్క్రీన్‌ప్లే అందించటం విశేషం.



# నటుడిగా నాకిది ఒక సవాల్.

భారతీయ చిత్ర పరిశ్రమలో మోస్ట్ పాపులర్ స్టార్స్‌లో ఒకరైన వెంకటేష్ దగ్గుబాటి నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'రానా నాయుడు'తో స్ట్రీమింగ్‌లోకి అడుగుపెట్టటానికి సిద్ధంగా ఉన్నారు.. ఈ సిరీస్ యాక్షన్ క్రైమ్ డ్రామా అభిమానులకు థ్రిల్లింగ్ వాచ్ అని భరోసా ఇచ్చింది.వెంకటేష్ కెరీర్‌లో రానా నాకయుడు ఒక ముఖ్యమైన మైలురాయి.. ఎందుకంటే ఇది లాంగ్ స్టోరీ థ్రిల్లింగ్ టెల్లింగ్ ప్రపంచం లోకి వెంకటేష్ మొదటి ప్రయత్నం మాత్రమే కాదు. వెంకటేష్ అన్నయ్య సురేష్‌బాబుగారి అబ్బాయి రానాతో కలిసి నటిస్తున్న తొలి ప్రాజెక్టు.. కెరీర్‌లో ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించిన వెంకటేష్ ఈ సిరీస్‌లో నాగనాయుడు పాత్రలో కన్పించనునాన్రు. తన అబ్బాయితో తలపడే పాత్ర ఇది.. తండ్రి కొడుకులుగా ఇద్దరూపోటీపోటీ పాత్రలు చేస్తున్నారు. ఈ సిరీస్ కోసం పనిచేసిన తన అనుభవం, స్ట్రీమింగ్ ఫార్మాట్ విశేషాలను వెంకటేష్ పంచుకున్నారు. ఇది ఇప్పటి వరకు నాకు ఒక ఎగ్జయిటింగ్ ప్రయాణం . సిరీస్‌లో పనిచేయటానికి ఒక చిత్రంలో పనిచేయటానికి చాలా తేడా ఉంటుం ది.. కథ చెప్పి వేగం శైలికి అలవాటు పడటానికి కొంత సమయం తీసుకుంది అని అన్నారు. నెగిటివ్ పాత్రను పోషించటం నా వరకూ రిఫ్రెష్ మార్పు.. క్రాఫ్ట్ యొక్క కొత్త కోణాలను అన్వేషించటానికి దోహదపడింది.. సంక్లిష్టమైన పాత్రలు నన్ను ఆకర్షిస్తాయి.. రానా నాయుడు లో చేసింది కూడ అలాంటి పాత్రే. పూర్తిగా భిన్నమైన వ్యక్తిత్వం ఉన్న పాత్రను పోషించటం సవాలుగా అన్పించి నప్పటికీ ఈ పాత్ర తృప్తిని ఇచ్చింది అన్నారు. రానాతో పంచు కోవటం గురించి మాట్లాడుతూ రానాకి ఎదురుగా వార్ చేయటం అంత సులువు కాదు. నటుడిగా నాకిది ఒక సవాల్.. ఆఫ్ స్క్రీన్ మాకు గొప్ప ఈక్వేషన్ ఉంది. బాబాయ్ అబ్బాయి కంటే మేం స్నేహితుల లాంటి వాళ్లం.. కానీ తెరపై, ఒకరంటే ఒకరికి పడని తండ్రీ కొడుకులుగా వార్ ఈక్వేషన్ తీసుకురావటం కష్టం.. ఒక నటుడిగా ఆర్ట్‌లో ఇది చాలా సంతోషకరమైన భాగం.. ఇప్పటి వరకు అనుభవించని పరిస్థితులను, భావోద్వేగాలతోపాటు ప్రేక్షకులు పాత్రలతో కనెక్ట్ అవుతారు. ఇది కచ్చితంగా మా ఇద్దరికీ కొత్త ప్రయత్నం మేం కలిసి పనిచేశాం.. మా పాత్రలకు జీవం పోయటానికి ఒకరికొకరు సూచనలు తీసుకున్నామన్నారు. రానానాయుడులో వెంకటేష్‌ను ప్రేక్షకులు మును పెన్నడూ చూడని పాత్రలో చూస్తారు. గ్రిప్పింగ్ కథాంశం, హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు , పవర్‌హౌస్ ఫెర్ఫామెన్స్ కోసం మంచి క్రైమ్ డ్రామాను ఇష్టపడే అందరూ తప్పక ఈ సిరీస్ చూడాలని మేకర్స్ కోరారు. ఈనెల 10 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతోంది.

**బాబాయ్ అబ్బాయి కంటే మేం స్నేహితుల లాంటి వాళ్లం.. కానీ తెరపై, ఒకరంటే ఒకరికి పడని తండ్రీ కొడుకులుగా వార్ ఈక్వేషన్ తీసుకురావటం కష్టం.. ఒక నటుడిగా ఆర్ట్‌లో ఇది చాలా సంతోషకరమైన భాగం..**

# యాక్షన్ థ్రిల్లర్‌గా 'గ్రంథాలయం'

వైష్ణవి శ్రీ క్రియేషన్స్ పతాకంపై విన్నుమద్దిపాటి, స్మిరితరాణి బోర, కాలికేయ ప్రభాకర్. కాశీవిశ్వనాథ్, డాక్టర్ భద్రం , సోనియాచౌదరి నటీనటులుగా సాయిశివన్ జంపాన దర్శకత్వంలో ఎస్.వైష్ణవిశ్రీ నిర్మిస్తున్న కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్ 'గ్రంథాలయం'.. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుంది.. మార్చి 3న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్, బిగ్‌బాస్‌ఫేమ్ వినయన, బి.విఎస్ రవి, ఓబుళ సుబ్బారెడ్డి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, డిఎస్‌రావ్ తదితరులతో పాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.. బివిఎస్‌రవి, బెక్కం వేణుగోపాల్ చేతులమీదుగా బిగ్ టిక్కెట్‌ను విడుదల చేశారు. ప్రమోషన్లలో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో ఒక క్యాంపెయిన్‌ను ఏర్పాటుచేశ్శారు. గ్రంథాలయం టీం ఇచ్చిన క్లూను గెస్ చేసినవారిలో కొందరిని



సెలక్ట్ చేసి వారిలోని 10 మందికి సిల్వర్ కీ చైన్, విన్నర్ అయిన వారికి 1 గోల్డ్ కీచైన్ ఇవ్వటం జరుగుతుంది. అలా విన్ అయిన గణేష్ అనే వ్యక్తికి రూ.లక్ష విలువైన గోల్డ్ కీచైన్‌ను ఇస్తామని నిర్మాత అనౌన్స్ చేశారు. ఈసందర్భంగా విన్నర్ గణేష్ మాట్లాడుతూ, ఈ క్యాంపెయిన్‌లో పార్టిసిపేట్ చేసి గెలుచుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. చిత్ర దర్శకుడు సాయి శివన్ మాట్లాడుతూ, కల కన్న కథ ఇది అని ఇంతకుముందే చెప్పామని, నేను సినిమాచేద్దాం అని కలలు కన్నానని అన్నారు. కానీ నా కొచ్చిన కలను కథగా రాస్తానని అనుకోలేదన్నారు.. అలా రాసేలా ప్రేరేపించిన కథే ది మహా తంత్ర్ మిస్ట్రీ ఆఫ్ డెత్.. అన్నారు. ఇది కొత్త కంటెంట్ చాలా స్ట్రాంగ్‌గా ఉంటుందన్నారు. హీరో విన్ను నేను వైరం సినిమా ద్వారా కలుసుకోవటం జరిగిందన్నారు. మమ్మల్ని నమ్మి వైష్ణవిశ్రీ క్రియేషన్స్ ఖర్చుకు వెనుకాడకుండా ఈసినిమానునిర్మించిందన్నారు. ఇలాంటి మంచిసినిమా చేసే అవకాశం కల్పించినందుకు వారికి ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో బెక్కం వేణుగోపాల్, నిర్మాత అయ్యప్ప అల్లంనేని, హీరో విన్ను, హీరోయిన్ స్మిరితరాణి తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటోలుక్: ఐశ్వర్య మీనన్

# పోషకాల జొన్నలు !

అధిక బరువుతో బాధపడేవారు దాన్ని తగ్గించుకోవడానికి వివిధ ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరు విపరీతమైన వర్కవుట్లు చేస్తే, మరికొందరు ఆహారపుటలవాట్లు మార్చుకుంటారు ఇంకొందరైతే బరువు తగ్గాలని తిండి కూడా మానేస్తుంటారు. అయితే ఇలా నోరు కట్టేసుకొని బరువు తగ్గించుకునే బదులు కొన్ని రకాల చిరుధాన్యాలను ఆహారంలో చేర్చుకోవడం మేలంటున్నారు. పోషకాహార నిపుణులు. ప్రత్యేకించి జొన్నలతో చేసిన వంటకాలను తరచుగా తీసుకోవడం ద్వారా బరువును అదుపులో ఉంచుకోవచ్చుంటున్నారు.

- జొన్నల్లో గ్లూటెన్ ఉండదు. కాబట్టి ఇది అందరికీ మంచి ఆహారం.
- ఫైబర్ పుష్కలంగా ఉండే జొన్నలు జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తాయి.
- రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ఇవి తోడ్పడతాయి.



- ప్రొటీన్లు సమృద్ధిగా ఉండే జొన్నల్ని ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఎక్కువ సేపు పొట్ట నిండుగా ఉండేలా చూసుకోవచ్చు. బరువు అదుపు చేసుకోవడానికి ఇదీ ఓ మార్గమే.
- ఐరన్, మెగ్నీషియం, కాపర్ క్యాల్షియం, జింక్, విటమిన్ బి-3 లాంటి పోషకాలు పుష్కలంగా ఉండే జొన్నలు ఎముకల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి.
- జొన్నల్ని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం పొందచ్చు.
- రక్తనాళాల్లో చెడు కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయులను పెంచడంలో జొన్నలు సహకరిస్తాయి. తద్వారా గుండె సంబంధిత సమస్యల ముప్పు తగ్గుతుంది. శరీరంలో శక్తి స్థాయుల్ని పెంచడానికి, రక్తప్రసరణను మెరుగుపరచడానికి జొన్నలు తోడ్పడతాయి.

**జొన్న రొట్టెలు ...** ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలున్న జొన్నలతో వివిధ రకాల వంటకాలు తయారుచేస్తుంటాం. అయితే అన్నింటికంటే సులభంగా జొన్న రొట్టెలు చేసుకోవచ్చు. ఇందుకోసం.

**కావాల్సినవి....** 1. జొన్నపిండి-రెండు కప్పులు, వేడి నీళ్లు - సరిపడా

**తయారీ ...** ఒక గిన్నెలోకి జొన్న పిండిని తీసుకోవాలి. ఇందులోకి కొద్దికొద్దిగా వేడి నీళ్లు పోస్తూ చపాతీ పిండిలా కలుపుకోవాలి. దీన్ని ఓ అరగంట పాటు పక్కన పెట్టాలి. ఆపై పిండిని మరోసారి కలుపుకొని రొట్టెల్లా ఒత్తుకోవాలి. లేదంటే చపాతీ కర్రతోనైనా చేసుకోవచ్చు. ఆపై మీడియం సైజు మంట మీద ఇనుప పెనంపై వేసి, నీళ్లు అద్దుతూ రెండు వైపులా కాల్చుకోవాలి. ఇలా సిద్ధమైన జొన్న రొట్టెల్ని ఏ కూరతో, చట్నీతో తిన్నా అమృతంలా ఉంటాయి. ❑



**చెలి చిట్కా:** గాజు సీసాలు మురికిపట్టి ఉంటే అందులో బంగాళ దుంపలని ఉడికిం చిన నీటిని వేసికడి గితే మెరిసి పోతా యి. ❑



# పరిపూర్ణ మహిళలుగా ఎదుగుదాం

'వనిత లేనిదే పురుషునకు లేదు ఘనత ! మగవాడు లేనిదే మగువకు లేదు విలువ'. వనితలు వెలుగు దివ్వెలుకారే?! ప్రకృతిలో స్త్రీ పురు షులు సమాజవికాస శకటానికి రెండు చక్రాలు శరీర నిర్మాణములో ప్రకృతిలో స్త్రీ కన్నా పురుషుడు బలిష్ఠుడై ఉండచ్చుగాక, మేధలో, విచక్షణా జ్ఞానంలో,, ఓర్పు, నేర్పుతో స్త్రీ కంటే మిన్నకాదన్నది లేదు. అన్ని రంగాల్లో అంతరిక్షంలోకి కూడా దూసుకుపోతూ మగధీరుల నధిగమించడం, వారితోధీటుగా, మరింత అకుంఠిత దీక్ష, అంకిత భావాలతో సేవలందిందిస్తూ దేశప్రగతికి తోడ్పడుతూ మహిళలు తమ ఆత్మ విశ్వాసాన్ని చాటిచెబుతున్నారు కీలకరంగమైన రక్షణ శాఖ అలనాడు, మరి ఇప్పుడు యూనియన్ బడ్జెట్‌ను అందించే ఆర్థిక శాఖామాత్యులుగా మహిళకు బాధ్యత అప్పగించారంటే మహిళలుగా మనకు ఎంత గర్వ కారణం! స్త్రీలకు 'అహం' అసూయలేమిటి? పసిబిడ్డ కూడా ఎదుటి వారి బిడ్డను తన తల్లి ఎత్తుకున్నా, మరో ఇంటి బిడ్డను ముద్దాడిన భరించలేదు అంత లేత వయస్సులో, అంటే పదహారు నెలల పసి బిడ్డలో ఈ 'మత్సరం' పుడుతుందంటారు మనస్తత్వ శాస్త్రజ్ఞులు! అలా అంకురించిన మత్సరం అనేక విధాలా ఊడలుబారి, మహా వృక్షమై చాలా మందిలో మనశ్శాంతిని దూరం చేస్తుంది అసలు 'మత్సరం' అంటే ఏమిటి? ఎదుటి వారి ఆధిత్యకతను, విజయాన్ని ప్రత్యేకతలను భరించలేకపోవడం, సహించలేక పోవడం, తనకు లేనిదానిని గూర్చి మదనపడడమే మత్సరం? ఈ ఈర్ష్య పెరిగి ద్వేషం, జుగుప్స, పగలోకి కూడా దింపుతుంది. ఇది మూడొంతులు ఆడావారిలోనే కనబడుతుం టుంది. 'అసూయ ముందు పుట్టిందా, అతివముందా? అంటే అతిశయోక్తి కాదు. స్త్రీకి, సాటి స్త్రీపై అంత మాత్సర్యం అసూయ జుగుస్సలు కూడదు. తమ లోపాలను ఆ నలుగురు ఎక్కడ చెప్పుకుని నవ్వుకుంటున్నారే మోననే అపోహకూడా, ఆ అసూయకు కారణమనుకోండి. 'ముదితల్ నేర్వగరాని విద్యగలదేముద్దా రానేర్పింపగన్!' అన్నారు. అన్ని రంగాలలో సమానముగారాణిస్తున్నాము కాకపోతే ఈ గడ్డ మీద ఆదైవం అందర్నీ సమానముగా సృష్టించలేదు. ఒక చేతి వేళ్లే సమంగా లేవుకదా? అది గ్రహించి మనకున్నదానితో తృప్తి పడడం నేర్చు కుందాము. మనకంటే దైన్య స్థితిలో వున్నవారిని చూసి తృప్తిపడదాము. ఎదుటి వారిలోని విజయం, సామర్థ్యాలను సహృదయంతో గౌరవించడం నేర్చుకుందాము. వారి స్థాయిని అందుకేనెందుకు మేధా వ్యుత్పత్తులతో శ్రమించి ప్రయత్నించండి. సాధించలేని దేమీవుండదు. స్త్రీకి స్త్రీయే శత్రువంటారు. వారిని మీ సంకుచిత పలుకులతో, ప్రవర్తనతో అధఃపాతాళానికి త్రొక్కడానికి వ్యర్థ ప్రయత్నాలు చేసి, మీ అమూల్య సమయాన్ని జీవితాన్ని వృధా చేసుకోకండి. మీ మనశాంతికి దూరం కాకండి మనస్సుకి మత్సరం ఒక రుగ్మత! వ్యతిరేక ఎమోషన్! బాల్యమునుండి బాలికలకే కాదు పాజిటివ్ ఆలోచనలకు, సరైన అవగాహనకు నిజాయితీగల జీవనసరళికి బాలురు కూడా అలవాటుపడేలా ప్రయత్నించండి. మానవునిలో కరుణను దయను ఎందుకు సృష్టించలేకపోతోంది జెనెటిక్‌గా సంతరించిన, పరిసరాల ప్రభావం వాళ్ల తోటి విద్యార్థులు వలన స్వతహాగా ఆ లక్షణాలు కొరదవచ్చు. ఇలాంటి ప్రేమ, భక్తి వినమ్రత తపన, వివేకం, వైరాగ్యం, సాహసం, అణకువ, శరణాగతి మొదలైన స్వాభావిక ఆధ్యాత్మిక లక్షణాలు అలవడాలంటే ముఖ్యముగా మహిళలమైన మనం బహుముఖంగా క్షమించే మన శారీరక, మానసిక సమతౌల్యతకు 'ధ్యానం' చేయాలి, అది కూడా, హృదయం మీద మెడిటేషన్, ఎందుకంటే ఎమోషన్లకు కాణాచి అయిన ఆ హృదయం మీద ధ్యానం మన మానసికశారీరక సమతౌల్యతకు ఇంతేనా దోహదం చేస్తుంది. ప్రయత్నించండి .మగువలూ మగవారితో సమానహక్కులంటూ కూడా దిగజారిపోకండి. రిజర్వేషన్‌లో ఎన్నో సదస్సులు, ప్రతిపాదనలు, రిజర్వేషన్ ఒకరివ్వడమేమిటి? మనం వారిని అడుకోవడమేమిటి? మనం మహిళలం. అందుకు పోరాడమేమిటి, వారే రేజర్వేషన్లు ఇవ్వాలి. అంటూ మహిళలకు విచ్చేసి లోక్‌సభ స్పీకర్సు అందుకు అడ్డుపడుతున్న వారికి తనదైన శైలిలో అంటించారు. దేశము, అభ్యుదయం, ప్రగతి ఇవన్నీ ఒక పాతపాట మాత్రమే!



అవినీతి, లంచగొండితనం అత్యాచారాలు, భ్రూణహత్యలు అమానుషముగా మగువలు, చిన్నారి బాలికలకు సహితం, కన్నెసి వావివరుసాలేక కామాంధ్యుచేతుల్లో హతమావు తున్న నేటి మృగతుల్యుల చర్యలకు సభ్యసమాజం సిగ్గుపడేలా మహిళాలోకానికి అశాంతి, అభద్రత, నిర్భయచట్టాలున్నా మహిళకు దశదిశలు లోపిస్తుంటే, నిరాశావాదులౌతున్న ఈ రోజుల్లో, అంతర్జాతీయ మహిళాదినోత్సవం జరుపుకుంటాన్నాం. మహిళలు ఎంత విద్యావతులైనా, ఉద్యోగస్తులైనా, మన సమాజంలో మనతోబాటు మన ఆడవారి సమస్యలకు స్పందనతో పరిష్కారానికి భాగస్వాములౌతున్న అన్నయ్యలు, తమ్ముళ్ల ఆడవారి అభ్యుదయానికి చేయూతనిందిస్తున్న వారిపై విశ్వాసం పెంచుకోండి! మహిళల్లో మత్సరం మన అభ్యుదయానికి సాధికారతకు గొడ్డలి పెట్టుసుమా! ఐక్యత అవసరం! పురుషుల సాహచర్యముతో సంఘటితముగా ఆత్మరక్షణ మార్షల్ ఆర్ట్స్ యోగ, క్రీడలపై మొగ్గు చూపుతూ పిల్లలు ఎదిగేలా అపురూపమైన ఆడజన్మకు సార్థకతను అందుకుని 33 శాతముకాదు అహం మత్సరం మన మహిళాలోకం పట్ల సఖ్యతగా పరిపూర్ణ మహిళలుగా చాటి చెబుదాము. 364 రోజుల్లో మనకిచ్చిన ఈ ఒక్కరోజును మహిళామాత్సకలను సంస్మరించుకుంటూ వేడుకలు జరుపుకుందాము. అంతర్జాతీయ మహిళాలోకానికి శుభాకాంక్షలతో..

**- శ్యామలాదేవి పరిమి**

# శిరోజాలకు సూపర్ ఫుడ్స్..

ఒత్తైన జుట్టు ముఖ సౌందర్యాన్ని రెట్టింపు చేస్తుంది. అందంలో భాగమైన శిరోజాలు ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని ప్రత్యేకమైన ఆహారాలను తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఇవి శిరోజాలకు సూపర్‌ఫుడ్స్‌లా పనిచేస్తాయని చెబుతున్నారు.



**చేపలు..** ప్రొటీన్లు, విటమిన్‌డి, ఒమేగా-3 ఫాటీ యాసిడ్స్ వంటివి ఇందులో ఉంటాయి. చుండ్రు దరిచేరకుండా మాడును ఆరోగ్యంగా ఉంచు తాయి. చర్మకణాలకు కావాల్సిన పోష కాలను అందిస్తాయి. దీంతో శిరోజాలు రాలేసమస్య దూరమై,ఒత్తుగా పెరుగుతాయి.

**పప్పులు..** జింక్, మెగ్నీషియం పుష్కలంగా ఉండే పప్పు ధాన్యాలు శిరోజాలకు తగినంత పోషకాలను అందించడానికి దోహదపడ తాయి. వీటిలోని బయోటిన్ జుట్టు పెరుగు దలకు ఉపయోగ పడుతుంది. అలాగే అల్పాహారంగా పాలు లేదా పెరుగు కలిపి ఓట్‌మీల్‌ను తీసుకుంటే చాలు. శిరోజాలకు కావాల్సిన పోషకాలు అంది ఆరోగ్యంగా ఉంటాయి.

**బియ్యం..** బాస్మతి బ్రౌన్, ఉప్పుడు బియ్యంలో విటమిన్ బి పుష్కలంగా ఉంటుంది. చర్మకణాల అభివృద్ధికి ఇది తోడ్పడుతుంది. దీనివల్ల జుట్టు బలంగా, ఒత్తుగా పెరుగుతుంది. అలాగే గుడ్లు తీసుకోవడంతో వెంట్రుకలకు కావాల్సిన ప్రొటీన్లు అందుతాయి. దీంతో జుట్టు రాలే సమస్యకు దూరంగా ఉండొచ్చు.

**క్యారెట్..** కెరటిన్, ఏ విటమిన్ ఇందులో సమృద్ధిగా ఉంటాయి. వీటి ద్వారా కావాల్సినని పోషకాలు చర్మానికి చేరి ఆరోగ్యంగా ఉంచుతాయి. మాడుపై చుండ్రు, దురద వంటి సమస్యలను పోగొట్టి జుట్టు రాలడాన్ని తగ్గి స్తాయి. అలాగే ఓట్స్‌లోని బి విటమిన్, జింక్ పుష్కలంగా ఉండి శిరోజాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతోపాటు ఆకుకూరలను రోజు ఆహారంలో చేర్చుకుంటే వీటిలోని ఎ,సి విటమిన్లు సహా జింక్, మెగ్నీషియం, ఐరన్ వంటి ఖనిజ లవణాలు జుట్టు ఒత్తుగా పెరిగేలా చేస్తాయి.

**పలు పోషకాలను..** ఒమేగా-3 ఫాటీ యాసిడ్స్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషియం, సోడియం, జింక్ సహా ఎబిసికెఇ విటమిన్లు మెండుగా ఉండే చిలగడదుంపలను ప్రతిరోజూ ఆహారంలో ఉండేలా జాగ్రత్తపడాలి. అలాగే ఐరన్, జింక్, బి విటమిన్ ఉండే బటానీలను కూరలకు జత చేస్తే చాలు జుగ్గుకు కావాల్సిన పోషకాలు అందుతాయి. ❑

# లాన్ పెంపకంలో కిటుకు..

ఆకు పచ్చటి లాన్‌తో ఇంటికి ఎంతో అందం వస్తుంది. అందుకే కొందరు సింథటిక్ గ్రాస్ కార్పెట్లు పరుస్తోంటే ఇంకొందరు నర్సరీలో గడ్డి పట్టీలు కొని తెస్తున్నారు. మరికొందరు సొంతంగా లాన్ పెంచుతున్నారు. ఆదాయ మార్గంగానూ మార్చుకుంటున్నారు. మరి లాన్ పెంపకంలో కిటుకులేంటో చూడండి.

- తేమను భరించే గచ్చు మీద తడి మట్టి పోసి సమంగా సర్ది బెడ్ తయారు చేసి గడ్డినారు నాటాలి. విత్తనాలు అన్నిసార్లూ మేలైనవి కాకపోవచ్చు. గడ్డి మొక్కలు స్థిరపడే వరకూ స్ప్రింక్లర్‌తో మాత్రమే నీళ్లు చిలకరించాలి. లేదంటే మట్టిలోంచి బయటికొచ్చేస్తాయి. అప్పుడప్పుడు ఆవుపేడను నీళ్లలో కలిపి జల్లితే గడ్డికి తెగులు పట్టదు. ఏపుగా పెరుగుతుంది. మూడు నెలలకోసారి లాన్‌ను ట్రిమ్ చేయాలి. చదరపు అంగుళం స్థలంలో ఆరు మొక్కలు పెరుగుతూయి.
- లవణాలున్న నేల లాన్‌కు అనుకూలం. ఇంటి ముంగిట కొద్ది స్థలమే ఉంటే కొంత మేర గుండ్రంగా లాన్ ఏర్పాటు చేసి కుర్చీలు అమర్చుకుంటే సరి. పూలమొక్కలు, పండ్ల చెట్లు ఉన్న దగ్గర లాన్ వంపు తిరిగి చూడటా నికి చాలా బాగుం టుంది. మధ్యలో బర్డ్‌బాత్ అమరిస్తే ఆ అందమే వేరు. టెర్రస్ మీద, బాల్కనీలో ఉన్న కొద్ది స్థలంలో కూడా లాన్ ఏర్పాటు చేయొచ్చు. ఆ పచ్చిక మీద కాసేపు విశ్రాంతి తీసుకుంటే మనసూ, మెదడూ కూడా సేదతీరతాయి. ❑



# స్వామి కటాక్షం

దేవాలయాల్లోనూ, గృహాల్లోనూ పూజా కార్యక్రమాల్లో రాగిపాత్రలనే వాడు తుంటారు. దీనికి సంబం ధించి వివరాలను భూదేవికి సాక్షాత్తు ఆదివరాహస్వామి వివరించినట్టు వరాహ పురాణం పేర్కొంటుంది. కొన్ని వేల యుగాలకు పూర్వ గుడా కేశుడు అనే రాక్షసుడు ఉండేవాడు. అతను మహా విష్ణువుని నిత్యం కొలిచే వాడు. వైకుంఠధారి అంటే అతనికి ఎంతో భక్తి. ఒక ఆశ్రమంలో రాగి రూపంలో స్వామి కటాక్షం కోసం కఠోరమైన తపస్సు ఆచరించాడు. కొంత కాలం అనంతరం శ్రీ మహా విష్ణువు ప్రత్యక్షమై ఏం కావాలో కోరుకో మన్నాడు. తనకు ఎలాంటి వరాలు వద్దని తన దేహాన్ని సుదర్శన చక్రంతో ఖం డించి భగవంతునిలో ఐక్యం చేసుకొవాలని గుడా కేశుడు కోరు తాడు. తన శరీరం ద్వారా తయారు చేసిన పాత్రలు పూజలో ఉండాలని ప్రార్థిస్తాడు. అందుకు అనుగ్రహించిన పరంధా ముడు వైశాఖ శుక్ల పక్ష ద్వాదశి రోజున అతని కోరిక నెరవేరుతుందని వరమి స్తాడు. కొన్నాళ్లకు ద్వాదశి వచ్చింది. సుదర్శన చక్రం అతని శరీరాన్ని ముక్కలు చేస్తుంది. గుడాకేశుని ఆత్మ వైకుంఠానికి చేరుకుంది. శరీరం రాగిగా రూపాం దింది. ఈ రాగి పాత్రలను తన పూజలో ఉపయోగించాలని లక్ష్మీ పతి భక్తకోటిని ఆదేశిం చాడు. అప్పటి నుంచి నారాయణుడి పూజలో రాగి పాత్రలకు ప్రాధా న్యత ఏర్పడింది. మానవ జీవితం బంధనాల మమయం గా ఉంటుంది. అశాశ్వతమైన వస్తువులను శాశ్వతంగా పరిభ్ర మించి మానవులు అనేక పాపాలకు పాల్పడు తుంటారు. కానీ సకలా చరాచర జగత్తు ఆ స్వామి సృష్టేనని స్వామి అనుగ్రహం కోసం నిత్యం ప్రార్థనలు చేయాలన్న జ్ఞానం ఉండదు. నిశ్చలమైన మనస్సుతో పూజిస్తే శేషశయనుడు అందరిని అనుగ్రహవస్తాడు అనేందుకు ఉదాహరణ గుడా కేశుని కథ. మరోవైపు ఆరోగ్యపరంగా చూస్తే కూడా రాగిపాత్రల్లో జలం సేవించడం మంచి ఆరోగ్యాని ప్రసాదిస్తుంది. రాగిపాత్రల్లోని తీర్థాన్ని తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తి, రక్తశుద్ధి ఉంటుందని భారతీయ సంప్రదాయ వైద్య శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ❑

**ఆధ్యాత్మికం**

# పిల్లలకు కుట్టిన నగలతో అందమైన డిజైన్లు



రంగుల కలబోతతో, జానెడంత అంచులున్న పట్టుచీరలూ, పట్టు లంగాల ఫ్యాషనే చాలా ఏళ్లు నడిచింది. తర్వాత్తర్వాత చీర లుక్కుకు మించి మెరిపించే ఎంబ్రాయిడరీ రంగంలోకి దిగిపోయాక.. ఇక హవా అంతా జాకెట్‌దే అయిపోయింది. అందుకే అద్దాలూ, ప్యాచ్‌వర్కులూ, బంగారుతీగల ఎంబ్రాయిడరీలు ఎన్నెన్నో డిజైన్లతో జాకెట్లపైకి చేరిపోయాయి. ఇలాంటి ఎన్ని మెరుపులొచ్చినా మగువ మనసు ఇంకా కొత్తదనాన్నే కదా కోరుకుంటుంది. అందుకే ఫ్యాషన్ డిజైనర్లు ఎప్పటికప్పుడు సరికొత్త వర్కు బ్లౌజుల్ని తీసుకొస్తుంటారు. అందులో భాగంగానే కొంతకాలం కిందట కాసుల బిళ్లలూ, ముత్యాల హారాలూ, మువ్వల నెక్లెసులూ.. ఇలా ధగధగమెరిసే బంగారు నగల డజైన్లూ జాకెట్ల మీదకు వెళ్లిపోయి 'జ్యువెలరీ ఎంబ్రాయిడరీ బ్లౌజులు' వచ్చాయి. అసలు నగల మెరుపుల్ని మైమరిపిస్తూ హాల్‌చల్ చేస్తున్నాయి. అయితే ఇప్పుడు అవే జ్యువెలరీ అందాలు పిల్లల బ్లౌజుల మీదా కనిపించేస్తున్నాయి. నిజానికి దుస్తులకు తగ్గ నగలతో ముస్తాబు చేస్తే పిల్లలెవరైనా ఎంతో అందంగా ఉంటారు.

కానీ విలువైన నగలతో వాళ్లను అలంకరించాలంటే కాస్త భయమే. ఎక్కడైనా పడిపోతాయనో, వాటి వల్ల పిల్లలకు ప్రమాదమనో కంగారుపడతాం. అలా అనీ ఇమిటేషన్ జ్యువెలరీ వేద్దామంటే కొంతమంది పిల్లల ఒంటికి పడకపోవచ్చు. అసలు ఇవన్నీ సరే అనుకుంటే కొందరు చిన్నారులు.. నగలు వేసుకోవడానికే ఇబ్బంది పడుతుంటారు. వీటన్నింటికీ ఈ నగల బ్లౌజులతో ఇప్పుడు మంచి పరిష్కారం చూపించేయొచ్చు. చేతులకు అరవంకీల దగ్గర్నుంచి నడుముకు వడ్డాణం వరకూ బ్లౌజు మీద ఎంబ్రాయిడరీ వర్కుతో కావాల్సిన నగలు పెట్టించు కోవచ్చు.



పండుగ, వేడుకల్లో రోజు పాపాయికి చక్కటి పట్టు లంగా వేసి ఊరు కుంటారా.. చిన్నవోపెద్దవో దానిక సరిపోయే నగానట్రా కూడా వేసేస్తారు. కానీ ఇప్పుడు ఆ అవసరమే లేదు మరి.. ఎందుకంటే.. పెద్దవాళ్లలా పిల్లలకూ నగలతో కుట్టిన బ్లౌజులు వెరైటీ డిజైన్లలో వచ్చేస్తు న్నాయి. ఏ ఫంక్షన్ ఎలా రెడీ అయినా పెళ్లిళ్లూ, పేరంటాలూ, పండుగలప్పుడు మాత్రం చాలా వరకూ ట్రెండీ డ్రెస్సుల్ని కాస్త పక్కన పెట్టేసి, మన సంప్ర దాయ దుస్తులకే మొదటి ప్రాధాన్యం ఇస్తారు. అమ్మలు ఎంచక్కా పట్టుచీరల్ని చుట్టి మెరిసిపోతే, పాపాయిలు పట్టుపావడాలతో అందంగా ముస్తాబవుతారు. వాటిల్లో ఒకటి





పట్టుపావడా రంగుల్నిబట్టి దానికి నప్పే ముత్యాలూ, కుందన్లై, బంగారు పూసలతో రకరకాల నెక్లెసుల్నీ, హారాల్నీ డిజైన్ చేయించుకోవచ్చు. పెద్దవాళ్ల జాకెట్ల అందాన్ని మరింత పెంచడానికి మాత్రమే ఈ నగల ఎంబ్రాయిడరీ వాటిపైకి చేరిందేమో కానీ పిల్లల విషయంలో ఈ బ్లౌజుకు అదనపు అందం తేవడంతో పాటూ ఇటు ప్రత్యేకంగా నగలు పెట్టాల్సిన అవసరమే లేకుండా చేసిందీ ఎంబ్రాయిడరీ. హఠాత్తుగా చూస్తే అచ్చంగా నగలే వేశారా అన్నట్టు కనిపించేలా ఉండే ఈ జ్యువెలరీ వర్కు ట్రెండు మీకూ నచ్చిందా.. అయితే ఫాలో అయిపోండి మరి. ❑





# మళ్లీ తేలిపోయిన టీమిండియా



## ఆసీస్ ముందు ఈజీ టార్గెట్!

**ఇండోర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్ట్‌లో టీమిండియా పేలవ బ్యాటింగ్‌తో ఓటమి ముంగిట నిలిచింది. 89 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా 60.3 ఓవర్లలో 163 పరుగులకు కుప్పకూలింది. చతేశ్వర్ పుజారా ఒంటరి పోరాటం చేయగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. నాథన్ లయన్ ఎనిమిది వికెట్లతో భారత పతనాన్ని శాసించాడు. మిచెల్ స్టార్క్, మాథ్యూ కుహ్నేమన్ తలో వికెట్ తీసారు. ఆస్ట్రేలియా ముందు 76 పరుగుల స్వల్ప లక్ష్యం నమోదైంది. మూడో రోజు ఆటలో భారత స్పిన్నర్లు అద్భుతం చేస్తే తప్పా రోహిత్ సేన ఈ మ్యాచ్‌లో గెలిచే అవకాశాలు ఏ మాత్రం లేవు. తొలి సెషన్ మినహా రెండు సెషన్లలో ఆస్ట్రేలియా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. అంతకుముందు 156 /4 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ఆస్ట్రేలియా అశ్విన్, ఉమేశ్ యాదవ్ ధాటికి 197 పరుగులకు కుప్పకూలింది. 11 పరుగుల వ్యవధిలోనే ఆ జట్టు చివరి 6 వికెట్లను కోల్పోయింది. ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, కామెరూన్ గ్రీన్ టాప్ స్కోరర్లుగా నిలిచారు. దాంతో ఆసీస్‌కు 89 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ శుభారంభం అందించడంలో మరోసారి విఫలమయ్యారు.

లయన్ బౌలింగ్‌లో ధాటిగా ఆడే క్రమంలో గిల్ క్లీన్ బౌల్డ్ కాగా రోహిత్ వికెట్ల ముందు దొరికిపోయాడు. ఆ వెంటనే క్రీజులోకి వచ్చిన విరాట్‌కోహ్లి, రవీంద్రజడేజా వరుసగా ఔటయ్యారు. ఈ పరిస్థితుల్లో పుజారాతో కలిసి శ్రేయస్ అయ్యర్ అటాకింగ్ గేమ్ ఆడాడు. ప్రమాదకరంగా మారిన ఈ జోడీని స్మిత్ మిచెల్ స్టార్క్ సాయంతో విడదీసాడు. ఉస్మాన్ ఖవాజా స్టన్నింగ్ క్యాచ్‌కు అయ్యర్ వెనుదిరిగాడు. ఆ వెంటనే శ్రీకర్ భరత్ పేలవ రీతిలో క్లీన్ బౌల్డ్ అవగా రవిచంద్రన్ అశ్విన్ లయన్‌కు వికెట్ల ముందు దొరికిపోయాడు. పుజారా హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని ఒంటరిపోరాటం చేయగా లయన్ అతన్ని పెవిలియన్ చేర్చాడు. స్మిత్ స్టన్నింగ్ క్యాచ్‌కు పుజారా ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన ఉమేష్ యాదవ్ భారీ షాట్ ఆడబోయి పెవిలియన్ చేరగా సిరాజ్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో భారత ఇన్నింగ్స్ ముగిసింది. మరోసారి అక్షర్ పటేల్ అజేయంగా నిలిచాడు.

# ఫెయిలైనా గిల్ చేసింది కరెక్టే




## మాజీ దిగ్గజం హర్భజన్‌సింగ్

**ఇండోర్:** ఆసీస్‌తో జరుగుతున్న మూడో టెస్టులో భారత జట్టు అత్యంత ఘోరంగా ఆడింది. ఈ సిరీస్‌లో తొలిసారి టాస్ గెలిచిన భారత కెప్టెన్ రోహిత్ తాము ముందుగా బ్యాటింగ్ చేస్తామని చెప్పాడు. కానీ ఆ నిర్ణయం ఏ మాత్రం కలిసిరాలేదు. పిచ్ నుంచి బౌలర్లకు అద్భుతమైన సహకారం అందడంతో భారత బ్యాటింగ్ పేకమేడలా కుప్పకూలింది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత జట్టు 109 పరుగులకే ఆలౌట్ అయింది. అదే సమయంలో కొంచెం పట్టుదలగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా మాత్రం 193 పరుగులు చేయగలిగింది. ఇలా 84 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ మళ్లీ తొలి ఇన్నింగ్స్ కథనే రిపీట్ చేసింది. కెఎల్ రాహుల్‌ను పక్కన పెట్టి మరీ తీసుకున్న యంగ్ ఓపెనర్ శుభమన్‌గిల్ అనవసరంగా రెక్లెస్ షాట్ ఆడి వికెట్ పారేసుకున్నాడు. దీంతో అతన్ని కొందరు మాజీలు విమర్శించారు. ఇలా రెక్లెస్‌గా ఆడితే ఎలా? అంటూ గిల్‌పై విమర్శలు వచ్చాయి. అయితే గిల్ చేసిన పనే కరెక్ట్ మాజీ దిగ్గజం హర్భజన్ సింగ్ అంటున్నాడు. పరుగులు చేయడానికి పనికొచ్చే ప్రతి అవకాశాన్ని పట్టుకోవాలి. అక్కడ ఫోర్ వస్తుంది అనుకుంటే ట్రై చేయాలి. గిల్ సిక్సర్ కొట్టాలని అనుకున్నాడు. ఇక్కడి పిచ్ కనుక చూస్తే అతని ఆటతీరే కరెక్ట్. ఎందుకంటే ఇక్కడ కేవలం డిఫెండ్ చేసుకుంటూ ఎక్కువ సేపు క్రీజులో ఉండటం కుదరదు అని భజ్జీ వివరించాడు. ఇండోర్ పిచ్ గురించి కూడా భజ్జీ మాట్లాడాడు. ఇక్కడ గేమ్ ప్లాన్ చాలా సింపుల్. ఈ పిచ్‌పై కేవలం డిఫెన్స్ ఆడుతూ ఉండటం కుదరదు. పుజారా ఇన్నింగ్స్ చూడండి. అతను తన ఫుట్‌వర్క్ వాడుతూనే ఉన్నాడు అని చెప్పాడు. ఈ పిచ్‌పై ఏదో ఒక స్పెల్ వరకు డిఫండ్ చేసుకుని తర్వాతి స్పెల్‌లో పరుగులు చేయడం కుదరదు. అలా చెయ్యలేం. ఎవరైనా సరే 70,80 పరుగులు చేసి ఉన్నా సరే ఏదో ఒక డెలివరీ కొంచెం భిన్నంగా వచ్చి నీ వికెట్ తీసుకుంటుంది అని భజ్జీ పేర్కొన్నాడు. కాబట్టి గిల్ ఆటతీరును తప్పుపట్టలేం అన్నాడు. అయితే గిల్ కూడా పంజాబీ అని అతన్ని భజ్జీ వెనకేసుకొస్తున్నాడని కొందరు అంటున్నారు. అతను ఈ టెస్టులో ఫెయిలైనందుకు రాహుల్‌ను పక్కన పెట్టల్లా తీసుకుంటే తను ఏం చేశాడు. అని కొందరు ప్రశ్నిస్తున్నారు. మరి చివరి టెస్టులో అయినా గిల్ రాణిస్తాడేమో చూడాలి.

# బౌలింగ్ టిప్స్ అడిగిన ఆసీస్ స్పిన్నర్

## అదిరిపోయే జవాబిచ్చిన జడ్డూ!



**ఇండోర్:** ఇండోర్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో భారత జట్టు గట్టి దెబ్బ తిన్నది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఆ జట్టును ఆసీస్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ కునేమన్ బాగా దెబ్బతీసాడు. ప్రమాదకరమైన రోహిత్ శర్మ, శ్రేయాస్ అయ్యర్, శుభ్‌మన్‌గిల్, అశ్విన్ వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అంతేకాదు చివర్లో భారీ షాట్లు ఆడిన ఉమేష్ యాదవ్‌ను కూడా పెవిలియన్ చేర్చాడు. ఈ క్రమంలో తన కెరీర్‌లో మొదటి సారి అయిదు వికెట్ల హాల్ సాధించాడు. దీనిపై కునేమన్ మాట్లాడుతూ జడేజాతో జరిగిన ఫన్నీ సంభాషణను వెల్లడించాడు. తను జడేజా, అశ్విన్ ఇద్దరికీ చాలా పెద్ద అభిమానిని అని కునేమన్ చెప్పాడు. వాళ్లు ఎలా బౌలింగ్ చేసేదీ తాను జాగ్రత్తగా గమనించానని తెలిపాడు. ముఖ్యంగా తనలాగే ఎడం చేతి వాటం స్పిన్నర్ అయిన జడేజా బౌలింగ్‌ను పరిశీలించానని చెప్పాడు. ఢిల్లీ టెస్టులో జడేజా బౌలింగ్ జాగ్రత్తగా గమనించా. ముఖ్యంగా అతను క్రీజును ఎలా వాడుకుంటాడు? ఎక్కడ పిచ్ వేస్తాడు? అని చూశా. బంతి పాత పడే కొద్దీ జడ్డూ తన లెంగ్త్‌ను కొంచెం తగ్గిస్తాడు. అలా చేయకుండా ఫుల్ లెంగ్త్ వస్తే బంతి చాలా కిందకు వస్తుంది. అప్పుడు బ్యాటర్లకు దాన్ని ఆడటం సులభం అవుతుంది అని చెప్పాడు. రెండో టెస్టులో గమనించిన అదే విషయాన్ని తాను మూడో టెస్టులో ప్రయత్నించానని కునేమన్ చెప్పాడు. నా బౌలింగ్ లెంగ్త్ కూడా జడ్డూను చూసి మార్చుకున్నా. బంతి ఎక్కువ ఎత్తుగా రాని పిచ్‌పై నా లెంగ్త్‌ను తగ్గించా. ఆ ఐదారు మీటర్ల దూరంలోనే బంతులు విసిరా అని కునేమన్ వివరించాడు. అశ్విన్, జడేజా గత కొన్నేళ్లుగా ఎలా బౌలింగ్ చేస్తూ వస్తోంది తను బాగా గమనించానని చెప్పాడు. అలాగే జడేజాతో కూడా తను మాట్లాడానని చెప్పాడు. తనకేమైనా టిప్స్ చెప్తావా? అని జడ్డూనే అడిగితే సిరీస్ అయిపోయాక కనిపించు' అని జడ్డూ అన్నాడని పేర్కొన్నాడు. తను కూడా చివరి టెస్టు తరువాతనే ఈ టిప్స్ చెప్పాలని అడిగానన్నాడు.



## పుజారా సిక్సర్ .. నవ్విన రోహిత్

**ఇండోర్:** ఇండోర్ వేదికగా మొదలైన మూడో టెస్టులో టీమిండియా ఎదురీదుతోంది. టీమిండియా పరిస్థితి చూస్తుంటే ఓటమి నుంచి తప్పించుకోవడం కష్టమే అనిపిస్తోంది. ఒంటరిపోరాటం చేసిన పుజారా కూడా ఔటవ్వడం టీమిండియాను మరింత కష్టాల్లోకి నెట్టింది. ప్రస్తుతం 67 పరుగులు మాత్రమే ఆధిక్యంలో ఉంది. అయితే రెండో రోజు ఆటలో టీమిండియా ఇన్నింగ్స్ సమయంలో ఒక ఆసక్తికర ఘటన జరిగింది. అప్పటికే టీమిండియా ఏడు వికెట్లు నష్టపోయింది. పుజారా 52, అక్షర్ పటేల్ నాలుగు పరుగులతో క్రీజులో ఉన్నారు. బంతి అనూహ్యమైన టర్న్ తీసుకుంటుండడంతో బ్యాటింగ్ ఆడడం కష్టంగా మారింది. ఈ సమయంలో అక్షర్ పటేల్ రక్షణాత్మక ధోరణిలో ఆడడం కెప్టెన్ రోహిత్‌కు నచ్చలేదు. పక్కనే ఉన్న ఇషాన్ కిషన్‌ను పిలిచి అక్షర్‌ను చూపిస్తూ భారీ సిక్సర్ కొడితే బాగుండు అని చెప్పాడు. మరి రోహిత్ సందేశం పుజారా చెవిన పడిందేమో తెలియదు కానీ మరుసటి బంతినే పుజారా మిడ్‌వికెట్ మీదుగా భారీ సిక్సర్ బాదాడు. ఇది చూసిన రోహిత్ చిన్నగా నవ్వి 'యస్' అంటూ ఎక్స్‌ప్రెషన్ ఇవ్వడం అందరినీ ఆకట్టుకుంది.

# బెన్‌స్టోక్స్ ఐపిఎల్ ఆడటం వల్ల 'యాషెస్'కు ఇబ్బందేం లేదు: మెక్‌కల్లమ్



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ భారీ మొత్తం వెచ్చించి మరీ ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌ను దక్కించుకొంది. అయితే 16వ సీజన్‌కు అందుబాటులో ఉంటాడా? కనీసం కొన్ని మ్యాచ్‌లైనా ఆడతాడా? అనే అనుమానాలు అభిమానుల్లో నెలకొన్నాయి. ఎందుకంటే మెగా టోర్నీ మే 28వ తేదీతో ముగుస్తుంది. ఇక జూన్‌లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్ల మధ్య యాషెస్ సిరీస్ జరగనుంది. దీంతో మే చివరి వరకు టీ20 ఫార్మాట్‌లో ఆడి మరో పదిహేను రోజుల్లోనే టెస్టులు ఆడటం అంత సులువైన విషయం కాదు. అయితే చెన్నై అభిమానుల అనుమానాలను పటాపంచలు చేస్తూ ఐపిఎల్ సీజన్ మొత్తం ఆడతానని బెన్‌స్టోక్స్ ఇప్పటికే స్పష్టత ఇచ్చాడు. కానీ యాషెస్ సన్నద్ధత గురించి ఇంగ్లాండ్ ఫ్యాన్స్ మాత్రం ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో ఇంగ్లాండ్ టెస్టు జట్టు కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్ మాత్రం కంగారు అక్కర్లేదని తేల్చి చెప్పాడు. కివీస్‌తో టెస్టు సిరీస్‌లో మోకాలి గాయం కారణంగా కేవలం తొమ్మిది ఓవర్లనే బౌలింగ్ చేశాడు. ఐపిఎల్‌లో ఆడటం వల్ల బెన్‌స్టోక్స్‌కు నష్టమేమీ ఉండదని భావిస్తున్నా. సిఎస్‌కే వైద్య బృందంపై నాకు నమ్మకం ఉంది. ఎందుకంటే తమ ఆటగాళ్లకు సిఎస్‌కె ఇచ్చే ట్రీట్‌మెంట్ అద్భుతంగా ఉంటుంది. బెన్‌స్టోక్స్ మానసికంగా దృఢంగాఉంటాడు. క్లిష్టపరిస్థితుల్లో ఎలాంటి ఆందోళన లేదు. యాషెస్ సిరీస్‌లో అతడు కీలకంగా మారతాడు. కెప్టెన్సీ లేకపోతే ఇంకామెరుగ్గాఆడతాడు. ఆందోళనలు లేకుండా ఆడాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అతడి నాయకత్వంలో మైదానంలోకి దిగితే ఇంగ్లాండ్ యాషెస్ క్యాంపెయిన్ ఘనంగా ఉంటుంది. యాషెస్ స్క్రిప్ట్ రాసేందుకు మా కెప్టెన్ వేచిచూస్తుంటాడని భావిస్తున్నాఅని మెక్‌కల్లమ్ తెలిపాడు. మార్చి31 నుంచి ఐపిఎల్16 సీజన్ ప్రారంభం కానుంది.

# వాణిజ్యం

## ఆర్‌క్యాప్ దివాలా ఆస్తుల వేలానికి ఎన్‌సిఎల్‌ఎటి ఓకే

**న్యూఢిల్లీ, మార్చి 2:** దివాలా ప్రక్రియను ఎదుర్కొంటున్న రిలయన్స్ కేపిటల్ ఆస్తులపై మరోసారి వేలం నిర్వహించేందుకు 'జాతీయ కంపెనీల చట్టం అప్పిలేట్ ట్రిబ్యునల్' రుణ సంస్థలకు అనుమతినిచ్చింది. ఈ మేరకు రిలయన్స్ కేపిటల్‌పై మరిన్ని చర్యలు చేపట్టకుండా ఆంక్షలు విధిస్తూ ఎన్‌సిఎల్‌టి జారీచేసిన ఆదేశాలను పక్కన ఎట్టింది. దివాలా ప్రక్రియను ఎదుర్కొంటున్న ఆస్తులకు మరింత విలువ తెప్పించేందుకు, చర్చలు జరిపేందుకు కమిటీ ఆఫ్ క్రెడిటార్స్ (సిఓసి)కు అధికారం ఉందని స్పష్టం చేసింది. రెండు వారాల తర్వాత బిడ్లను ఆహ్వానించొచ్చని సిఓసికి ఎన్‌సిఎల్‌ఎటి సూచించింది. రిలయన్స్ కేపిటల్‌పై మరిన్ని చర్యలు చేపట్టకుండా ఆంక్షలు విధిస్తూ ఎన్‌సిఎల్‌టి జారీచేసిన ఆదేశాలను సవాలు చేస్తూ ఎన్‌సిఎల్‌ఎటిని రిలయన్స్ కేపిటల్ రుణ సంస్థలు ఆశ్రయించాయి. 2022 డిసెంబరు 21న ఆర్థిక బిడ్‌లకు గడువు ముగిసిందని, 8,640 కోట్ల రూపాయలతో టోరెంట్ ఇన్వెస్ట్‌మెంట్స్ అధిక బిడ్ వేసిందని ఫిబ్రవరి 2న ఎన్‌సిఎల్‌టి ముంబై బెంజ్ తెలిపిన సంగతి విదితమే. దీన్ని సవాల్ చేస్తూ రిలయన్స్ కేపిటల్‌కు రుణాలిచ్చిన సంస్థల్లో ఒకటైన విస్ట్రా ఐటిసిఎల్ ఎన్‌సిఎల్‌ఎటిని ఆశ్రయించింది. సెకండ్ ఛాలెంజ్ మెకానిజం ద్వారా మరోసారి వేలం నిర్వహించేందుకు అనుమతించాలని అభ్యర్థించింది. తద్వారా దివాలా ప్రక్రియను ఎదుర్కొంటున్న ఆస్తులకు మరింత విలువను సమకూర్చుకుంటామని పేర్కొంది.




## సోలార్ ప్యానెళ్ల బిడ్లపై అంతర్జాతీయ సంస్థల ఆసక్తి!


**ముంబై, మార్చి 2:** రానున్నది సోలార్ యుగం. విద్యుత్ పీక్ డిమాండ్ తీర్చేందుకు అదే సమయంలో కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు ప్రభుత్వం సంసిద్ధం అవుతోంది. ఈ క్రమంలో చైనా నుంచి సోలార్ ప్యానెళ్లను దిగుమతి చేసుకోవడాన్ని తగ్గించాలని కేంద్రం నిర్ణయించింది. చైనాకు ప్రత్యామ్నాయంగా ప్రధాని మోడీ మేక్ ఇన్ ఇండియాకు రూపకల్పన చేశారు. కరోనా నేపథ్యంలో ఏర్పడిన సప్లైచైన్ అంతరాయాల వల్ల చైనాపై అధికంగా ఆధారపడిన కంపెనీలు, దేశాలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న విషయం విదితమే. అయితే తాజాగా మోడీ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు భారత్‌ను ప్రపంచ మ్యానుఫ్యాక్చరింగ్ పవర్ హౌస్‌గా మార్చడంలో భాగంగా ఉందని తెలుస్తోంది. ఇది ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంతో పాటు ఉద్యోగాల కల్పనకు, విదేశీ దిగుమతులను తగ్గించుకునేందుకు దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2025 నాటికి సోలార్ ప్యానెళ్ల ఉత్పత్తిలో భారత్ 95 గిగావాట్ల స్థాయికి చేసుకుంటుందని తెలుస్తోంది. గత సంవత్సరం సెప్టెంబర్ నాటికి దేశంలో సోలార్ ప్యానెళ్ల ఉత్పత్తి సామర్థ్యం 39 గిగావాట్లుగా ఉందని తాజా నివేదికల ప్రకారం వెల్లడైంది. అయితే ఈ రంగంలో రూ.94 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని కేంద్ర ప్రభుత్వం గత సెప్టెంబరులో నిర్దేశించుకుంది. సోలార్ ప్యానెళ్ల విషయంలో దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించేందుకు 2.4 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.19,500 కోట్లను ఆర్థిక ప్రోత్సాహకరంగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దీనిని అందిపుచ్చుకునేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా పవర్, ఫస్ట్ సోలార్ వంటి అంతర్జాతీయ కంపెనీలు



భారత ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధమయ్యాయి. అదే సమయంలో జెఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, అవడా గ్రూప్, రెన్యూ ఎనర్జీ గ్లోబల్ కూడా ఆసక్తి గల పార్టీలుగా నిలిచాయి. అయితే దేశంలో అతిపెద్ద ప్యానెల్ తయారీదారుల్లో ఒకటైన అదానీ గ్రూప్ బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనలేదు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు భయాలు గ్లోబల్ మార్కెట్లను వెంటాడాయి. చివరికిసెన్సెక్స్ 501.73 పాయింట్లు క్షీణించి 58,909.35 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 129 పాయింట్లు క్షీణించి 17,321.90 పాయింట్ల వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎల్‌అండ్‌టి, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు పుంజుకున్నాయి. మారుతి సుజుకి, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు షేర్లు క్షీణించాయి. అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు వరుసగా మూడోరోజూ లాభపడ్డాయి. అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పవర్, అదానీ విల్మర్ షేర్లు ఐదు శాతం పుంజుకున్నాయి. అదానీ ఎంటర్ ప్రైజెస్ షేరు 2.8 శాతం పెరిగింది. కనిష్టా వద్ద అదానీషేర్లను బ్లాక్ డీల్ ద్వారా సంస్థాగత ఇన్వెస్టర్లు కొనుగోలు చేశారన్న సమాచారం సెంటిమెంటును పెంచాయి.



## 'ఈవీ' టూ వీలర్లలో ఈ కంపెనీలదే హవా!

**న్యూఢిల్లీ, మార్చి 2:** దేశంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల్లో కేవలం మూడు కంపెనీలు మెజారిటీ వాటాలు ఆక్రమిస్తున్నాయి. అన్నింటికంటే ఓలా ముందుంది. ఫిబ్రవరి నెల వాహన అమ్మకాల గణాంకాలు విడుదలయ్యాయి. ఇందులో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల వరకే తీసుకుంటే మొత్తం 65వేల యూనిట్లు అమ్ముడుపోయాయి. ఇందులో 17,616 యూనిట్లను ఓలా విక్రయించింది. ఓలా స్కూట్లలో సమస్యలు, ముందు సస్పెన్షన్ విరిగిపోవడం ఇలాంటి అంశాలేవీ ఆ సంస్థ అమ్మకాలకు అవరోధంగా లేవని తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఓలా 17,616 యూనిట్ల ఎలక్ట్రిక్ స్కూటర్లను విక్రయిస్తే, టివిఎస్ మోటార్ కంపెనీ 12,568 యూనిట్ల అమ్మకాలు నమోదు చేసింది. ఏథర్ ఎనర్జీ కూడా 9,956 యూనిట్లను విక్రయించింది. అంటే ఈ మూడు కంపెనీలు కలిపి మొత్తం 40,143 యూనిట్లను విక్రయించాయి. హీరో ఎలక్ట్రిక్ 5,855యూనిట్లు, యాంపియర్ 5,835యూనిటర్లు, ఒకినవా ఆటోటెక్ 3,840 యూనిట్లు, చేతక్ 1,305 యూనిట్లు చొప్పున విక్రయించాయి. ఒకాయా 1,231యూనిట్ల అమ్మకాలను నమోదుచేసింది. ఈవిభాగంలోకి ఇటీవలే ప్రవేశించిన అగ్రగామి టూవీలర్ల కంపెనీ హీరో మోటోకార్ప్, విదా ఎలక్ట్రిక్ స్కూటర్లు 299 యూనిట్లనే అమ్ముకోగలిగింది.



## క్రిప్టో ప్లాట్ ఫారంలో మోసాన్ని అంగీకరించిన నిషాద్ సింగ్..

**ముంబై, మార్చి 2:** క్రిప్టో కరెన్సీలో ఇన్వెస్ట్ చేయడానికి ప్రజలు కూడా నిన్న, మొన్నటి వరకు ఎక్కువగా ఆసక్తి చూపారు. ఇతర పెట్టుబడులతో పోలిస్తే అవి ఇస్తున్న రిటర్న్ అధికంగా ఉండడమే ఇందుకు కారణం. కానీ ఎఫ్‌టిఎక్స్ కుంభకోణంతో పరిస్థితి ఒక్కసారిగా తారుమారైంది. క్రిప్టోలో ఇన్వెస్ట్ చేస్తున్న వారి సంఖ్య క్రమేపీ పడిపోయింది. అయితే అందుకు కారణమైన నిందితుల్లో భారతీయ మూలాలున్న వ్యక్తీ ఉండడం విదితమే. క్రిప్టో ఆస్తుల ట్రేడింగ్ ద్వారా కమొడిటీస్‌లో మోసాలకు పాల్పడినట్లు నిషాద్ సింగ్ అంగీకరించారు. భారతీయ మూలాలున్న 27యేళ్ల ఈ యువ ఇంజినీర్ ఎఫ్‌టిఎక్స్ ట్రేడింగ్ ప్లాట్ ఫామ్‌కు సహ లీడ్ ఇంజినీర్‌గా గతంలో పనిచేశారు. శామ్యూల్ బ్యాంకుమన్ ఫ్రైజ్, గ్యారీ వాంగ్‌తో కలిసి దీనిని ప్రారంభించారు. అయితే ఈ సంస్థ ద్వారా ఈక్విటీ పెట్టుబడిదారులను మోసం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. కాగా ఇప్పుడు అవి నిజమేనని ఒప్పుకున్నారు. ఈమోసానికి సంబంధించి బ్యాంకు మన్ ఫ్రైడ్ ఓ పథకాన్ని రూపొందించినట్లు గతేడాది డిసెంబరులో ఫెడరల్ అధికారులు అభియోగం మోపారు. నిషాద్ నిజం అంగీకరించడంతో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ఆయనపై కేసు నమోదు చేసింది. న్యూయార్క్‌లోని యుఎస్ అటార్నీ కార్యాలయం, కమొడిటీ ఫ్యూచర్స్ ట్రేడింగ్ కమిషన్ కూడా సింగ్‌పై తదనుగుణంగా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించాయి. ఎఫ్‌టిఎక్స్ పతనం అంచున ఉన్న సమయంలో నిషాద్ పలు మోసాల్లో భాగమైనట్లు సిఎఫ్‌టిసి ఆరోపించింది. వినియోగదారులకు చెందిన సుమారు 6 మిలియన్ డాలర్లను వ్యక్తిగత ఖర్చుల కోసం వాడుకున్నట్లు తెలిపింది. ఓ విలాసవంతమైన ఇంటిని కొనుగోలు చేయడంతో పాటు పలు స్వచ్ఛంద కార్యక్రమాలకు విరాళాలు ఇచ్చినట్లు గుర్తించినట్లు వెల్లడించింది.




## రాయల్ ఎన్‌ఫీల్డ్ విక్రయాలు రయ్..రయ్

**ముంబై, మార్చి 2:** ఫిబ్రవరి 2023 ముగియడంతో రాయల్ ఎన్‌ఫీల్డ్ తమ అమ్మకాల నివేదికలను విడుదల చేసింది. కంపెనీ విడుదల చేసిన ఈ గణాంకాల ప్రకారం గత నెల 71,544 యూనిట్లు విక్రయించినట్లు తెలిసింది. నివేదికల ప్రకారం రాయల్ ఎన్‌ఫీల్డ్ గత నెలలో 350 సిసి విభాగంలో హంటర్, బుల్లెట్, క్లాసిక్, మీటియోర్ వంటి మోడల్స్ మాత్రమే కాకుండా హిమాలయన్, స్క్రామ్ 411, ఇంటర్‌సెప్టర్ 650, కాంటినెంటల్ జిటి 650 వంటి మోడల్స్‌ని కూడా విరివిగా విక్రయించింది. 2022 ఫిబ్రవరితో పోలిస్తే కంపెనీ అమ్మకాలు 20.93శాతం పెరిగాయి. కంపెనీ అమ్మకాలు భారీగా పెరగడానికి రాయల్ ఎన్‌ఫీల్డ్ హంటర్ 350 చాలా సహకరించింది. ఈ మోడల్ కేవలం ఆరు నెలల్లో ఏకంగా లక్ష యూనిట్లు అమ్ముడైంది. దీన్ని బట్టి చూస్తే మార్కెట్లో దీనికున్న డిమాండ్ స్పష్టంగా అర్థమవుతుంది. ఈ మోడల్ తర్వాత క్లాసిక్ 350 ఎక్కువ అమ్మకాలు పొందింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ మొత్తం అమ్మకాలలో దేశీయ అమ్మకాలు 64,436 యూనిట్లు కాగా, ఫిబ్రవరి 2022తో పోలిస్తే దేశీయ అమ్మకాలు కదూఆ 23.59 శాతం పెరిగాయి.



ఎగుమతుల విషయానికి వస్తే, కంపెనీ గత నెలలో 7,044 యూనిట్లను ఎగుమతి చేసింది. గత సంవత్సరం ఇదే నెలలో కంపెనీ 7,025 యూనిట్లను విక్రయించింది. ఎగుమతుల్లో కూడా 0.91 శాతం పెరుగుదల ఉంది.

## 'జీనోమ్ మ్యాపింగ్'పై అంబానీ ఫోకస్!

**ముంబై, మార్చి 2:** ఆసియా బిలియనీర్ రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ మరో రంగంలోకి అడుగు పెట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆయిల్, టెలికం, రీటైల్ రంగాల్లో దూసుకుపోతున్న రిలయన్స్ ఇప్పుడిక హెల్త్‌కేర్ సెక్టార్‌లో ప్రవేశించనుంది. అదీ స్థానికంగా లభించే ఇతర ఆఫర్‌ల కంటే తక్కువకే జినోమ్ మ్యాపింగ్ పరీక్షలను అందుబాటులోకి తీసుకురానుంది. స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్ రూపొందించిన జినోమ్ కిట్‌ను 145 డాలర్లకు, మార్కెట్ ధరలతో పోలిస్తే దాదాపు 86 శాతం తక్కువకే అందించనుంది. కొన్ని జన్యుపరమైన రుగ్మతలు, వ్యాధు



లను గుర్తించడానికి ఈ పరీక్ష ఉపయోగపడుతుంది. మైజియో యాప్‌లో రాబోయే వారాల్లో ఈ టెస్ట్‌ను దూకుడుగా మార్కెట్ చేయాలని రిలయన్స్ యోచిస్తోంది. ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జినోమ్ మ్యాపింగ్ పరిశ్రమలోకి ఎంట్రీ ఇస్తోంది. కేన్సర్‌లు, న్యూరో-డీజెనరేటివ్ వ్యాధులు, గుండె సంబంధిత ప్రమాదాలు లాంటి వ్యాధులు, వాటి ప్రభావాలు తెలుసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. మరికొన్ని వారాల్లో జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్ష కిట్‌ను కేవలం రూ.12వేలకే అందుబాటులోకి తెస్తున్నట్లు స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఇఒ రమేష్ హరిహరన్ తెలిపారు. బెంగళూరుకు చెందిన ఈ సంస్థలో దాదాపు 80 శాతం వాటాలను రిలయన్స్ గ్రూప్ 2021లోనే కొనుగోలుచేసిన విషయం విదితమే. అమెరికాలోని 23అండ్‌మి స్టార్టప్ మాదిరిగా తక్కువ ఖర్చుతో భారతీయులందరికీ అందుబాటులోకి తీసుకురావాలని ప్రయత్నిస్తోందని తెలుస్తోంది. మ్యాప్‌మైజినోమీ, మెడ్‌జీనోమి వంటి భారతీయ కంపెనీల పూర్తి జీనోమ్ సీక్వెన్సింగ్ 1,000 డాలర్లు కంటే ఎక్కువ ఖర్చు అవుతుంది. నేపథ్యంలో తక్కువ ధరలో టెలికం రంగంలో సునామీ సృష్టించిన అంబానీ తాజా నిర్ణయం ప్రాధాన్యతను సంతరించుకుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.